సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సెప్టెంబర్ సోమవారం 26 - ఆదివారం 2 అక్టోబర్, 2016 సంపుటి : 2 సంచిక 1 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు2లో...



రాయపూడిలో విద్యార్థుల ర్యాలీ

వివరాలు3లో...



ఆత్మవిశ్వాసంమే బలం

వివరాలు4లో...



మీ పిల్లలకు ఏది పెట్టాలి?

వివరాలు7లో...



వీక్లీ రౌండప్

వివరాలు8లో...



స్ఫూర్తి ప్రదాతలకు జే జేలు...

శాఖమూరు రైతులకు తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో రైతులకు ప్లాట్లు కేటాయిస్తున్న దృశ్యం



## శాఖమూరు రైతులకు ప్లాట్ల కేటాయింపు

**రాజధాని ప్రతినిధి ,(తుళ్లూరు) :** అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సీఆర్‌డీఏ తిరిగి ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టింది. ఇందులో భాగంగా శాఖమూరు రైతులకు తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో నివాస, వాణిజ్య ప్లాట్లను లాటరీ విధానంలో కేటాయించారు. శాఖమూరు గ్రామంలోని 1580 మంది రైతులు రాజధాని నిర్మాణానికి 1518 ఎకరాలు ఇచ్చారు. వీరికి సీఆర్‌డీఏ 1,883 నివాస ప్లాట్లు, 1,236 వాణిజ్య ప్లాట్లు కేటాయించింది. అత్యంత పారదర్శకంగా రూపొందించిన ఆన్‌లైన్ లాటరీ విధానంలో రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తిచేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాజధాని రైతులకు అనుకూలమైన విధానాలనే ప్రభుత్వం అమలుచేస్తుందని స్పష్టంచేశారు. సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ.. శాఖ మూరు గ్రామంలో ప్లాట్లు పొందిన రైతులందరికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించి భూసమీకరణ యాజమాన్య పత్రాలు అందజేస్తామన్నారు. దీంతో క్రయ విక్రయాలు చేసుకోవచ్చన్నారు.

# జీవితానికి శక్తి నిద్ధాం

రాజధాని ప్రత్యేకప్రతినిధి, విజయవాడ

## డాక్టర్ . శ్రీమన్నారాయణ

మంచి అలవాట్లద్వారా జీవితానికి శక్తి నివ్వాలి (పవర్ యువర్ లైఫ్ )అనే నినాదంతో ఐక్యరాజ్యసమితి సెప్టెంబరు 29 గుండెదినోత్సవాన్ని నిర్వహిస్తుందని ఆంధ్ర హాస్పిటల్ ఎండీ, ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ జుజ్జూరు శ్రీమన్నారాయణ తెలిపారు. ప్రపంచం మొత్తం మీద గుండె జబ్బులతో మృతిచెందేవారు ఎక్కువని, హార్ట్ ఎటాక్‌లకు కేంద్రంగా భారత్ ఉందన్నారు. ప్రపంచదేశాల్లో గుండె జబ్బులు తగ్గుముఖం పడుతుండగా, భారత్‌లో మాత్రం అంతకంతకూ గుండెజబ్బుల తీవ్రత పెరుగుతుందని, దీనికి కారణం అవగాహనా లోపమన్నారు. షుగరు, బీపీలు ఉన్న వారి సంఖ్య పెరగడం మనదేశంలో ఈ వ్యాధికి ముఖ్య కారణం అన్నారు. అంతేకాకుండా ప్రజల జీవన విధానంలో పెనుమార్పులు సంభవించాయని, సంప్రదాయక వంటకాలను మాని ఫాస్టు,ప్రాసెస్డ్ ఫుడ్, కొవ్వు పదార్థాల ఆహారం, పొగ పీల్చడం, ఆల్కహాల్ సేవించడం వల్ల కూడా గుండె జబ్బులు పెరుగుతున్నాయన్నారు. ఇదివరలో 60 ఏళ్లలో వచ్చే గుండెజబ్బులు ఇప్పుడు 40-50ల్లోనే వస్తున్నాయని దీనికి కారణం తీవ్రమైన ఒత్తిడే నన్నారు. కొంతమంది టీన్‌ఏజ్ పిల్లలు కూడా దీనికి లోనవుతున్నారని, దీనికి కారణం ఆటపాటలు లేని, కోళ్లఫారాల్లాంటి ప్రాంగణాల్లోని కార్పొరేట్ విద్యని శ్రీమన్నారాయణ వివరించారు. జీవన విధానం తీవ్ర ఒత్తిడితోనూ, వ్యాయామంలేనిది గానూ ఉండటం హృదయంపై ప్రభావం చూపుతుందన్నారు. బరువును పెంచే, నిల్వఉంచిన పదార్థాలు తినడంతో ఆరోగ్యం దెబ్బతింటోందన్నారు.

### గుండె జబ్బుల నివారణ

వీలయినంతవరకు వ్యాయామం పాటిస్తే మంచిదని, ఇంకా చెప్పాలంటే రోజుకు ఒక అరగంటపాటు నడకకూడా మంచిదన్నారు. రోజుకు 4 సార్లు శాఖాహార సలాడ్లు తినడం, ఒకసారి పండ్లు తినడంతో హృదయాన్ని పరిరక్షించుకోవచ్చునన్నారు. కాని దక్షిణ భారతీయులంతా కడుపునిండే వరకు ఎక్కువ మొత్తంలో ఒకే సారి వరి అన్నం తినడంతో నడుము సైజు పెరుగుతోందని దీనివల్ల గుండెజబ్బుల కు గురవుతున్నారని శ్రీమన్నారాయణ తెలిపారు. విదేశాల్లో ప్రజల్లో వ్యాధులపట్ల అవగాహన ఎక్కువగా ఉంటుందని అందువల్ల మరణాలు తక్కువని అయితే మనదేశంలో పరిస్థితి వ్యతిరేకంగా ఉందన్నారు. గుండె నొప్పి వచ్చిన తర్వాత గంటను గోల్డెన్ అవర్ గా పిలుస్తామని, ఆ గంటలో రోగిని ఆసుపత్రికి తరలించి వైద్యం అందించడం ద్వారా విలువైన ప్రాణాన్ని కాపాడుకోవచ్చన్నారు. అయితే చాలా మంది తమకు వచ్చింది గ్యాస్ట్రిక్ ట్రబుల్ అనుకొని చిన్న మందులు వాడుతుంటారని దీంతో ప్రాణాపాయం ఏర్పడుతుందని శ్రీమన్నారాయణ వివరించారు.

### అవగాహన అత్యవసరం

ప్రభుత్వం గుండె జబ్బులపై అవగాహన పెంచే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, దీనిపై ప్రదర్శనశాలలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. కుటుంబంలోని సంపాదించే లేదా తల్లిదండ్రుల్లో ఒకరు హృద్రోగానికి గురయితే ఆ కుటుంబం అప్పుల పాలవుతుందని, దేశంలో గుండెజబ్బులు పెరగడం ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందన్నారు. అందువల్ల వ్యాధుల పట్ల అవగాహన కలిగి, ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధికి గురైన తర్వాత చికిత్సకంటే వ్యాధిరాకుండా జాగ్రత్త పడటం ( ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్) మంచిదని డాక్టర్. శ్రీమన్నారాయణ తెలిపారు.






డాక్టర్ జుజ్జూరు శ్రీమన్నారాయణ ఎంబీబీఎస్‌ను గుంటూరు మెడికల్ కాలేజీలో చదివారు. ఆపై ఉన్నత విద్య ఎండీ, డీఎంలను పుదుచ్చేరిలోని ప్రఖ్యాత వైద్యశాల జిప్‌మర్‌లో చేయడమే కాకుండా బంగారు పతకాన్ని కూడా పొందారు. ఆంధ్రా హాస్పిటల్స్ హార్ట్ అండ్ బ్రెయిన్ లో 24 శ 7 వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు. 24 పడకల సీసీయూ, అధునాతన వెంటిలేటర్స్ దీని ప్రత్యేత, స్టెంట్‌లను,యాంజియోగ్రామ్‌లను చేతి నుంచి వేయడం మా ప్రత్యేకతని, గుండె నొప్పి సమయంలో చేసే యాంజియోప్లాస్టీలను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. శాశ్వత, తాత్కాలిక పేస్‌మేకర్, ఏఐసీడీ ఇంప్లాంటేషన్స్‌తో పాటు రీ సింక్రనైజేషన్ ( ఒకేసారిరెండువ్యాధులకు చికిత్స) థెరపీలు అందుబాటులో ఉన్నాయన్నారు. బైపాస్, వాల్వ్ (కవాటాలు) రీ ప్లేస్‌మెంట్ (మళ్లీ అమర్చడం) ఎన్యురిజం ( రక్తనాళాలు వ్యాకోచించడం) శస్త్రచికిత్సలు జరుపుతామని శ్రీమన్నారాయణ వివరించారు.

## భారీ వర్షాలకు కోస్తాంధ్ర అతలాకుతలం



**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరపిలేని వర్షాలతో కోస్తాంధ్రలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెలికాప్టర్ నుంచి ఏరియల్ సర్వే నిర్వహించారు. విశాఖ, విజయనగరం, ఉభయ గోదావరి, క ృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలను వర్షాలు ముంచెత్తుతున్నాయి. వాగులు, వంకలు, కాల్వలు పొంగిపొర్లుతున్నాయి. శు క్రవారం గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో వందలాది గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయి, అంధకారం అలుముకుంది. గుంటూరు-నడికుడి-హైదరాబాద్ మార్గంలో కంకర కొట్టుకుపోయి రైలు పట్టాలు పక్కకు వెళ్లడంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. విశాఖ జిల్లా పాడేరు ఘాట్‌లో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు భావిస్తున్నారు. దాదాపు రూ.200 కోట్ల నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. గుంటూరు జిల్లా వినుకొండ మండలం భూమాయపాలెం గ్రామంలో వాగులో పడి తరుణ్(8) అనే బాలుడు మృతి చెందాడు.



## విజయవాడకు 'ట్రైంఫ్'

**రాజధాని ప్రతినిధి- విజయవాడ:** బ్రిటీషు కంపెనీ ట్రైంఫ్ మోటర్‌బైక్ షోరూంను విజయవాడలో ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 12 షోరూంలను ప్రారంభించామని మేనేజింగ్ డైరెక్టరు విమల్ సంబీ తెలిపారు. స్థానిక టిక్కిల్ రోడ్డులో ఉపముఖ్యమంత్రులు ఎన్.చిన్నరాజప్ప,కె.ఈ. కృష్ణమూర్తి, ఎం.ఎల్.ఏ. జీ రామ్‌మోహన్ రావులు షోరూమ్‌ను ప్రారంభించారు.

సూపర్‌బైక్‌లు విజయవాడ పరిసర ప్రాంతాలలో రైడ్ చేయటానికి అనుకూలంగా ఉంటాయని సంబ్లీ వివరించారు. విజయవాడలో అనేక,పరిశ్రమలు, విద్యాసంస్థలు ఉండటం వల్ల బైకులు కొనాలని ఆసక్తి కనపరచే యువకులు ఎక్కువ మంది ఉన్నారన్నారు. ట్రైంఫ్ బైకు సర్వీసులను దగ్గరగా ఉన్న నగరాలల్లో అందిస్తామన్నారు. భారత్‌లోని ట్రైంప్‌మోటార్ బైక్ సేల్స్ అత్యున్నత అధికారి షోయాబ్ ఫరూక్ మాట్లాడుతూ నూతన రాష్ట్రంలో 50 నుండి 75 యూనిట్లను తెరుస్తామన్నారు. క్లాసిక్, రోడ్‌స్టర్, సూపర్‌స్పోర్ట్స్, ఎడ్వెంచర్ బైకులు ఉన్నాయన్నారు. 675 సీసీ నుంచి 2294 సీసీ వరకు ఇంజన్ల సామర్థ్యంగల బైకులు రూ.8 లక్షల నుండి 27 లక్షల ఖరీదులో ఉన్నాయని ఆయన వివరించారు.

## 'హోదా' సాధించే వరకు పోరాడుదాం..



**రాజధాని ప్రతినిధి, ఏలూరు :** రైతులు, డ్వాక్రా అక్కాచెల్లెమ్మల రుణాలన్నీ మాఫీ చేస్తాననీ, బాబు వస్తే జాబు వస్తుందని యువతను మోసం చేశారని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ దుయ్యబట్టారు. అబద్ధాలు చెప్పి మోసం చేసే చంద్రబాబు వంటి నాయకులకు నిలదీసి, వారు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించాలన్నారు. మనం అడగడం మానేస్తే.. పోరాటం ఆపే స్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాదని, హోదా సాధించుకునే వరకూ పోరాటం కొనసాగిద్దామని ఆయన ఉద్బోధించారు. పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన విభజన హామీల అమలు కోసం ఉద్యమిద్ధామన్నారు. అసాధ్య మనుకున్న తెలంగాణ రాష్ట్రమే వచ్చినప్పుడు, మన హక్కు అయిన ప్రత్యేక హోదా ఇస్తామన్న వారికే వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో మద్దతు ఇద్దామని ఆయన పిలుపునిచ్చారు.

**అభివృద్ధి చంద్రబాబుకు కనిపించదా?**

ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు ఏం జరిగింది? అక్కడేం ఉద్యోగాలు వచ్చాయి? అని చంద్రబాబు శాసన మండలిలో అనడం చోద్యంగా ఉందన్నారు. చ ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలు ఎలాంటి అభివృద్ధి సాధించాయో,ఎన్ని రూ.వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయో, అక్కడి యువతకు ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయో ఇంటర్నెట్‌లో శోధిస్తే పూర్తిగా తెలుస్తుందని జగన్ యువతకు తెలిపారు. ఉత్తరాఖండ్‌లో ప్రత్యేక హోదా ఇవ్వడం వల్ల ఆ రాష్ట్రంలో 30,244 పరిశ్రమలు వచ్చాయి.రూ.35 వేల కోట్ల పెట్టుబడులతో ఒకేసారి 130 శాతం అధికంగా పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. తద్వారా ఉపాధి అవకాశాలు ఏకంగా 490 శాతం పెరిగాయి. బుల్లి రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో యువతకు 2.45 లక్షల ఉద్యోగాలు లభించాయి. అలాగే హోదా ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో 10,864 పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. రూ.15,324 కోట్ల పెట్టుడులు, 1.29 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. ఈ సమాచారమంతా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ గతంలో పార్లమెంట్‌కు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతోనే ఉందని ఆయన పేర్కొన్నారు.

## భాగస్వాములుకండి



**సబ్ కలెక్టర్ సృజన**

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** అక్టోబర్ ఒకటి నుంచి నెలరోజుల పాటు నిర్వహించే అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌లో ప్రతిఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ డాక్టర్ జి.సృజన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఫెస్టివల్‌పై నగరంలోని ప్రముఖ హోటళ్లు, షాపింగ్‌మాల్స్ ప్రతినిధులతో సబ్ కలెక్టర్ తన చాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు.

ఆమె మాట్లాడుతూ పర్యాటక రంగాన్ని అభివృద్ధిపరచాలనే ధ్యేయంతో నగర ప్రజలకు నెలరోజుల పాటు పండగ వాతావరణాన్ని సంతరించుకునేలా అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో వ్యాపారులు 24 గంటలు వ్యాపారాన్ని నిర్విరామంగా కొనసాగించవచ్చుని తెలిపారు. సినిమా హాల్స్ యాజమానులు అదనపు ఆటలు ప్రదర్శించు కునేందుకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, నైట్ బజార్లను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో టూరిజం డివిజనల్ మేనేజర్ హెచ్.సి.మల్లికార్జునరావు, జిల్లా టూరిజం అధికారి రామలక్ష్మణ్, నగరానికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్. మాల్స్, హోటల్స్, సినిమా థియేటర్ల యాజమానులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజీకి జల కళ

**విజయవాడ:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి కొనసాగుతోంది. పులిచింతల రిజర్వాయర్ నుంచి 1,84,500 క్యూసిక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం బ్యారేజీ 70 గేట్లు ఎత్తి 1,30,200 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. శనివారం ఉదయం ప్రాజెక్ట్ ఇన్‌ఫ్లో 1,36,699 క్యూసెక్కులు ఉండగా.. 70 గేట్ల ద్వారా సముద్రంలోకి 1,30,200 క్యూసెక్కులు, కాలువల ద్వారా 6,499 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



రాజధాని వార్తలు
కలం

# విజయవాడ-గుంటూరు జంట నగరాలు

గుంటూరు, విజయవాడ మధ్యన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్మించిన నేపథ్యంలో రెండు నగరాలు జంట నగరాలుగా భవిష్యత్తులో మారిపోతామని అంతా అంచనా వేశారు. దశాబ్దాలు తిరిగొచ్చినా రెండు నగరాల మధ్యన ఖాళీ భర్తీ కాలేదు. ప్రధానంగా రెండు నగరాల మధ్యన నివాసప్రాంతాలు అభివృద్ధి చెందకపోవడం కూడా ఇందుకు ఒక కారణం. రెండు దశాబ్దాల కిందట వేసిన రియల్ ఎస్టేట్ వెంచర్లు నేటికీ ఖాళీగానే ఉన్నాయి. ప్రభుత్వాలు ఈ కారిడార్ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు. పలుమార్లు రాజకీయ నాయకుల నోటి వెంట గుంటూరు, విజయవాడ జంట నగరాలుగా అభివృద్ధి చేస్తామన్న మాటలు వచ్చినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇంతలో రాష్ట్ర రాజధాని ప్రాంతాన్ని తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల్లో ఎంపిక చేశారు. దీంతో అమరావతి, విజయవాడ జంట మెట్రోలు మారే పరిస్థితి ఏర్పడింది.

**కృష్ణానదికి ఇరువైపులా ...**

కృష్ణా నదికి కుడివైపున అమరావతి రాజధాని నగరం, ఎడమ వైపున విజయవాడ నగరం ఉండటంతో ఈ రెండు జంట నగరాలుగా అభివృద్ధి చెందుతాయని సింగపూర్ ప్రభుత్వం సంస్థ అభిప్రాయం వ్యక్తం చేసింది. త్వరలో నిర్మించబోయే హైస్పీడ్ రైల్, నూతన హైవే విజయవాడ, రాజధాని నగరం నుంచే ఏర్పాటు కానున్నాయి. గేట్‌వేని కూడా విజయవాడ వైపు నుంచి నిర్మిస్తున్నారు. త్వరలో అంతర్జాతీయ విమానాశ్రయంగా రూపాంతరం చెందబోతున్న గన్నవరంకు రాజధాని నుంచి 30 నిమిషాల వ్యవధిలోనే చేరుకునేలా ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించనున్నారు. ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాల ప్రిలిగ్రిమ్ టూరిజం సర్క్యూట్‌లోకి కూడా ఈ రెండు నగరాల్లోని ప్రాంతాలనే చేర్చారు. రాజధాని కోసం 217 చదరపు కిలోమీటర్ల భూమిని ల్యాండ్ ఫూలింగ్ చట్టం ప్రకారం సేకరిస్తున్నారు. ఇదే సమయంలో విజయవాడ వైపున ఎన్‌హెచ్-9 వెంట మరో 30 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని కూడా రాజధాని నగరంలోకి తీసుకొచ్చారు.

**ఏడు పట్టణ ప్రాంతాలు....**

గుంటూరు జిల్లాలోని తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాలతో పాటు కృష్ణా జిల్లాలోని ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలాల్లో మొత్తం 391 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన 'క్యాపటల్ సిటీ'లోని పలు ప్రాంతాలు అటు అమరావతి, ఇటు విజయవాడలకు సమీపంలో ఉండడం, వీటిని మరింత దగ్గరగా చేయగలిగేలా కృష్ణా నదిపై నూతన వంతెనల నిర్మాణం జరగనుండడంతో కొద్ది సంవత్సరాల్లోనే అమరావతి-విజయవాడలు జంట నగరాలుగా మారేందుకు ఎన్నో అవకాశాలున్నాయని సింగపూర్ నిపుణులు భావించారు. ఇప్పటికే ఈ రెండు ప్రాంతాలకు మధ్య సుమారు 35నుంచి 40 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధి చెందిన ఏడు పట్టణ ప్రాంతాలను 'ద్వితీయ' శ్రేణి వాణిజ్య కేంద్రాలుగా మలచాలని కూడా మాస్టర్‌ప్లాన్‌లో ప్రతిపాదించారు.

నవ్యరాజధాని అమరావతికి మణిహారంగా రూ.16,200 కోట్లతో 210 మీ. పొడవున రింగ్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయించింది. కృష్ణానది ఈవలి ఒడ్డున ఉన్న సూరాయపాలెం నుంచి అవతల మంగళగిరి వరకూ రూ.900 కోట్లతో బకాన్ బ్రిడ్జ్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఎనిమిది లైన్లతో కూడిన రింగ్ రోడ్డు కోసం 7784 ఎకరాల భూమిని సమీకరించనున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ రింగ్ రోడ్డును చెన్నై నుంచి హైదరాబాద్, చెన్నై నుంచి కలకత్తా, వెళ్లేందుకు వీలుగా నిర్మిస్తారు. సి.ఆర్.డి.ఎ. ప్లాన్ ప్రకారం ఇప్పటికే అమరావతి నగరంలో రెండు రింగ్ రోడ్లు నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రస్తుతం నిర్మించబోయే ఈరింగ్ రోడ్డు అమరావతి రాజధానిలోకి ప్రవేశించకుండా గుంటూరు నుంచి ప్రారంభమైన పాత అమరావతి మీదుగా ఉయ్యూరు వరకూ వెళ్లే విధంగా ప్లాన్ సిద్ధం చేశారు. ఈ రింగ్ రోడ్డుకు అవసరమైన ల్యాండ్ కోసం భూ సమీకరణ (ల్యాండ్ పూలింగ్) విధానాన్ని అనుసరిస్తారు.

**- అమరావతి నేడు-నాడు- రేపు పుస్తకం నుంచి**
**దాసరి ఆళ్వారస్వామి**

# జల జ్వాలలు

జనాభా పెరుగుదల, ప్రకృతి వనరుల దుబారా , ప్రభుత్వాలకు ముందు చూపు లేకపోవడంతో అంతర్రాష్ట్ర జల వివాదాలు తలెత్తుతున్నాయి. కావేరినదీ జలాలతో కర్ణాటక, తమిళనాడుకే కాకుండా కేరళ,గోవాకు కూడా వివాదాలు ఉన్నాయి. అయితే దాయాదుల పోరాటం మాత్రం తమిళనాడు, కర్ణాటకల మధ్యే జరుగుతోంది. జలాల దుబారా, వర్షాభావ పరిస్థితులు ,నదులపై విపరీతమైన ఆనకట్టలు, రిజర్వాయర్లు కట్టడం వల్ల ఈ పరిస్థితులు తలెత్తు తున్నాయి. అంతే కాకుండా వరదలు, తుఫానులు వచ్చినప్పుడు కూడా నీటిని రిజర్వు చేసుకునేందుకు సరైన వసతి లేకపోవడంతో కూడా జల వివాదాలకు కారణమవుతోంది. రానున్న రోజుల్లో అంతర్రాష్ట్రీయ జలవివాదాలు మరింత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వాలు పత్యామ్నాయ పద్ధతుల పై దృష్టి సారించాలి. సుప్రీం కోర్టు మొదట 300 క్యూసెక్ జలాలను తమిళనాడుకు విడుదల చేయవలసిందిగా కోరిన నేపథ్యంలో తమిళనాడులో కన్నడిగులపై దాష్టికానికి పాల్పడ్డారన్న ఎలక్ట్రానిక్ మీడియా కథనాలతో, బెంగళూరులో తమిళనాడు వాహనాలపై పెద్దఎత్తున విధ్వంసం సృష్టించారు. అయితే కర్ణాటక ప్రభుత్వం రెండు,మూడురోజుల్లో సమర్థవంతంగా నగరంలో శాంతిని పునరుద్దరించింది. ఇప్పటికైనా రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకాలు, వినియోగాలకు సుప్రీంకోర్టు శాశ్వత పరిష్కారం చూపాలి. 3,000 క్యూసెక్కుల నీటిని తమిళనాడుకు విడుదల చేయడంతోనే బెంగళూరుకు తాగునీరు ఉండటంలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బెంబేలు పడుతుంటే సుప్రీం కోర్టు 6,000 క్యూసెక్కుల నీరు విడుదల చేయమనడంతో నదీజలాల విషయంలో విభేదాలు మరింత తీవ్రతరం అవుతున్నాయి. రాజకీయాలు పక్కన పెట్టి రాష్ట్రాల మధ్య విభేదాలు తగ్గించేవిధంగా నదీజలాల పంపకం జరగాలి.

మన రాష్ట్రం విషయానికి వస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కృష్ణాజలాల విషయంలో మహారాష్ట్రతో వివాదం ఉండేది. నీటికేటాయింపులు, ప్రాజెక్టులు నిర్వహణ-నీటివిడుదల వరకు అన్నీ రాష్ట్రాల మధ్య వివాదాలుగానే ఉంటున్నాయి. నికర జలాలపై కాకుండా మిగుల జలాల ఆధారంగా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని, వాదనలు జరుగుతున్నాయి. తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ మధ్యకూడా నానాటికీ నీటి సమస్యలు పెరుగుతున్నాయి. తెలంగాణ చేపట్టిన పాలమూరు- రంగారెడ్డి, డిండిప్రాజెక్టులకు అనుమతిలేదని ఆంధ్రా వాదిస్తే, గాలేరు-నగరి, హంద్రీ-నీవా పట్టిసీమ కూడా అలాంటివే అని తెలంగాణ తిప్పికొడుతోంది. నిజానికి గోదావరి జలాల కంటే కృష్ణాజలాలతోనే సమస్యలు ఎక్కువ, ఎందుకంటే మైదానప్రాంతాల నుంచి ప్రవహించడం వల్లే.. నదీ జలాల సమస్యలు తీవ్రమైవడానికి మరో కారణం తీర్పుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యం.. తమిళనాడు- కేరళ, కర్ణాటక -గోవాల మధ్య కూడా జలవివాదాలున్నాయి. తాగు, సాగు నీటి వినియోగం, విద్యుత్పత్తిలకు ఇచ్చే ప్రాధాన్యతల్లో రాజకీయ జోక్యం మితిమీరి పోవడంతో ఈ వివాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.. ఇతర దేశాలను చూసైనా శాశ్వత పరిష్కారానికి కృషి చేయడం ఒక్కటే మనముందున్న మార్గం.

## రాయపూడిలో విద్యార్థుల ర్యాలీ




**రాజధాని ప్రతినిధి-రాయపూడి:** మండల పరిధిలోని రాయపూడిలో శనివారం విద్యార్థులు ర్యాలీ జరిపారు. 'దోమలపై దండయాత్ర 'కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దోమల నివారణపై అవగాహన కలిగి ఉండాలని ప్లేకార్డులను ప్రదర్శించారు. గ్రామంలోని ప్రధాన రహదారుల గుండా ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో సంచాయితీ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, విద్యాకమిటీ సభ్యులు ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. రాయపూడితో పాటు తుళ్ళూరు, మందడం తదితర గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు జరిగాయి.

## అక్టోబర్ 1నుంచి దసరా ఉత్సవాలు



ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం పట్టణంలో నడిబొడ్డున వేంచేసిన శ్రీ గంగానమ్మ అమ్మవారి దసరా నవరాత్రి మహోత్సవాలు అక్టోబరు 1 నుంచి పా్రరంభం కానున్నాయని శ్రీ గంగానమ్మ అమ్మవారి, శ్రీ భక్తాంజనేయస్వామి వారి దేవాలయ కమిటీ శుక్రవారం ప్రకటించింది. 11 రోజులు పాటు గంగానమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు రాజాన సత్యనారాయణ పేర్కొన్నారు. సుమారు 100 సంవత్సరాల క్రితం నుంచి పట్టణంలో అమ్మవారు భక్తుల నుంచి విశేష పూజలు అందుకుంటున్నారని తెలిపారు. పట్టణం నడిబడ్డున అమ్మవారిని ప్రతిష్టించిన నాటి నుంచి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు నగర పంచాయతీగా రూపాంతరం చెందిందని వివరించారు. ఈ క్రమంలోనే 2000 సంవత్సరం నుంచి ఆలయం వద్ద దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించామని చెప్పారు. అనంతరం 2002 సంవత్సరంలో కమిటీని ఏర్పాటుచేసి నాటి నుంచి ప్రతీ ఏటా తొమ్మిది రోజుల పాటు దసరా నవరాత్రి ఉత్సవాలను వైభవంగా భక్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే అక్టోబర్ 1 నుంచి 11 వరకు నిత్యం అమ్మవారికి ధూపదీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించనున్నామన్నారు. అలాగే నిత్యం అమ్మవారి ఉత్సవాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రత్యేక బృందాలతోఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలు జరిగే 11 రోజులు అమ్మవారిని నిత్యం వివిధ దేవతా మూర్తుల రూపాలలో అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 9వ తేదీ ఆదివారం శ్రీ గంగానమ్మ వారికి లక్ష మంచి ముత్యాలతో సామూహిక లక్షార్చన పూజలు చేపట్టనున్నామని వివరించారు. అలాగే అమ్మవారి గ్రామోత్సం, చండీహోమం వంటి ప్రత్యేక పూజలు చేపట్టనున్నామన్నారు. 16వ తేదీ ఆదివారం సుమారు 20 వేల మంది భక్తులకు భారీ అన్నసమారాధన, అమ్మవారికి నివేదించిన 86 కేజీల లడ్డూ వేలం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కాకాని శ్రీహరిరావు, పీవీ సత్యనారాయణ, కొనకళ్ల రామసుబ్రహ్మణ్యం, బవిరిశెట్టి మురళీకృష్ణ, గాలి నూకరాజు, కేవీ నాగేశ్వరరావు, ఆకుల రామచంద్రరాజు, నాని, చిట్లూరి దామోదరరావు, కంభంపాటి శ్రీనివాస్, పి.రామకృష్ణ, టీవీఏ నరేంద్ర, నాగరాజు, కె.ఎ.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి స్టేడియం 2018 నాటికి రెడీ

**రాజధాని ప్రతినిధి,మంగళగిరి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతమైన మంగళగిరిలో 2018 నాటికి క్రికెట్ స్టేడియం నిర్మాణం పూర్తవుతుందని ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సి.హెచ్.అరుణ్ కుమార్ తెలిపారు. 2013లో స్టేడియం పనులు ప్రారంభమయ్యాయని, 2014లో కొన్ని ఆర్కిటెక్చర్ కారణాల వల్ల పనులకు ఆటంకం కలిగాయని ఆయన తెలిపారు. నిర్మాణ రూపకల్పనను మార్చి మరల పనులు జరుగుతున్నామన్నారు. ఇప్పటి వరకు 40 కోట్లతో పనులు పూర్తయ్యాయని, తూర్పు, పశ్చిమ, గ్యాలరీలలో 90 శాతం పనులు, ఉత్తర బ్లాకులో 30 శాతం పనులు, దక్షిణ బ్లాకులో 90 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ఈ స్టేడియంలో 30వేల మంది ప్రేక్షకులు క్రికెట్‌ను వీక్షించే అవకాశం ఉంటుందని, మరో 50 కార్పొరేటు కంపెనీలకు బాక్సులు నిర్మించి అద్దెకు ఇస్తామన్నారు. నిర్మాణ జాప్యం, ధరలు పెరగటంలో స్టేడియం నిర్మాణ వ్యయం పెరిగిందని, 2019 నాటికి అంతర్జాతీయ స్టేడియంగా దీనిని రూపొందిస్తామని కుమార్ తెలిపారు. స్టేడియంలో పాటు అంతర్గత రోడ్లు, డ్రెస్సింగ్ రూంలు, ఎల్ఈడీ లైట్లు, నీటి వసతి, మురుగు నీటి పారుదల వసతులు కల్పిస్తామన్నారు. 23 ఎకరాలల్లోని ఈ స్టేడియంలో క్లబ్‌హౌస్, ఈత కొలను, బ్యాడ్‌మింటన్ కోర్టు, థియేటర్‌లు (రెండవ దశలో) ఉంటాయన్నారు. మెయిన్ స్టేడియం ప్రక్కన ఉన్న ఇండోర్ స్టేడియాన్ని ఈ మధ్యకాలంలో ప్రారంభించామని అనురాగ్ శర్మ తెలిపారు. ఇదే ప్రాంగణంలో ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ కేంద్రకార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## కో-ఆప్షన్ అభ్యర్థిగా షేక్ యాకూబ్ నామినేషన్ దాఖలు



**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ కో-ఆప్షన్ సభ్యునిగా షేక్ యాకూబ్‌ను తెలుగుదేశం పార్టీ తరపున ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నామని పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ ముస్తఫా చెప్పారు. ఈ మేరకు నగర పంచాయతీ కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావుకు యాకూబ్ తన నామినేషన్ పత్రాలను అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఉపాధ్యక్షులు అట్లూరి రామ్మోహనరావు, నాయకులు మండవ లక్ష్మణరావు, పెనుమర్తి రామ్‌కుమార్, నంబూరి రామచంద్రరాజు, మద్దిపాటి నాగేశ్వరరావు, రాజాన పండు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నగర పంచాయతీని పరిశుభ్రంగా ఉంచాలి : ఆర్డీవో



జంగారెడ్డిగూడెంలో విద్యార్థుల ప్రదర్శన

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం నగర పంచాయతీలో అంటు వ్యాధులు ప్రబలకుండా నగర పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యం మెరుగుదలకు ప్రజలకు సహకరించాలని ఆర్డీవో ఎస్.లవన్న అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. స్థానిక బోసుబమ్మ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు జరిగిన ఈ ప్రదర్శనలో చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, తహశీల్దారు జీవీవీ సత్యనారాయణ, వైస్‌చైర్మన్ అట్లూరి రామ్మోహనరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ లక్ష్మణరావు, పెనుమర్తి రామకుమార్, కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు, ఎంఈవో రంగయ్య తదితరులు పాల్గన్నారు. పలు విద్యా సంస్థల నుంచి ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు దోమలపై దండయాత్ర, పరిసరాల పరిశుభ్రత అంటూ నినాదాలు చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో లవన్న, తహశీల్దారు సత్యనారయణ, చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు ఆర్డీవో కార్యాలయం వద్ద విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాలల అధినేతలు పాల్గొన్నారు.

## అక్రమ కేసులను ఎత్తి వేయాలి!

### రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజాతంత్ర మహిళా సంఘాల డిమాండ్

**తాళం హనుమంతరావు, ఉండి(రావా).:** పచ్చని పంట పొలాలు, జనవాసాల మధ్య నిర్మించ తలపెట్టిన గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్క్ నిర్మాణాన్ని నిలిపివేయాలని పోరాడుతున్న ప్రజలు, ఉద్యమ నాయకులపై అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని కోరుతూ ఉండి మెయిన్ సెంటరులో సిపిఎం నాయకులు, కార్యకర్తల సమావేశం అనంతరం రాస్తారోకో చేసారు. సిపిఎం పార్టీ కార్యాలయం నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, ధనికొండ శ్రీనివాస్, సిఐటియు మండల కార్యదర్శి యిర్రింకి సాయిబాబా, సత్యవతి మాట్లాడుతూ భీమవరం మండలంలోని తుందుర్రు, నర్సాపురం మండలంలోని జొన్నలగరువు, కంసాలి బేతపూడి గ్రామాలను ఆనుకుని ఆక్వా ఫుడ్ పార్క్‌ను నిర్మిస్తున్నారన్నారు. రొయ్యలు, చేపలు రోజులకు 4వేల టన్నుల వరకు ప్రోసెస్ చేసి విదేశాలకు ఎగుమతులు చేస్తారన్నారు. ఈభారీ ప్రాజెక్టులో పెద్ద మొత్తంలో అమ్మోనియంను వినియోగిస్తారని, చేపలు, రొయ్యలను శుద్ధి చేసిన లక్షలాది లీటర్ల కెమికల్ వాటరును గొంతేరు, డ్రైన్‌లోకి విడిచిపెడతారన్నారు. దీని వల్ల ఈప్రధాన డ్రైన్‌పై ఆధారపడి సాగుచేస్తున్న చేపలు, రొయ్యలు, వ్యవసాయ రైతులు, మత్స్య కార్మికులు జీవనోపాధిని కోల్పోతారన్నారు. ఈమూడు గ్రామాల ప్రజలతో బాటు సుమారు 30గ్రామాల ప్రజలు ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా రెండేళ్లుగా పోరాడు తున్నారని, ఆయా పంచాయితీలు వ్యతిరేకంగా తీర్మానాలను ఆమోదించి ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు పంపారన్నారు. ఈనెల 9వ తేదీన ఫ్యాక్టరీ దగ్గరకు వచ్చిన పొల్యూషన్ బోర్డు అధికారులకు తమ అభ్యంతరాలను తెలియ జేయాలని వెళ్ళిన సందర్భంలో కొంతమంది గ్రామస్తులతో ఘర్షణకు పూనుకున్నారని తెలిపారు. ఈఘటనను ఆసరాగా చేసుకుని మేనేజ్‌మెట్ వారు పోలీసులతో ప్రజలపైనా, ఉద్యమకారులపైనా అక్రమ కేసులను సెక్షన్ 307తో బనాయించారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరించడం దారుణమని, ఉద్యమాలను కేసులతో అణచివేయాలని చూడటం దుర్మార్గమని, వారి ఆటలు సాగవని హెచ్చరించారు. వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని, ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నిలిపివేయాలని వారు డిమాండ్ చేసారు. కొట్టాడ పెద వెంకటేశ్వరరావు, నర్శింహులు, చీర్ల శేషారావు, ఎస్.అప్పన్న, కంది గణపతి, దాచర్ల శ్రీను, ఎ.రాంబాబు తదితరులు నాయకత్వం వహించారు.

## సీజనల్ వ్యాధుల నిరోధానికి నిరంతర నిఘా



కొయ్యలగూడెం యం.జి.పి.సి.లో విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ డి.యం.అండ్.ఓ. వెంకట్రావు వైద్యాధికారి జ్యోత్స్న

**రాజధాని ప్రతినిధి-అన్నంరెడ్డి సుబ్బారావు కొయ్యలగూడెం :** జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధితో పాటు కామవరపుకోట మండలం పరిధిలో మలేరియా, టైఫాయిడ్, హైపటైటీస్, డెంగీ చికెన్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు మూడు మొబైల్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు ప్రత్యేక డిప్యూటి డి.యం. అండ్ హెచ్.ఓ. విన్నకోట వెంకట్రావు తెలిపారు. ఈ మూడు మొబైల్ టీమ్ యూనిట్లు జంగారెడ్డిగూడెం జీలుగుమిల్లి కామవరపుకోట కేంద్రాలు పరిధిలో నిరంతరం పర్యటన, వ్యాధులు గుర్తించిన చోట తక్షణం నివారణ చర్యల చేపట్టడంతో పాటు ఆ ప్రాంతాలలోని ప్రజలతో మాట్లాడి వారిని అప్రమత్తం చేయటం వంటి కార్యక్రమాలు చేపడుతూ పనిచేస్తామని ఆయన వివరించారు. ఆయన స్థానిక యం.జి.పి.హెచ్.డి.లో వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న ఆరోగ్య వైద్యాధికారి వెంకటేశ్వరరావులతో కలసి విలేకర్లతో మాట్లాడారు. ప్రతి మొబైల్ యూనిట్ లోని జి.హెచ్.డి.హెల్ఫ్ ఎడ్యుకేటర్, ఎం.పి.హెచ్.డీతో పాటు మరోక వ్యాధిని గుర్తించారు. సిబ్బంది ఉంటారని ఆయన వివరించారు. అత్యవసర సమయాలలో పరిస్థితిని తెలియచేయటానికి హెల్ప్‌లైన్ నెంబరు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. టోల్‌ఫ్రీ నెంబరుకు మొబైల్ యూనిట్లలోని సిబ్బందిగాని ప్రజలుగాని ఎవరైన ఫోన్‌చేసి వ్యాధుల పరిస్థితిని తెలియపరచవచ్చునని. తక్షణం అక్కడికి వైద్యసిబ్బంది. చేరుకోగా వైద్యసహాయం అందిస్తున్నరని ఆయన వివరించారు. దోమల నిరోధానికి మూడు రకాల మందులను వ్యాధులు ప్రజల ప్రాంతాలలోచల్లించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల పరిసరాల పరిశుభ్రతకు తగు నీటి స్వచ్ఛత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసమాస్యలు వచ్చినా టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్‌చేయవచ్చునని ఆయన కోరారు. అత్యవసరసమయాలలో ఆదుకోవడానికి హెల్ప్‌లైన్ ఫోన్ నెంబర్లు : 18004250416 సంప్రదంచవచ్చు.

## ప్రొడక్టవిటీ సెంటరుకు అక్టోబర్ 2న సీఎం చంద్రబాబు శంకుస్థాపన!

### ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు



ఉండి ఐటిఐలో ఎమ్మెల్యే శివ తదితరులు మాట్లాడుతున్న దృశ్యం

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** అక్టోబరు 2 గాంధీ జయంతి రోజున ఉండి ఐటిఐలో ప్రొడక్టవిటీ, సర్వీస్ సెంటరుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేస్తారని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు వెల్లడించారు. దక్షిణాది భారత దేశంలోనే అగ్రస్థానంలో వెలుగొందుతున్న ఉండి ఐటిఐలో ఎమ్మెల్యే శివ, ఐటిఐ కాలేజీ చైర్మన్ డా. సామంతపూడి బాలకృష్ణంరాజు తదితరులతో కలిసి విలేకరుల సమావేశం జరిపారు. సమావేశంలో ఉండి ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ స్టీల్, ఉడెన్ ఫర్నీచర్ ఉత్పత్తి కేంద్రాన్ని సిఎస్ఆర్ గ్రాంటుతోబాటు దాతల సహకారంతో స్థాపించడం జరుగుతుందన్నారు. సర్వీస్ సెంటరును అనుబంధంగా అభివృద్ధి చేస్తామన్నారు. దీని వల్ల ఐటిఐ విద్యార్థులకు శిక్షణతోబాటు అప్రెంటీస్‌గా నైపుణ్యం, నిపుణత పెరుగుతుందని, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపడతాయన్నారు. దీని కోసం అసక్తి ఉన్న విద్యార్థులు, యువతను గ్రామాల వారీగా సర్వే చేసామన్నారు. వీటితో బాటు ఉండి కృషీ విజ్ఞాన కేంద్రం(కేవీకే)లో హోంసైన్సులో భాగంగా పచ్చళ్లు, పెయింటింగ్, కుట్టు, గోగినారతో, అరటి ధారంతో సంచుల తయారీ, వివిధ వంటకాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను మహిళకు అందజేస్తామన్నారు. కేవీకే సైంటిస్టుల ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అలాగే ఉండి మత్స్య పరిశోధనా కేంద్రం(ఎఫ్ఆర్ఎస్)లో ఆక్వా కల్చర్‌పై వాటర్, ఫీడ్, ఫీల్డ్ యాజమాన్య పద్ధతులు, చేపలు, రొయ్యల పెంపకంపై శిక్షణ కార్యక్రమాలను జరుపుతామన్నారు. ఈప్రాంతంలో బహువేగంగా అభివృద్ధి చెందుతున్న ఆక్వా కల్చర్ నష్టాల బారిని పడకుండా అధికోత్పత్తిని సాధించేందుకు రైతులను సన్నద్ధం చేస్తామన్నారు. వీటితో బాటు స్కిల్ డెవలప్ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. డ్రైవింగ్, మార్కెటంగ్, సీసీ కెమెరాఆప్టికల్ ఫైబర్, సెక్యూరిటీ గార్డులు తదితర ఆధునిక కాలంలో ప్రాచుర్యం సంతరించుకున్న కోర్సులలో ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. ఐటిఐ విద్యార్థులు, ప్రత్యేక కోర్సులలో శిక్షణ పొందుతున్న వారికి, రైతులకు, ఉద్యోగులకు తక్కువ ధరకు, నాణ్యతతో కూడిన భోజనం, టిఫిన్లను అందించేందుకు అన్న క్యాంటిన్ ఏర్పాటు గురించి సిఎంతో చర్చిస్తానని అన్నారు. ఐటిఐ అనతి కాలంలోనే అద్భుతమైన విజయాలను సాధించే విధంగా మలిచిన యాజమాన్యానికి, దాతలను ఎమ్మెల్యే అభినందించారు. ఐటిఐ కాలేజీ చైర్మన్ డా, సామంతపూడి బాలకృష్ణరాజు మాట్లాడుతూ ఈకేంద్రం అభివృద్ధికి ఎమ్మెల్యే శివ, కలెక్టరు భాస్కర్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు మంచి అధ్యాపకులతో శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. టివిలు, కుక్కర్లు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ పరికరాలను తయారు చేయడం, ప్రజలకు ఉత్తమ సేవలందించే విధంగా సర్వీస్ సెంటరు ద్వారా రిపేరు చేయించే విధంగా ప్రణాళికను అమలు చేస్తామన్నారు. ఉండి ఎమ్మెల్యే శివ ద్వారా 50వేల ట్రీ గార్డులను ఐటిఐ విద్యార్థుల ద్వారా తక్కువ ధరకు తయారు చేసి తమ ప్రతిభలను నిరూపించుకున్నారని ప్రసంశించారు. ఈసెంటరులో విద్యాభ్యాసం చేసిన వారికి ఇక్కడే ఉపాధి అవకాశాలను పెంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం సిఎం శంకుస్థాపన చేసే ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లపై విపులంగా చర్చించారు. ఈకార్యక్రమంలో ఐటిఐ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరేటి ప్రకాశ్, ఎంపిపి దలియ లక్ష్మి, జడ్పిటిసి కరిమెరక తులసి, మండల సర్పంచుల చాంబరు అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, కరిమెరక శ్రీనివాసరావు, డ్వామా ఎపిడీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మవిశ్వాసమే బలం

ఆమె

అత్యంత పిన్నవయసులోనే పోలియో సోకడంతో ఎప్పటికీ నడవలేదని వైద్యులు చెప్పడంతో తల్లిదండ్రులకు కళ్లు బైర్లు కమ్మినంత పనైంది. శాశ్వతంగా అంగవైకల్యంతో భవిష్యత్ అంతా శూన్యమేనని తల్లడిల్లిపోయారు. అయినా సరే ఆత్మవిశ్వాసంతో ఆమె అంగవైకల్యాన్ని ఓడించి విద్యాసాధనతో, సామాజిక సేవతో ఎంతోమంది ప్రశంసలందుకున్నారు. విదేశాలకు కూడా వెళ్లివచ్చారు. వికలాంగులకు చేయూతనిస్తూ 'గ్లోబల్ ఎయిడ్' సంస్థ ద్వారా వారిలో మనోధైర్యాన్ని నింపుతున్నారు "సాయిపద్మ" ప్రస్థానం చదువుదాం...

## అంగవైకల్యాన్ని ఓడించిన సాయిపద్మ



విజయనగరం జిల్లా గజపతినగరంలో 1971లో బీఎస్ఆర్ మూర్తి, ఆదిశేషు దంపతులకు సాయిపద్మ జన్మించారు. తల్లిదండ్రులిద్దరూ విశాఖ ఆంధ్ర మెడికల్ కాలేజీలో డాక్టర్లే. ఎంత జాగ్రత్తపడినా సాయిపద్మకు నెలన్నరకే పోలియో సోకింది. 90రోజుల నిండినవారికే ఈ వ్యాక్సిన్ వేయాలి. అందుబాటులో ఉన్నా వ్యాక్సిన్ వేయలేని పరిస్థితి. విశాఖ కేజీహెచ్‌లో తొలిపోలియో కేసు సాయపద్మదే. పోలియోతో ఆమెకాళ్లు,చేతులు పూర్తిగా చచ్చుబడిపోయాయి. గొంతుతోపాటు ఇతర అవయవాలు కూడా దెబ్బతిన్నాయి. 52సార్లు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చారు. కాల్లు తప్ప మిగిలిన అవయవాలు పనిచేయడం మొదలుపెట్టాయి. ఎన్నెండేళ్ల వరకు ఆమెను ఎత్తుకునే పెంచారు. అవయవాలు బలం పుంజుకోవడానికామెకు పులి కొవ్వు రాసేవారు. బీచ్‌లో మెడవరకు ఇసుకలో ఉంచేవారు. 1966లో ఆమె సీఏ-ఇంటర్ చేస్తున్న సమయంలో వెన్నెముక 'ఎస్' ఆకారంలో వంగిపోతే పక్కటెముకలను కట్‌చేసి సరిచేశారు. అందుకోసం గ్రాస్ స్కోలియోసిస్ అనే పెద్ద ఆపరేషన్‌ను 18గంటు చేశారు. అలా సాయిపద్మ శరీరానికి రకరకాల సందర్భాల్లో 18సర్జరీలు జరిగాయి.

### ఉన్నత విద్యలో, రచయిత్రిగా,గాయనిగా

ఆత్మవిశ్వాసమే ఆలంబనగా నిలిచిన సాయిపద్మ ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎంకాం చేసారు. న్యాయశాస్త్రంలో పట్టభద్రురాలయ్యారు. సీఏ ఫైనల్ చేసారు. ఎంబీఏ చేస్తూ, కంప్యూటర్ అప్లికేషన్‌లో, శాస్త్రీయసంగీతంలో కూడా డిప్లొమా పొందారు. రచయిత్రిగా, గాయనిగా మంచంపై ఎటూ కదలలేని స్థితిలోఉన్న సాయపద్మ ఆపరేషన్ జరిగినపుడు రెండేళ్లపాటు మంచంపైనే పూర్తిగా విశ్రాంతి తీసుకోవలస్సి వచ్చేది. ఆ సమయంలోనే 'లైఫ్' అనే కవితల పుస్తకాన్ని రాశారు. తెలుగులో 15కథలు, ట్రావెలాగ్,తమ్మిమొగ్గలువంటి పుస్తకాలు రాశారు. ఎన్నో కవితలు కూడా రాశారు. సోషల్ మీడియాలో కూడా ఆమె వివిధ రచనలు చేస్తున్నారు. నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ కథల పోటీలో ఆమె కథకు ప్రథమ బహుమతి వచ్చింది. 2007లో అమెరికాలో ఆమె పాడిన 'వైష్ణవజనతో' పాటకు ఏడు నిమిషాల్లో రూ. 20లక్షలు సమకూరాయి. ఆ సొమ్ము అక్కడే ఒక వికలాంగుల సర్జరీల కోసం ఇచ్చేశారు.

### జీవనసహచరునితో

2006లో భర్త ప్రజ్ఞానంద్‌తో పరిచయం ఏర్పడింది. ప్రజ్ఞానంద్ చిన్నాన్న, సాయిపద్మ తండ్రి ఆంధ్ర మెడికల్ కళాశాలలో సహచరులు. అదే సమయంలో హిలలరీ క్లింటన్ నిర్వహించిన రాజకీయ నిధి సమీకరణకు ఆమె వాలంటీర్‌గా ఎన్నియాయ్యరు. అతనిని కూడా అదే కార్యక్రమానికి ఎంపికచేసారు. వారిద్దరూకలిసి అమెరికా వెళ్లారు. ఆ సమయంలోనే వారిద్దరూ వివాహం చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చారు. 2008లో వారి వివాహం జరిగింది. మరణానంతరం తమ శరీరాలను దానమివ్వడానికి అంగీకారపత్రాన్ని రాసిచ్చారు.

### సమాజసేవలో...ఉచిత న్యాయసహాయం



సామాజికంగా ఎలాంటి ఆసరాలేని వికలాంగులు చేయూత నిచ్చేందుకు వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఉద్యోగం వచ్చినా ఆమె చేరలేదు. బిఎల్ చేసి న్యాయవాదిగా పనిచేస్తూ జూనియర్ సివిల్ జడ్జి ప్రిలిమ్స్‌కూడా పాసయ్యారు. ఆ ఎగ్జామ్ రాయడంకూడా శారీరకంగా ఆమెకు చాలా కష్టమైంది. వికలాంగుల హక్కుల గురించి ఎవరూ మాట్లాడరు. మామూలు వారికంటేమాకే ఎక్కువ అవసరాలుంటాయి. మాలాంటివారికోసం ఉచితంగా కోర్టులో కేసులు వాదిస్తున్నానని సాయిపద్మ తెలిపారు. తనలాంటి వారికోసం ఏదైనాచేయాలనే తపనతో అమెరికా వెళ్లి అధ్యయనంచేశారు. పదేళ్లకిందట గ్లోబల్ ఎయిడ్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. హెచ్ఐవి,ఎయిడ్స్ బాధితులకు ఎయిడ్స్ సహాయం, వీల్‌చైర్స్ కాలిపర్స్ పంపిణీ చేపడుతున్నారు. గజపతినగరంలో వికలాంగులు, పేదలకోసం వసతిగృహం నడుపుతున్నారు.వికలాంగులు స్వయంగా నడిపేందుకు కార్లకు మోడిఫికేషన్ చేయించారు. ఇందుకోసం నిపుణిడికి పూణేలో శిక్షణ ఇప్పించారు. విశాఖపట్నంలో ఇపుడు వందమంది వికలాంగులు తమ కార్లను మోడిఫికేషన్ చేయించుకుని తామే స్వయంగా నడుపుకోగలుగుతున్నారంటే అదంతా సాయిపద్మ కృషే. పారా షూటింగ్ నేర్చుకున్నారు. దానిలో ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు కూడా అందుకున్నారు. తమ దగ్గరకు వచ్చే పేద, అనాథ పిల్లలకే హీల్‌ఇండియా నడుతున్న విద్యాలయానికి పంపుతున్నారు. అక్కడ కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందుతుంది. కలిపర్స్(కృత్రిమకాళ్లు) ఇండియాలో అవసరమైన వారికి అందుబాటులోకి తేవాలన్నది ఆమె ప్రయత్నం.

అమెరికాలోని డైనమిక్ బ్రేసింగ్ సొల్యూషన్స్‌తో గ్లోబల్ ఎయిడ్ సంస్థకు ఒప్పందం కుదిరింది. వారే ఇక్కడకు వచ్చి వాటిని తయారు చేసిస్తారు. దీంతో సగం ధరకే వాటిని పొందే వీలుంది. దీనితో చిన్నారుల్లో వైకల్య తీవ్రతను కొంతైనా తగ్గించవచ్చని ఆమె ఆశ. సాయపద్మ కృషికి ఎన్నో పురస్కారాలు ఎంతోమంది ప్రశంసలు లభిస్తున్నాయి. అమెరికాలోని జయంతీ ఫౌండేషన్ నుంచి వికలాంగులకు అందించే సేవలకు ఉత్తమ పురస్కారాన్ని పొంది తన కృషికి వన్నె తెచ్చారు.

## జనరల్ స్టోర్స్

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మీ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

## రియల్ ఎస్టేట్

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

## సెలూన్ షాప్

| | | | |
|---|---|---|---|
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 9440307123 |
| వెస్ట్రన్‌లుక్ | పెనుమాక | గోపి | 9908183377 |

## రెస్టారెంట్స్

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానిస్ | విజయవాడ | ------ | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మీ,గణపతి | 9948462515 |
| అతిధి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |

## జ్యూయలర్స్

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |

## షాప్స్

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| సి .ఓ వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| ఓ.కె.టైలర్స్ | తుళ్ళూరు | వెంకటేశ్వరరావు | |
| చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాల . ఖాజ | 9441275466 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |

## ట్రేడర్స్

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |

## ఎలక్ట్రికల్ వర్క్

| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |

## నల్లధనంపై కఠిన చర్యలకు సిద్ధం

**న్యూఢిల్లీ :** నరేంద్రమోదీ ప్రభుత్వం నల్లధనంపై కఠిన చర్యలు చేపట్టేందుకు వెల్లడి పథకం గడువు సెప్టెంబర్ 30తో పూర్తికాగానే కఠినమైన కారాచరణకు దిగనుంది. ఇప్పటికే సీబీడీటీ పన్ను ఎగవేతదారులకు సంబంధించిన సమాచారన్ని సేకరిస్తోంది. వీరిలో ప్రస్తుత పథకంలో వెల్లడించిన వారిని వదిలి మిగిలిన వారిపై చర్యలు చేపట్టనుంది. దీనిలో భాగంగా ఇప్పటికే జగిరిన లావాదేవీలపై వివరణ ఇవ్వాల్సిందిగా నోటీసులు జారీ చేసినట్లు సీనియర్ సీబీడీటీ అధికారి తెలియజేశారు. ఇలా నోటీసులు అందుకున్న వారి సంఖ్య దాదాపు ఏడులక్షలకు పైగా ఉంటుందని సమాచారం. వీరిలో వ్యక్తులు, సంస్థలు ఉన్నాయి. ఇక సెప్టెంబర్ 30 తర్వాత ఏ రకంగా కార్యాచరణ ఉంటుందనే దానిపై అధికారులు గోప్యత పాటిస్తున్నారు. మరో పక్క బినామీ చట్టం కూడా త్వరలో అమల్లోకి రానుండటంతో నల్లధనం నిల్వచేసే, తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం లభిస్తుంది. 2018 తర్వాత చాలా దేశాల్లో సమాచార మార్పిడి ఒప్పందాలు అమల్లోకి రానుండటంతో విదేశాల్లో కూడా నల్లధనం నిల్వచేయడం గగనంగా మారుతుంది. అ లోపు ప్రభుత్వం కూడా నగదు వినియోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు చర్యలు చేపట్టనుంది.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన సదస్సు

**రాజధాని, ప్రతినిధి - ఏలూరు :** జిల్లా పరిశ్రమల కేంద్రం, నాబ్కాన్ (యస్.ఎ.బి.సి.ఓ.యస్) వారి ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేది ఉదయం 10.00 గం॥ల నుండి సాయంత్రం 5 గంటల వరకు కలెక్టర్ కార్యాలయంలో నూతన సమావేశ మందిరములో సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమలు స్థాపించే వారికి ఋణలభ్యతకు గల అవకాశములపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశమునకు 49 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లీడ్ జిల్లా మేనేజరు, నాబార్డ్ అధికారులు పాల్గొన్నారు.

# ఇన్నోవేషన్ కేంద్రంగా ఏపీ

- అన్ని శాఖలు వినూత్నంగా ఆలోచించాలి
- విజ్ఞానం, ఆరోగ్యం, సంపద, సంతోషం అందరి సొంతం కావాలి
- ఆర్డీఓ, డీఎస్‌పీల సమావేశంలో సీఎం



**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** ఏపీని ఇన్నోవేషన్ కేంద్రంగా మలచాలని, అన్ని శాఖలు వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. మంగళవారం నిర్వహించిన రెవెన్యూ డివిజన్ అధికారులు, డీఎస్పీల రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన సుదీర్ఘ ఉపన్యాసం చేరువయ్యే మార్గాలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందించాలని ఆయన అధికారులను కోరారు. సంక్షేమ పథకాలు పూర్తి పారదర్శకతతో అమలు కావాలని, నియంత్రణకు సంబంధించిన పాలన మృదువుగా ఉండాలని, ప్రజల్లో, ఆధికారుల్లో విషయ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నెలకు 10 వేల కంటే తక్కువ సంపాదించే వారు రాష్ట్రంలో 20 శాతం మంది ఉన్నారని, వీరి ఆదాయాన్ని పెంచి, మెరుగైన జీవన ప్రమాణాలు అందించేలా విధంగా వినూత్న ఆలోచనలతో అధికారులు ముందుకు రావాలని అన్నారు. రాష్ట్రంలో ఖనిజ సంపద, కష్టపడి పనిచేసే వ్యక్తులకు కొదవలేదని చెప్పారు. వినూత్న పద్ధతుల నిర్వహణ కోసం గూగుల్ ఎంపిక చేసిన 20 మంది 13 మంది తెలుగువారే కావడం విశేషమన్నారు. రాష్ట్ర, జిల్లాలస్థాయి పాలనా యంత్రాంగంతో పాటు రెవెన్యూ డివిజన్ స్థాయిలో రెవెన్యూ, పోలీసు శాఖల మధ్య పటిష్టమైన సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రజాసాధికారత సర్వేను రాబోయే రోజుల్లో పూర్తి చేయాలని ఆధికార్లను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రమాదాల నివారణకు ఆర్డీఓ, డీఎస్పీ, ఆర్డీఓలతో కూడిన ఒక కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఉపముఖ్యమంత్రి, రెవెన్యూశాఖ మంత్రి కేఈ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలితాలు పేదలకు చేరవేయడంలో రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రంలో భూవివాదాలు ఉండ కూడదన్న సీఎం సూచనల మేరకు 75 లక్షల మంది రైతులకు 1బి ఫారాలను అందించినట్టు తెలిపారు. ప్రజాఫిర్యాదులపై ఆర్డీఓలు సత్వరమే స్పందించాలని కోరారు. ఉపముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ, పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ టక్కర్, డీజీపీ ఎన్. సాంబశివరావు, భూపరిపాలన ప్రధాన కమిషనర్ పునేటిలు ప్రసంగించారు. రాష్ట్రంలోని 51 రెవెన్యూ డివిజన్‌లకు చెందిన ఆర్‌డీఓలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

## కాపు...యువత ఎదగాలి

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతను అందిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యువత అన్నిరకాలుగా చేయూతను అందిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యువత అన్ని రంగల్లోను ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో కలసిన కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు పిళ్లా వెంకటేశ్వరరావు, 13 జిల్లాల నుండి వచ్చిన కాపు సంఘం నేతలతో ఆయన మాట్లాడారు. కృష్ణా, గోదావరి జిల్లాల్లో బలమైన ఆర్థిక శక్తులుగా ఎదగాల్సిన కాపు సామాజిక వర్గం ఎందుకు వెనుకబాటు తనానికి గురైందో శాస్త్రీయంగా అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. మంజునాధ కమిషనర్ ప్రస్తుతం ఆ విధుల్లోనే ఉందన్నారు. వెనుకబడిన తరగతులతో పాటే కాపు సామాజిక వర్గం కూడా తయకు పార్టీ ఆవిర్భావం నుండి అండగా ఉందన్నారు. మధ్యలో రెండు సార్లు దూరమైనప్పటికీ 2014 ఎన్నికల్లో మళ్లీ తమను ఆదరించిందన్నారు. తమ ప్రభుత్వంలో కాపు సామాజిక వర్గానికి చెందిన వారికే అధిక ప్రాధాన్యతను కల్పించామని, వీళ్లను ఐకాన్లుగా గుర్తించి కాపు యువత ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. తమ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, అందరూ సంయమనం పాటించి ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనివ్వాలని చంద్రబాబు నేతలకు సూచించారు. కాగా కాపు విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలను కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని పలువురు కాపు సంఘం నేతలు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాయపూడి పాఠశాల విద్యార్థినికి అవార్డు



**రాజధాని ప్రతినిధి రాయపూడి (తుళ్ళూరు) :** తుళ్ళూరు మండలం రాయపూడిలోని శ్రీకృష్ణదేవరాయలు జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల రాష్ట్ర స్థాయి సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డు సాధించింది. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఆలూరి యామిని ఇటీవల గుంటూరు జిల్లా గోళ్లమూడిపాడులో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డును సాధించింది. వెహికల్ మూమెంట్ త్రూ మేగ్నిటిక్ రిఫ్లెక్షన్ అనే అంశాన్ని ప్రదర్శించడంతో ఈ అవార్డు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు రాంబాబు చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ వడ్లమూడి పద్మలత యామినికి అవార్డు ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 25న సూర్యదేవర కాంస్య విగ్రహావిష్కరణ

**ఏర్పాట్లను పరిశీలించిన సీపీఐ జిల్లాకార్యదర్శి అక్కినేని వనజ**

**నందిగామ :** ఆదర్శ కమ్యునిష్టు అమరజీవి కామ్రేడ్ సూర్యదేవర నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతితో పాటు ఆయన కాంస్యవిగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 25 నందిగామ సీఆర్ భవనం వద్ద పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ తెలిపారు. నందిగామ సిఆర్ భవనం వద్ద సూర్యదేవర కాంస్యవిగ్రహ ఏర్పాటు ప్రదేశంతో పాటు అదేరోజు సాయంత్రం జరిగే బహిరంగ సభాస్థలి ఏర్పాట్లను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జరబన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావులతో కలసి ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విగ్రహావిష్కరణానంతర సభా కార్యక్రమాలు సిఆర్ భవనం ఎదుట ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోజు సాయంత్రం జరిగే ఆయా కార్యక్రమాలకు సంబంధించి పనులు చురుకుగా సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు సిపిఐ జాతీయ సమితి కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె. రామకృష్ణ, సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఈడ్పుగంటి నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సీ జల్లి విల్సన్, ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి జీ ఓబులేసు, పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు, మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాంరాజగోపాల్ (శ్రీరాం తాతయ్య) చ తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే ఎ.ఎస్.రామకృష్ణ, మాజీ మంత్రులు వసంత నాగేశ్వరరావు, నెట్టెంరఘురాం, సీపీఎం జిల్లా కార్యదర్శి డీవీ కృష్ణ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సామినేని ఉదయభాను. జకీయ పక్షాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రూ.3,000 పెన్షన్ ఇవ్వాలి

**బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ డిమండ్**

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణా కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి నెలకు రూ.3,000 పెన్షన్ ఇవ్వాలని , ప్రతి కార్మికునికి ఇఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి తదితరాలను డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం మండల బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జనరల్ బాడీ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశం ఎన్ సూర్యప్రకాశరావు అధ్యక్షతన గాంధీ బొమ్మ సెంటర్‌లో జరిగింది. ఈసందర్భంగా 50 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. 19 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా నడికుదిటి సూర్యప్రకాశరావు, అధ్యక్షులుగా చిర్రా కొండయ్య, ప్రధాన కార్యదర్శిగా దాసరి చెన్నయ్య, కోశాధికారిగా బొమ్మినేని హనుమంతురావు, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా పల్లా ఆంజనేయులు, వల్లెపు దుర్గారావు, బొగ్గు జయ, దేవరపల్లి దాస్, ఉపాధ్యక్షులుగా బీ శ్రీనివాసురావు, అంబటి వెంకటేశ్వరరావు, తాటిపర్తి తాతయ్య సహాయ కార్యదర్శులుగా ఎస్‌కె సుభానీ, పిడుగు అంకరాజు, ఎన్.గోపి, కే రామయ్య, ప్రచార కార్యదర్శిగా సీహెచ్ రాధాకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా జీ. రాజు, ఎస్‌కే గాలిఫీర్, ఎన్ రాంబుబులను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రధాన కార్యదర్శి దాసరి చెన్నయ్య తెలియజేశారు.

## విజయవాడ రిటైలర్స్‌తో "షాప్-ఎక్స్" ఒప్పందం

**రాజధాని ప్రతినిధి (విజయవాడ) :** ఐ కామర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో భాగస్వామి అయిన 'షాప్-ఎక్స్' సంస్థ విజయవాడ రిటైలర్స్‌తో ఒప్పందం చేసుకుని, అలాగే టైర్ -2, టైర్-3 నగరాల్లోని రిటైలర్స్‌తో కూడా ఒప్పందం చేసుకొని తమ వినియోగదారులకు ఆన్‌లైన్ షాపింగ్‌ను మరింత చేరువచేసిందని షాప్ -ఎక్స్ సీఇఓ అమిత్ శర్మ నేడొక ప్రకటనలో తెలిపారు. తమ ఆన్‌లైన్ వినియోగదారులు కొనుగోలు చేసిన ఉత్పత్తులను త్వరితగతిన అందించేందుకు ఈ రిటైలర్స్ ఒప్పందం ఎంతో సహయపడుతుందని వివరించారు. అంతే కాక ఆన్‌లైన్ లో బుక్‌చేసుకున్న ఉత్పత్తులను రిటైలర్ వద్ద అఫ్ లైన్‌లో చెల్లింపులు జరపవచ్చని పేర్కొన్నారు.ఈ ఒప్పందం వల్ల వినియోగదారులకు 10 రోజుల్లో రిటర్న్ పాలసీ, 100 శాతం రిఫండ్ అందుకోగలరని తెలిపారు. షాప్- ఎక్స్ ఇప్పటికే 18 వేల రిటైలర్స్ తో అనుబంధం కలిగి, వారితో ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు.

# మొక్కుబడిగా అపెక్స్

### పెదవి విరిచిన చలసాని శ్రీనివాస్



చలసాని శ్రీనివాస్

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించడానికి కేంద్ర జలసంఘం శాఖా మంత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అపెక్స్ కమిటీ సమావేశం వలన ఎటువంటి ప్రయోజనం కలుగకపోగా మొక్కుబడిగా నిర్వహించారని దీనివలన తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం అన్యాయం చేయాలని చూస్తుందని వీటిని అడ్డుకోవలసిన చంద్రబాబు నిర్లక్ష్యంగా ఉండటం వలన మనకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆంధ్రా మేధావుల వేదిక అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ తెలిపారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు జరిగిన అపెక్స్ కమిటీ వలన 3 విషయాల్లో మనకు తీవ్రంగా అన్యాయం జరిగిందని తెలిపారు. నాగార్జున, శ్రీశైలం, జూరాల ప్రాజెక్టుల్లో మనకు రావలసిన వాటాపై ఈ సమావేశం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న కృష్ణ, గోదావరిపై ప్రాజెక్టుల విషయంలో మనకు ఎటువంటి అభ్యంతరం లేదని అలాగే ఆంధ్రా చేపట్టిన పట్టిసీమకు కూడా తెలంగాణ అభ్యంతరం తెలపకపోవడం అభినందనీయమన్నారు. కానీ రెండు తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసి ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకకు లాభం చేకూర్చే విధంగా కేంద్రం వ్యవహరించడం శోచనీయమన్నారు. నాగార్జున కుడికాలువను సైతం తెలంగాణ అధికారుల పర్యవేక్షణలో ఉండటం వలన మనకు న్యాయబద్ధంగా రావలసిన నీళ్లను విడుదల చేయడంలేదని తెలిపారు. ఈ అపెక్స్ కమిటీలో తెలంగాణ చేపట్టిన వాటికి వద్దతు తులపడం శోచనీయమన్నారు. పైగా టెలీమీటర్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చునని చెప్పడం కేంద్రం కుట్ర దాగుందన్నారు. కేంద్ర జలసంఘంలో సలహాదారులుగా ఉన్న తెలంగాణకు చెందిన వి.శ్రీ రామ్‌ను తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. ఆయన కేంద్ర సలహాదారులుగా కాకుండా తెలంగాణకు సలహాదారులుగా వ్యవహరిస్తూ మనకు అన్యాయం చేస్తున్నారన్నారు. నాగార్జున ప్రాజెక్టును 75 శాతం మన నిధులతోనే చేపట్టి ప్రస్తుతం దానిని తెలంగాణకు అప్పగించడం అన్యాయమన్నారు. నేడు జరిగిన అపెక్స్ కమిటి సమావేశంలో ఇద్దరు చంద్రులు టీ, కాఫీలు త్రాగడం తప్పా ఎటువంటి ప్రయోజనం కలుగలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలపై తన వివక్షతను కొనసాగిస్తుందని ఇది భవిష్యత్‌లో మరింతగా ఇబ్బందులు సృష్టించే విధంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా రెండు రాష్ట్రాలు త్వరతో జరిగే రెండవ సమావేశంలో సరియైన నిర్ణయాలు తీసుకోవాలని లేకుంటే తాగునీటికి, రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. రెండు రాష్ట్రాల సమస్యలను ట్రిబ్యూనల్ పరిష్కరించాలని కేంద్రమంత్రి చెప్పడం శోచనీయమని ట్రిబ్యూనల్ తన తీర్పు చెప్పకుండా సుప్రీంకోర్టు స్టే విధించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్, ప్రొఫెసర్ శర్మ పాల్గొన్నారు.

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు సెప్టెంబర్ 25 - అక్టోబర్ 2

**మేషరాశి :** 07సం॥ నుండి 13 సం॥ వయస్సు వారికి వివాహాది శుభకార్యాలు నెరవేరుట అదృష్టం లాటరీ యోగంలాగ జీవనగమనం మహారాజు /రాణి యోగం ప్రతి విషయం ఆటంకములతో నెరవేరును. కుటుంబ సభ్యులను అభివృద్ధికే జీవితం కొన్ని సందర్భములలో తక్కువ స్థాయి నీచస్థాయి వారికి సేవచేసి దినదినాభివృద్ధి పొందాల్సి వస్తుంది. ఎన్ని వ్యతిరేకతలు ఉన్న భయం లేదు దైవభక్తి నెరవేరును.

**వృషభరాశి :** 13 సం॥ నుండి 20సం॥ వయస్సు వారికి ప్రతి విషయం నిదానంగా నెరవేరుట వృత్తి, వ్యాపారాదులందు మిశ్రమం అదృష్టం లాటరీ యోగం కుటుంబ బాధ్యతలు అభివృద్ధి ప్రతి ఒక్కరి గురించి ఆలోచనలు చేయుదురు. అంతర్గత: సమస్యలతో సతమతం అగును. భార్య/ భర్త లేదా స్త్రీ/ భార్యపై బాధ్యతలు జీవనపోరాటం ఎక్కువ ప్రతి ఒక్కరు సమర్ధించుకొనుట దైవభక్తి క్రియలు చేయును.

**మిధునరాశి :** 20 సం॥ నుండి 26 సం॥ వయస్సు వారికి భవిష్యత్‌ను ముందుగానే ఊహించి జీవనగమనం చేయుదురు. కావలసినంత వరకు ధనప్రాప్తి కలుగును. తండ్రి ఆస్థి ఆదాయాదులు అరోగ్యసమస్యలు ఉండవచ్చు. చేయుకర్త, కర్మ, క్రియలు వృత్తి వ్యాపారం ఉద్యోగములందు చిత్ర విచిత్ర సంఘటనలు జరుగును. ధైర్యంతో దినదినాభివృద్ధితో ముందుకు సాగుదురు.

**కర్కాటక రాశి :** 27సం॥ నుండి 32 సం॥ వయస్సు వారికి అన్ని రకములు సర్వసుఖములు అనుభవింతురు. మీ ఆజ్ఞతో ప్రతిది చెలామణి చేయుదురు. సంతానం, వ్యక్తి గతంలో ప్రేమ వివాహాది శుభకార్యాలు బంధుమిత్ర సపరివారం ఒకరకంగా ఈ రాశివారు ఉన్న చోట్ల ఒక ప్రతి విషయంలో ప్రేమాలయంగా జీవితాలు కన్పించుట అనేక టెంక్షన్స్‌లో ప్రేమ జీవిత గమనం.

**సింహరాశి :** 33సం॥ నుండి 39 సం॥ వయస్సు వారికి ప్రేమ వివాహాది శుభకార్యాలు జేష్ఠ సోదర,సోదరీమణులకు అందరకు జరుగుటకు అవకాశం వాటివల్ల లాభములు వృత్తి వ్యాపారం ఉద్యోగములందు దినదినాభివృద్ధి స్త్రీల వల్ల లాభములు కుండ మార్పిడి లాగ జీవితం గమనం అంతర్గిత: అప్త అవమాన భంగములు అరోగ్య భంగములు ఉండవచ్చు. అనేక టెంక్షన్స్ తో ప్రతి విషయం జరుగును.

**కన్యరాశి :** 40సం॥ నుండి 45 సం॥ రాల వయస్సువారికి తల్లి, తండ్రి,గృహ, సోదర,సోదరీమణులు బిందు, మిత్ర, దాయదులతో జీవనగమన పోరాటం బలహీనంలో బలం తెచ్చుకొని అనేక అనుభవాలతో ప్రతి సమస్యలను పూర్తి చేయుదురు. సంతానం విషయంలో కూడా వారి అభివృద్ధి జీవనగమనం గురించి కూడా ఆందోళన,ఆతురత, వ్యక్తం అగుట నవగ్రహశాంతి దైవభక్తితో శుభము.

**తులారాశి :** 46సం॥ నుండి 52 సం॥ రాల వయస్సు వారికి అంతా శుభము సర్వసుఖములు దినదినాభివృద్ధి సర్వ మంగళ స్వరూపమైన జీవితం కాని సంతాన విషయంలో ఆలోచనలు చేయుట తల్లి, తండ్రి, జేష్ఠ సోదరీ,సోదరీమణులు వారి ప్రవర్తన వల్ల కొంత చికాకులు కావలసినంత వరకు ధన ప్రాప్తి కలుగును. సన్యాసయోగంలో రాజు/రాణి యోగం సంతృప్తి భర్తకు మహారాజు ప్రవర్తనం దైవభక్తి క్రియలు.

**వృశ్చికరాశి :** 53 సం॥ నుండి 58 సం॥రాల వయస్సు వారికి ప్రేమ వివాహాది శుభకార్యాలు అనేక మానసికటెంక్షన్స్‌లో నెరవేరుట ఒక్కసారి తాత ముత్తాతలను గుర్తు చేసుకొనుట వృత్తి వ్యవహార వ్యాపార లావాదేవిలలో మిశ్రమ ఫలితాలుతో దినదినాభివృద్ధి లాభములు. స్త్రీలకు లాభము పురుషులకు మిశ్రమ ఫలితం అంతర్గిత: అన్ని సమస్యలతో జీవన గమన మన పయనం ఉంటుంది.

**ధనస్సురాశి :** 59 సం॥ నుండి 65 సం॥రాల వయస్సు వారికి వివాహాది శుభాకార్యాలు స్త్రీలు వల్ల లాభము దినదినాభివృద్ధి శుభకార్యాలు వల్ల లాభము అన్ని విధానాలుగా హ్యాపీ ఫీలింగ్ వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులందు లాభములు మిశ్రమ ఫలితాలు అంతర్గిత: సర్వ విషయాలలో ఆందోళన, ఆతురత టెంక్షన్స్‌తో జీవనగమనం ఎప్పటికపుడే పోయింది. దక్కింది అనుకుని జీవించటం.

**మకరరాశి :** 66 సం॥ నుండి 72 సం॥రాల వయస్సు వారికి ఆందోళన, ఆతురత, టెంక్షన్స్ మానసిక శారీరక బలహీనత వృత్తి, ఉద్యోగ వ్యాపారాదులు సర్వవిషయాలు బిందు, మిత్ర, సపరివారం అందరు నీచత్యం కన్పించుట పొందుట. జీవనగమనం అగమ్మ గోచరం స్త్రీ దేవతారాధన వల్ల కొంత అంతర్గిత: ఉపసమనం కావలసినంతవరకు జీవన గమనం కన్పించుట ఆర్ధిక లాభం నవగ్రహాలు నెత్తి మీద కూర్చొని శివతాండవం చేసి నట్లు పిచ్చపిచ్చగా ఉంటుంది.భారతదేశంలో దక్షణాది పరిస్థితి కుడా ఈ విధంగా ఉంటుంది. కంట్రోల్ నీచమనసుతత్వం నిర్ణయాలు మెండిమూర్ఖత్వం నిర్ణయాలు తీసుకొనుటకు అవకాశం ఆదిపత్యం పోరు పొరాటం ప్రపంచంలో కూడా ఉత్తరం దేశాలు దక్షిణ దేశాలను బలహీనం చేయాలన్న ఆలోచనలు చేయవచ్చును.

**కుంభరాశి :** 73 సం॥ నుండి 78సం॥రాల వయస్సు వారికి దినదినాభివృద్ది సర్వ విధానాలుగా సుఖ సంతోషాలు అందరువల్ల అన్ని విదానాలుగా హ్యాపీ లైఫ్ లక్సరీ మెయిన్‌టెన్స్‌కు ధనం ఖర్చులు చేయుదురు. అంతర్గిత: వాక్ దాటితో చలామణి చేయుదురు. కొద్దిపాటి చికాకులు ఉండవచ్చు. భార్య/భర్తలో ఒక్కరికి అప్త అవమాన భంగములు అరోగ్య సమస్యలు ఉండవచ్చును.

**మీనరాశి :** 0 నుండి 6సం॥ రాల వయస్సు వారికి దైవభక్తి క్రియలు భార్య/భర్తలకు ఒక్కరికి అనే మానసిక టెంక్షన్స్ ఉందుట చిత్ర విచిత్ర సంఘటనలు వృత్తి, వ్యాపార ఉద్యోగములందు ఉండును. కావలసినంత వరకు ధనప్రాప్తి అభించుట నీచ ఆర్ధిక పరిస్థితి ఉంటుంది. వచ్చింది. వెళ్లింది అన్నట్ల ఉంటుంది. బహిర్గత: అంతర్గిత: జీవనగమనం మిశ్రమ ఫలితాలు పొందుతారు.

## దొంగల ముఠా అరెస్టు

**540 గ్రా, బంగారం, 504 గ్రా, వెండి స్వాధీనం.**

**రాజధాని ప్రతినిధి - ఒంగోలు క్రైమ్ :** ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలలో మోటార్ సైకిల్‌పై తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ త్రివిక్రమ వర్మ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 16 పోలీస్ స్టేషన్ పరిధిలో 9 మందికిపైగా నిందితేలను గురువారం అరెస్టు చేసినట్లు తెలిపారు.సంతమాగులూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై, రాఘవరావుకు వచ్చిన సమాచారం మేరకు అద్దంకి ఇన్‌చార్జి సీఐ రాఘవేంద్రరావు, సంతమాగులూరు ఎస్సై, సిబ్బంది కలిసి సంతమాగులూరు గ్రామ శివారున కర్నూలు నుండి గుంటూరు పైపు వెళ్ళే హైవే వైపు బల్లికురవ బస్టాండ్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నర్సరావు పేట నుండి ముగ్గురు వ్యక్తులు మోటారు సైకిల్‌పై వస్తూ పోలీసులులను చూసి పారిపోతుండగా అనుమానం వచ్చి వారిని పట్టుకుని విచారించారు. చింతల సిసింద్రీ ఆలియాస్ సూర్య (20) తోలా వంశీకృష్ణ(21) కట్టా ప్రేమ్ కుమార్(20)లను అరెస్టు చేశారు.

## తెలంగాణ నీటిపారుదల శాఖలో ఎమర్జెన్సీ..

**మంత్రి హరీశ్‌రావు ఆదేశం**



**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో నీటిపారుదల శాఖలో ఇంజినీర్‌లు, అధికారులు, సిబ్బంది సెలవలను రద్దు చేస్తున్నట్టు ఆ శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. చెరువులకు గండ్లు పడకుండా చూడాలని, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయన ఆదేశించారు. చెరువుల పరిస్థితుల గురించి ఢిల్లీ నుంచి మంత్రి అధికారులతో సమీక్షించారు. వాట్సప్ ద్వారా భారీ, మధ్యతరహా, చిన్నతరహా నీటి పారుదల అధికారులతో పలు సూచనలు చేశారు. నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురిసినందువల్ల చెరువులకు గండ్లు పడే అవకాశం ఉందని తెలిసి ఆ జిల్లాల సీఈ లను ఆయన అప్రమత్తం చేశారు. ఇంజినీర్‌లంతా తమ కేంద్రాల్లోనే ఉండాలని, వర్షపాతం వివరాలను ప్రతి గంటకు తెలుసుకోవాలని ఆదేశించారు.

# ఆరోగ్యం

# మీ పిల్లలకు ఏది పెట్టాలి?



డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

ఎదిగే వయసులో ఉన్న పిల్లలకు ఇప్పట్నుండీ ఈ పచ్చికూరలు, మొలకలు ఎందుకు? ఈ వయసులో నోరు కట్టుకుని బ్రతికి, ముసలివారమయ్యాక అన్నీ తింటారా ఏమిటి, ఏ వయసులో తినాల్సినవి ఆ వయసులో తినడం మంచిది. ఇలా రకరాలుగా తల్లిదండ్రులు ఆలోచిస్తూ ఉంటారు. ఇలా ఎవరన్నా ఆలోచిస్తే తప్పు. పిల్లలకు ఏది మంచో, ఏది చెడో తెలియదు. పెద్దవారిగా మనకే తెలియాలి. పిల్లలకు జబ్బులొస్తున్నాయంటే ఆ తప్పు పెద్దలదే, ఈ రోజులలో పిల్లలకు కంటిచూపు పోతోంది, పళ్ళు పుచ్చుతున్నాయి, 20 సంవత్సరాలన్నా రాకుండా జుట్టు తెల్లబడుతోంది, చీకటి మాటికి జ్వరాలు, రొపులు వస్తున్నాయి. ఈ రోజులలో మన పిల్లలకు ఇన్ని కరాలుగా ఇబ్బందులు వస్తున్నాయంటే కేవలం పోషకాహారలోపం. టీవీలు చూసి బలం అనుకుని, ఎంతో డబ్బు తగలేసి ఏవేవో పెడుతున్నారు. మన పిల్లల బ్రతుకు మనమే నాశనం చేస్తున్నాము. మన కంటి మందే మన కంటే ఎక్కువ జబ్బులతో పిల్లలు బాధపడే రోజులొచ్చాయి. పిల్లల ఆరోగ్యాన్ని బట్టే వాళ్ళ భవిష్యత్తు, దేశ భవిష్యత్తు ఆధారపడి వుంది. కాబట్టి ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు ఇప్పటి నుండే రోగంరాని అమృతాహారాన్ని ఎక్కువ శాతంలో ప్రతిరోజు అందించండి. వారు దానిని తినేట్లు నచ్చ చెప్పండి. ప్రతి రోజూ ఉదయం పచ్చికూర రసాన్ని (కార్యెట్ ఎక్కువగా వేసి) ఒక గ్లాసుడు ఇవ్వండి. దాని వల్ల కంటి చూపు పోదు. టిఫిన్ క్రింద ఇతర టిఫిన్స్ పెట్టకుండా మొలకెత్తిన విత్తనాలు, నానబెట్టిన వేరుశనగ పప్పులు, 10 ఖర్జూరం పండ్లు, పచ్చి కొబ్బరి పెట్టండి. ఒకవేళ కొబ్బరి తినలేకపోతే, దానికి కొన్ని నీళ్ళు పోసి గ్రైండర్‌లో చేసి, దానిని వడకట్టి ఒక కప్పుడు పాలను తేనెతో కలిపి ఇవ్వండి. కొబ్బరి పాలు మామూలు పాలకంటే చాలా శ్రేష్ఠం. ఈ టిఫిన్ మీ పిల్లలకు పెడితే ఎంతో బలం, ఎదుగుదల, ఆరోగ్యం అన్నీ వస్తాయి. కండపుష్టి పెరుగుతుంది. సాయంకాలం స్కూల్ నుండి వచ్చాక టీవీలలో చెప్పినట్లు పెట్టక, పండ్లు లేకపోతే ఒక గ్లాసుడు పండ్లరసం ఇవ్వండి. ఆదివారం రోజున వాలుక కోరినవి పెట్టండి. సోమవారం నుండి శనివారం వరకు మాత్రం కోరేవి, ఆరోగ్యాన్నిచ్చేవి మాత్రమే పెట్టండి.

### సహజాహారం వల్ల లాభాలు

లేచిన దగ్గర్నుండీ పడుకునే వరకు అందరూ ప్రతిదీ ఉడికినదే తిని నలుకను సుఖపెట్టి, శరీరాన్ని మాత్రం ఇబ్బంది పెడుతున్నారు. మనందరం ఇక బాగుపడదా మనుకుంటున్నాము కాబట్టి రోజులో కనీసం 50,60శాతం రోగం రాని ఆహారాన్ని తప్పనిసరిగా తిందాం. ఇలా తిన్నందువల్ల మనం అందుకోబోయే ప్రయోజనాలు ఇలా ఉన్నాయి.

- రక్తం ఎప్పుడు తగ్గదు. తగ్గిన వారికి 15,20 రోజులలోనే బాగా కొత్త రక్తం పడుతుంది.
- నోటిసూత పూర్తిగా పోతుంది.
- ఎముకలు గట్టి పడుతాయి. (కాల్షయం మాత్రలు వాడనవసరం లేదు.
- కీళ్ళు అరిగిన వారికి, జిగురు తగ్గిన వారికి ఆ జిగురు తయ్యారయ్యి, కిర్రు, కిర్రు చప్పుళ్ళు తగ్గి, అరుగుదల కొంత సవరించడబుతుంది.
- స్త్రీలకు హోర్మోనులలోపం పోయి బహిస్టులు సరిగా వస్తాయి.
- అండోత్పత్తిని, వీర్య కనాల అభివృద్ధిని పెంచుతుంది.
- కండరాలు బలంగా తయారయ్యి ఎక్కువ సేపు (15,18గం॥ల పాటు) పనిచేసినా అలసట ఉండదు.
- పిక్కల నొప్పులు, కాళ్ళు కొంగర్లు పోవడం తుగుతంది.
- జుట్టు ఉవడం తగ్గి, కొత్త జుట్టు వస్తుంది.
- కంటి చూపు పెరుగుతుంది.
- రోగ నిరోధక శక్తి ఊహించనంతగా పెరుగుతుంది.
- బరువున్న వారికి బరువును తగ్గిస్తూ బలాన్ని పెంచి ఆరోగ్యాన్నిస్తుంది.
- శరీరంలో పోషకాహారలోపం పూర్తిగా నివారిస్తుంది. పైగా బీ-కాంప్లెక్స్ గొట్టాలు, ఐరన్ మాత్రలు వాడనవసరం లేదు.
- సహజాహారాన్ని 50,60 శాతం తినేసరికి, చెడ్డ ఆహారాన్ని తినాలనే వాంఛలు బాగా తగ్గి పోతాయి. సహజాహారం తినడం రోగం రాకుండా శరీరానికి మనమే భీమా చేసుకోవడం అనవచ్చు.

### ఇలా తిందామా?

మనం ఇన్నాళ్ళూ మన శరీరానికి రోగాలను కలిగించే ఆహారంతో నింపాము కాబట్టి రోగాలు వచ్చాయి. ఇకనుండీ మనం పూర్తిగా మారిపోయాం కాబట్టి, రోగం రాని ఆహారాన్ని తిని శరీరానికి రోగం రాకుండా చేసుకుందాము. ఇది మన శరీరము. మనం జీవించినంతకాలం మనమే భాద్యులం. భాద్యతగా ఆహారాన్ని ప్రతి రోజూ తిందాము. రోజులో ఎంత వరకూ సహజంగా తినగలిగారో పరిశీలించుకోండి. కనీసం 50 శాతం పైన తింటేనే పాస్‌మార్కులొస్తాయి. నిదానంగా కొన్ని రోజులలో సాయంకాలం పూర్తిగా ఉడికిన భోజనం మాని పెందలకడనే పొట్టనిండా పండ్లను తిని సరిపెట్టుకోండి. ఇలా తింటే మీకు 75 మార్కులొచ్చినట్లు. కొన్ని రోజులు గడిచాకా వారానికొక రోజన్నా రోజంతా రోగంరాని ఆహారం తినండి. ఆ ఒక్క రోజు 100% శాతం మార్కులు వచ్చినట్లు. సమజాహారాన్ని బాగా తినడానికి అలవాటు పడితే, అప్పుడు మధ్యాహ్నం కూడా ఉడికిన ఆహారం మాని కొబ్బరికాయ, అరటిపండ్లను తిని ఉండవచ్చు. మనం ఎంత సహజత్వానికి దగ్గరగా ఉంటామో అప్పుడే ఆరోగ్యం కూడా అంత సహజంగా లభిస్తుంది. పూర్తిగా సహజాహారం తింటే జీవితంలో రోగం రాని స్థితి లభిస్తుంది. రోగాలు రాకూడదంటే రోగం రాని ఆహారాన్నే తినాలి. అందరం అలా తినే ప్రయత్నం చేద్దాం. ఆరోగ్యంగా జీవిద్దాం. రోగాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం.

## వేగం పుంజుకున్న సచివాలయ నిర్మాణ పనులు..



తాత్కాలిక సచివాలయం వద్ద ఫొటోలు తీసుకుంటున్న సందర్శకులు



మల్కాపురం నుంచి సచివాలయం వరకు పూర్తియిన రోడ్డు నిర్మాణం

**రాజధాని ప్రతినిధి -వెలగపూడి :** వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో జరుగుతున్న నిర్మాణ పనుల్లో వేగం పెంచారు. వచ్చే నెల 3వ తేదీ నాటికి హైదరాబాద్ నుంచి సచివాలయంను ఇక్కడకు తరలించనున్నారు. ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సత్య ప్రకాష్ టక్కర్ ఆదేశాలు జారీ చేయడంతో తరలింపు ప్రక్రియ ఊపందుకుంది. మరో వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తను నిర్వహిస్తున్న శాఖలను దసరా పండుగ నుంచి తాత్కాలిక సచివాలయంలో ఏర్పాటు చేయడంతో పాటు పూర్తిస్థాయి పాలనకు శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు. తరచూ తాత్కాలిక సచివాలయంలో నిర్మాణ పనులను ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాత్కాలిక సచివాలయంలో పనులు వేగ వంతం అయ్యాయి. ముఖ్యమంత్రి కార్యాలయంలోని మొదటి బ్లాక్‌లో పనులను ఆధునీకరిస్తున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. అయినప్పటికీ మంత్రులకు కేటాయించిన భవనాలలో మరి కొన్ని పనులు చేపట్టాల్సి ఉండడంతో అధికారులు అదిశగా అడుగులేస్తున్నారు. ఇంకో వైపు అంతర్గత రహదారుల నిర్మాణం, విద్యుద్దీకరణ పనులు, ప్రహరీల నిర్మాణం, మంచి నీటి సరఫరాకు పైపు లైన్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పార్కింగ్ ప్రదేశాలను ఎంపిక చేసి పనులు నిర్వర్తిస్తున్నారు. వీఐపీల కోసం పార్కింగ్1, ఇతరులకు, బస్సులు నిలుపు దలకు పార్కింగ్2 నిర్మాణ పనులు చేపట్టారు. తాత్కాలిక సచివాలయముకు దారి తీసే మల్కాపురం-ఐనవోలు రహదారిని తారురోడ్డుగా అభివృద్ధి చేశారు. శాసనసభ, శాసనమండలి కార్యాలయం పనులు సైతం చురుగ్గా సాగుతున్నాయి. వర్షాల కారణంగా పనులకు కొంత ఇబ్బంది కలుగుతున్నప్పటికి నిర్దేశిక గడువు సమీపిస్తుండడంతో అధికారులు లక్ష్య సాదన దిశగా ముందుకు వెళుతున్నారు. ప్రభుత్వ శాఖలు 19 ఉండగా ఇప్పటికే 17శాఖలు తాత్కాలిక సచివాలయంలో కొలువుతీరాయి. పూర్తిస్థాయి పాలనకు ఇంకొద్ది పాటి పనులు మిగిలి ఉండడంతో కొంత జాప్యం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పరిటాల సునీత ఇటివల చెప్పడం గమనార్హం. దసరా నాటికి సాధ్యమైనంత మేరకు పనులు పూర్తి చేసి పాలనను వెలగపూడి నుంచి ప్రారంభించాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. ఇందుకు అనుగుణంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ చెప్పారు.

### దసరా నాటికి పూర్తిచేయాలనేది లక్ష్యం

**తగ్గని సందర్శకుల తాకిడి**

తాత్కాలిక సచివాలయంకు వచ్చే సందర్శకుల తాకిడి నానాటికీ పెరుగుతోంది. ప్రభుత్వం అమరావతిలో ప్రపంచస్థాయి రాజధానిని నిర్మిస్తున్నట్లు ప్రకటించడంతో రాజధాని ప్రాంతానికి రాష్ట్ర నలుమూలల నుంచి తరలివస్తున్నారు. ఉద్దండ్రాయుని పాలెంలో రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశంను చూడడంతో పాటు వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంకు వస్తున్నారు. సచివాలయం అంతటా కలియ తిరుగుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు,శాసనసభ, శాసనమండలి కార్యాలయ భవనాలను ఫొటోలు తీసుకుంటున్నారు.

## జ్వరాలపై అలసత్వం వహిస్తే కఠినచర్యలు

**మంత్రి పీతల సుజాత**



పారిశుద్ధ్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి పీతల సుజాత

**రాజధాని ప్రతినిధి- జంగారెడ్డిగూడెం :** గ్రామీణ ప్రాంతాల్లో, ఏజెన్సీ మారుమూల గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ, సీజనల్ జ్వరాలు ప్రబలకుండా ఉండేందుకు వైద్యాధికారులు, సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర గనులు, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి పీతల సుజాత అన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులు మరియు జ్వరాల నివారణపై అవగాహన సదస్సులో మంత్రి సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే తక్షణమే డాక్టర్లు వైద్యం చేయాలని, అలసత్వం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంటువ్యాధులు రాకుండా చూడాలని తెలిపారని, అందుచేత అత్యవసర సమావేశం నిర్వహించినట్ల మంత్రి తెలిపారు. పి.హెచ్.సి. పరిధిలో గ్రామాల్లో ప్రతీ ఇంటికీ వెళ్లి త్రాగునీరు సరిగ్గా ఉందీ లేనిదీ చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మొబైల్ మలేరియా,డెంగ్యూ క్లినిక్ ప్రారంభించి, ఒక మెడిక్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జంగారెడ్డి గూడెం ఏరియా ఆసుపత్రికి ఒక గైనకాలజిస్ట్ ను నియమించినట్లు మంత్రి తెలిపారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి తెలిపారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.డి. భాస్కరరావు, ఏరియా ఆసుపత్రి సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించట్లేదని, విధులు సక్రమంగా నిర్వహించకపోతే వాలెంటరీ రిటైర్మెంట్ తీసుకోండని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసారు. జిల్లాలో మురుగునీరు లేకుండా చేయాలని అన్నారు. మందులు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. బ్లడ్ క్యాంపులు ఏర్పాటుచేసి, బ్లడ్ బ్యాంక్ జంగారెడ్డిగూడెంలోనే ఏర్పాటు చేసి బ్లడ్‌ను అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరతలేకుండా ఉండేందుకు కృషి చేస్తామన్నారు. పరిసరాలు పరిశ్రుభ్రంగా ఉండాలని, కాచిచల్లార్చిననీరు మాత్రమే త్రాగాలని, పరిశుభ్రమైన ఆహారం తినాలని ఆమే తెలిపారు. జంగారెడ్డిగూడెంలో యన్ఆర్‌జి సెంటరును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామంలో శానిటేషన్ మెరుగ్గా ఉండాలన్నారు. ఏజెన్సీ మారుమూల గ్రామాల్లో మలేరియా, సీజనల్ జ్వరాలు ప్రబలకుండా ఉండేందుకు గాను దోమలమందు మలాథియన్ స్ప్రేయింగ్ చేయాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. ఈకార్యక్రమంలో డియంహెచ్ఓ డా.కె.కోటేశ్వరి, ఐటిడిఏ పిఓ షాన్‌మోహన్, జంగారెడ్డి గూడెం ఆర్‌డిఓ యస్. రామచంద్రరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జల్లి కృష్ణారెడ్డి, మెడికల్ సూపరింటెండెట్ డా. ఓ. భాస్కరరావు, డిసిహెచ్‌యస్ డా. శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగావకాశాలు

## 315 అప్రెంటీస్ ట్రైనీ పోస్టులు

ముంబైలోని నేవల్ డాక్‌యార్డ్ వివిధ విభాగాల్లో అప్రెంటీస్‌షిప్ శిక్షణ కోసం పురుషులు, మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. సంవత్సరం శిక్షణ ఉన్న ట్రేడ్స్....

**ఖాళీలు... అర్హత**

**మెషినిస్ట్ :** 15.
**అర్హత :** మెషినిస్ట్ ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.
**ఇన్‌స్ట్రుమెంటేషన్ మెకానిక్ :** 10
**అర్హత :** ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.
**ఫిట్టర్ :** 40.
**అర్హత :** ఫిట్టర్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.
**మెకానిక్ మెషీన్ టూల్ మెయింటినెన్స్ :**10
**అర్హత :** రిఫ్రిజిరేటర్ అండ్ ఏసీ మెకానిక్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**రిఫ్రిజిరేటర్ అండ్ ఎయిర్ కండీషనింగ్ మెకానిక్ :** 10
**అర్హత :** రిఫ్రిజిరేటర్ అండ్ ఏసీ మెకానిక్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**ఎలక్ట్రోప్లేటర్ :** 10
**అర్హత :** ఎలక్ట్రోప్లేయర్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**వెల్డర్ (గ్యాస్ అండ్ ఎలక్ట్రీషియన్) :** 15
**అర్హత :** వెల్డర్ గ్యాస్ అండ్ ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**టైలర్ :** 15.
**అర్హత :** కటింగ్ అండ్ టైలరింగ్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**పాట్నర్ మేకర్ :** 10
**అర్హత :** పాట్నర్ మేకర్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.

**రెండున్నర సంవత్సరాల శిక్షణ ఉన్న ట్రేడ్‌లు...అర్హత**

**మెకానిక్ (డీజిల్ ) :**25
**అర్హత :** మెకానికల్ (డీజిల్) ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**ఫౌండ్రీ మెయిన్ :** 5
**అర్హత :** ఫౌండ్రీ మెయిన్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత
**మెకానిక్ రేడియో అండ్ రాడార్ (ఎయిర్‌క్రాఫ్ట్) :**15
**అర్హత :** మెకానిక్ (రేడియో అండ్ టీవీ) లేదా ఎలక్ట్రానిక్ మెకానిక్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**పవర్ ఎలక్ట్రీషియన్ :**15
**అర్హత :** ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**షిప్‌రైట్ స్టీల్ :**15
**అర్హత :** ఫిట్టర్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**పైప్ ఫిట్టర్ :**15
**అర్హత :** ప్లంబర్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత
**రిగ్గర్ (హెవీ ఇండస్ట్రీస్) :**10
**అర్హత :** కార్పెంటర్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత
**షీట్ మెటల్ వర్కర్ :**10
**అర్హత :** షిట్ మెటల్ వర్కర్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.
**క్రేన్ ఆపరేటర్ (ఓవర్‌హెడ్ ఎస్‌ఐ) :**10 .
**అర్హత :** మెకానిక్ మోటార్ వెహికల్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత
**షిప్‌రైట్‌వుడ్ :**15
**అర్హత :** కార్పెంటర్ ట్రేడ్‌తో ఐటీఐ ఉత్తీర్ణత.

**నిర్దేశిత మార్కులు :** అన్ని విభాగాలకు 50 శాతం మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణతతోపాటు 65 వాతం మార్కులతో సంబంధింత ఐటీఐ ట్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించాలి.

**వయస్సు :** 1996 ఏప్రిల్ 1-2003 మార్చి 31 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ/ ఎస్టీలకు ఐదు సంవత్సరాలు సడలింపు ఉంటుంది.

**శారీరక ప్రమాణాలు :** కనీసం 150 సెంటీమీటర్ల ఎత్తు, 45 కిలోల బరువు ఉండాలి.

**ఎంపిక విధానం :** ముందుగా పదో తరగతి, ఐటీఐ మార్కుల ఆధారంగా జాబితా రూపొందిస్తారు. వీరికి డిసెంబర్ చివరివారంలో ముంబైలో రాత పరీక్ష ఉంటుంది. ఇందులో అర్హత సాధించినవారిని 2017 ఫిబ్రవరిలో జరిగే ఇంటర్వ్యూ, వైద్యపరీక్షలకు పిలుస్తారు.

**అప్రెంటీస్‌షిప్ శిక్షణ :**2017 ఏప్రిల్ 3

**దరఖాస్తు విధానం :** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును 'పీవో బాక్స్ నెంబర్-10035 జీసీవో, ముంబై -400001' కి అక్టోబర్ 14 లోపు సాధారణ పోస్టు చేయాలి. స్పీడ్ పోస్టులో పంపిన దరఖాస్తులను స్వీకరించరు.

**దరఖాస్తులకు చివరితేదీ :** అక్టోబర్ 14

వెబ్‌సైట్ : http :// www.davp.nic.in

# లక్షమంది యువతకు ఉపాధి

**మంత్రి రావెల**



విద్యార్థులకు పతకాలను అందజేస్తున్న రావెల కిషోర్ బాబు



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి రావెల కిషోర్ బాబు

**రాజధాని, ప్రతినిధి - అమరావతి :** రాష్ట్రంలో లక్షమంది యువతీయువకులకు ఉపాధి కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి శ్రీ రావెల కిషోర్ బాబు తెలిపారు. వెలగపూడిలోని సచివాలయంలో నైపుణాభివృద్ధిపై (స్కిల్ డెవలప్‌మెంట్) సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోతున్న ఈ తరుణంలో ప్రైవేటు ఉద్యోగాలు పొందేందుకు యువతకు నైపుణ్యాభివృద్ధి అనుకున్న స్థాయిలో లేకపోవటం వలన వాటిని పొందుకోలేక పోతున్నారని దీన్ని అధికమించేందుకు ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా, యస్సీ కార్పోరేషన్ ట్రైకార్‌ల ద్వారా నైపుణ్యాభివృద్ధికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు కృషిచేస్తున్నామని మంత్రి తెలిపారు.

దీనిలో భాగంగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత ఎక్కువగా పేదరికం నుండి వస్తారు. కనుక నైపుణ్యాభివృద్ధిలో అంతరం ఎక్కువగా ఉంటుందని, దాన్ని తగ్గించి పూర్తిస్థాయిలో నైపుణ్యాభివృద్ధిని, సాంకేతిక పరిజ్ఞానం శిక్షణ ద్వారా అందిస్తామని మంత్రి తెలిపారు. శిక్షణ అందించటమే కాకుండా వారికి ఉపాధి కల్పించేలా పలు ప్రతిష్టాత్మక కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దీన్ని మరింత సంమర్థవంతంగా నిర్వహించేందుకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణనిస్తూ ఉపాధి కల్పిస్తున్న సంస్థ నుంచి సలహాలు, సూచనలు తీసుకునేందుకు సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.

ఇందులో ఐసీఐసీఐ ఆకాడమీ ఆఫ్ స్కిల్, స్పైసీ టెక్నాలజీస్, ఎన్ఐసీ, యమ్‌యమ్ఆర్, ట్రెడ్జ్ ఇన్‌ఫర్‌మేషన్ ప్రై.లి. నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సొసైటీ, సత్యం స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రై.లి., శ్రీమంత్రా టెక్నాలజీ లాంటి సంస్థలు పాల్గొని వారి చేస్తున్న కార్యక్రమాల వివరాలు డెమో ద్వారా వివరించటంతో యమ్‌యమ్ఆర్, ఐసిఐసి అకాడమీ ఆఫ్ స్కిల్స్ సంస్థల కార్యాకలాపాలు నచ్చటంతో వారితో అవగాహన కుదుర్చుకునేందుకు సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చారు.

అంతేగాకుండా నైపేణ్యాభివృద్ధి సంస్థ, ఎస్సీ,కార్పోరేషన్ వారు ఒకరికొకరు సహకారం అందజేసుకుంటూ నైపుణ్యాభివృద్ధి అందించి ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు లక్షమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని మంత్రి కోరారు. ముఖ్యంగా మార్కెట్‌లో డిమాండ్ వున్న ఉద్యోగాలకు శిక్షణనివ్వాలని 16 కోర్సులను ఎంపిక చేశామని అందులో ఆటోమోబైల్స్, తయారీ రంగం ,నిర్మాణ రంగం, బ్యూటీపార్లర్ నిర్వహణ రంగం , ఆరోగ్య రంగం , సెక్యూరిటీ , టెలికాం ,హస్పటాలిటీ , ఎలక్ట్రీషియన్ , రవాణా రంగం , పర్యాటక రంగం , ప్లంబింగ్ లాంటివి ఉన్నాయని మంత్రి తెలిపారు. కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యస్సీ, యస్టీ నిరుద్యోగ యువత దీన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని మంత్రి కోరారు. అంతకు ముందు ఎవరెస్ట శిఖరాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి అధిరోహించిన గిరిజన యువకుడు భద్రయ్యక మంత్రి అభినందిస్తూ గిరిజన గురుకుల పాఠశాలల్లో స్పోర్ట్స్ కన్సల్టెంట్‌గా ఉద్యోగం కల్పించి ఆ ఉద్యోగ నియామక పత్రాన్ని మంత్రి అందజేశారు. భవిష్యత్తుల భద్రయ్య పర్వతారోహణ చేస్తే అందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థికంగా ప్రోత్సహిస్తామని మంత్రి అన్నారు.

అంతేగాక ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదువుతున్న బాలికలు 23 మంది తమిళనాడులోని కోయంబత్తూర్‌లో ఈ నెలలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటీ పోటీలలో పాల్గొని ఆరు గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్, రెండు బ్రాంజ్‌మెండల్స్ సాధించగా వారికి ప్రసంశా పత్రం, రూ.3000 నగదు అందజేసి సత్కరించి అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ముఖ్యకార్యదర్శి శ్రీ రావత్, ఎస్సీ కార్పోరేషన్ యండి విజయ్ కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ సిఈవో శ్రీ సుబ్బారావు, సాంఘిక సంక్షేమ శాఖ కమీషనర్ రామారావు, పలువురు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చే సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజధానిలో నడక యాతన

**8 గ్రామాలకు బస్సుల్లేవ్**



కాలి నడకన వెళుతున్న లింగాయపాలెం గ్రామస్తులు

**రాజధాని ప్రతినిధి (తుళ్ళూరు) :** ప్రపంచస్థాయి రాజధానిని నిర్మిస్తామని చెబుతున్న ప్రభుత్వం ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్న విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. తుళ్ళూరు మండలంలో మొత్తం 21 గ్రామాలుండగా ఇప్పటికీ 8గ్రామాలకు బస్సుసౌకర్యం లేకపోవడం చర్చనీయాంశమైంది.

నవ్యాంధ్రప్రదేశ్ నూతనరాజధాని అమరావతి నగర ప్రజలకు ప్రయాణ కష్టాలు తప్పటం లేదు. రాజధాని ప్రతిపాదిత గ్రామాలైన తుళ్ళూరు మండలంలో 8 గ్రామాలకు పల్లెవెలుగు బస్సులు లేవు. ప్రపంచస్థాయి రాజధాని ఇక్కడ ఆవిష్కృతం కాబోతున్నా, ఆయా గ్రామాల ప్రజలకు నడక తప్పడంలేదు. రెండు కిలోమీటర్ల దూరం లోపల ఉన్న గ్రామాలకు రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యంలేదు. ఇటీవల గుంటూరు రీజియన్ ఆర్టీసీ మేనేజరు జ్ఞానంగారి శ్రీహరి తుళ్ళూరు మండలం పర్యటనకు వచ్చినప్పుడు అన్ని గ్రామాలకు బస్సుసౌకర్యం కల్పిస్తామని చెప్పారు. నాలుగైదు గ్రామాలకు బస్సులు నడిపి ఆదాయం రావడంలేదనే నెపంతో రద్దుచేశారు. ప్రస్తుతం శాఖమూరు, ఐనవోలు, వెంకటపాలెం, లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, అబ్బరాజుపాలెం, తాళ్ళాయపాలెం, నేలపాడు గ్రామాలకు బస్సులను ఎక్కే వీలులేకుండా పోయింది. నూతన రాజధాని గ్రామాల్లో ఇలాంటి సమస్య ఉందా అని ఈప్రాంతాన్ని సందర్శించేందుకు వచ్చే ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆదాయాన్ని పక్కనపెట్టి కనీసం ప్రజల సౌకర్యార్థం బస్సులు నడిపి కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## 'చరితార్థులు' ఆల్బమ్ ఉచిత యాప్



**రాజధాని, ప్రతినిధి - గుంటూరు :** తాడేపల్లి మండలం ఉండవల్లి సెంటర్‌కు చెందిన చరిత్రకారుడు, బహుగ్రంథ రచయిత, శ్రీ సయ్యద్ నశీర్ అహమ్మద్ 2014లో రూపొందించిన 155 మంది ముస్లిం స్వాతంత్ర్యసమరయోధుల వినూత్న ఆల్బమ్ 'చరితార్థులు' కంప్యూటర్ సాంకేతిక సొబగలను అన్వయించుకుంటూ 'యాప్' రూపంలో ఉచితంగా ప్రజలకు అందుబాటులో వచ్చింది. ప్రముఖ సాఫ్ట్‌వేర్ నిపుణులు శ్రీ సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా (హైదరాబాద్), ఆయన సహచరులు శ్రీ అమానుల్లా ఖాన్‌ల బృందం నశీర్ సహకారంతో " ముస్లిం ఫ్రీడం ఫైటర్స్ పేరుతో ఉచిత 'యాప్' రూపొందించారు. ఈ యాప్‌లో ఆల్బమ్‌లోని 155 మంది ముస్లిం స్వాతంత్ర్య సమయోధుల చిత్రాలు, వివరాలు ఉండటం మాత్రమే కాకుండా యవతను, విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ప్రత్యేక 'పరీక్ష'ను కూడా స్వయంగా నిర్వహించగల ఏర్పాటు ఉంది. ఒక్కొక్కస్వాతంత్ర్య సమయోధునికి సంబంధించి ఐదు ప్రశ్నలు ప్రకటించి, ప్రతి ఒక్క ప్రశ్నకు నాలుగు బహుళ సమాధానాలు పొందుపర్చారు. అంతర్జాతీలంలో అత్యంత తక్కువ స్థలాన్ని మాత్రమే తీసుకోగల ఈ యాప్‌ను 'గూగుల్ ప్లేస్టోర్' నుండి " ముస్లిం ఫ్రీడం ఫైటర్స్" పేరుతో 'యాండ్రాయిడ్' మొబైల్ లోనికి సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని తమ మొబైల్ ఫోన్ నంబర్‌ను ఎంటర్ చేసి తమ 'పాస్‌వర్డ్' నిర్ణయించుకుని రిజిస్టర్ చేసుకున్న వెంటనే యాప్ పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుంది. ఈ ఉచిత యాప్‌ను విద్యార్థులు, యువకులు ఆసక్తిగల చరిత్ర విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి.

## వ్యాధుల వ్యాప్తిపై విస్తృతప్రచారం

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్**



**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** డెంగ్యూ , మలేరియా వ్యాధులపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించేలా ప్రచారం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా॥ కామినేని శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఐజియమ్ స్టేడియంలో రాష్ట్రస్థాయి అర్బన్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి అవగాహన, ప్రచార వాహనాలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ , రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో 242 వాహనాలు అవగాహన కల్పించే దిశగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తాయన్నారు. ప్రతి లక్షమంది జనాభాకు అవగాహన కోసం ఒక వాహనం తిరిగేలా కార్యాచరణ , ప్రణాళికలను రూపొందించామన్నారు. ప్లేట్ లెట్స్ కౌంట్ తగ్గిన కేసుల విషయంలో 'డెంగ్యూ' అంటూ తప్పుడు ప్రచారం జరుగుతుందని భయపడవద్దని తెలిపారు. డెంగ్యూ లక్షణాలతో వున్న రోగులకు సరైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కృష్ణాజిల్లాలో 102 కేసుల నమోదు కాగా విజయవాడ లో 26 , మచిలీపట్నం లో 15 వ్యక్తులను గుర్తించి చికిత్స అందించడం జరిగిందని , అందరు సురక్షితంగా వున్నారన్నారు. జిల్లాలో ఈ అవగాహన కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రవేటు ఆసుపత్రులలో డెంగ్యూ లక్షణాలతో చేరిన రోగుల వివరాలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తప్పనిసరిగా తెలియజేయ్యాలని మంత్రి సృష్టం చేశారు. రాష్ట్రంలో 13 జిల్లాలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులలో ' ఎలిజి ' టెస్ట్ పరికరాలు అందుబాటులో వున్నాయన్నారు. అనంతపురం జిల్లాలో అనంతపురం , హిందూపురంలో రెండు కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, డెంగ్యూ దోమ వ్యాప్తి , దోమ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు , ఎవరికి ముప్పు ఎక్కువ అనే అంశంపై అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. డెంగ్యూతో పాటు మలేరియా వ్యాధిపై అవగాహన కలిగించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే 104 వాహనం ద్వారా అవగాహన చేపడుతున్నామన్నారు. డెంగ్యూ దోమ ఉదయం పూట కుడుతుందని దాని ప్రభావం 100 మీటర్ల వరకు ఉంటుందని , మలేరియా దోమ రాత్రి సమయంలో కుడుతుందని తెలిపారు. డెంగ్యూ వ్యాదిపై అనవసర భయాందోళనలు వద్దని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సూచనల మేరకు తగిన విధంగా మందులు వాడాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కోనేరు శ్రీధర్ ,విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్ఎల్ఎ గద్దె రామ్మోహన్‌రావు, డిఎమ్‌హెచ్ఒ ఎన్. నాగమల్లేశ్వరి , డిఎమ్ఒ ఆర్ . ఆదినారాయణ , డిప్యూటి డిఎమ్అండ్ హెచ్‌వొ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించండి



జె.సి గంధం చంద్రుడు

**రాజధాని ప్రతినిధి, (విజయవాడ) :** రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల పరిధిలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల యేర్పాటుకు కలెక్టర్లు చొరవ చూపాలని ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్యకార్యదర్శి సాయిప్రసాద్ పెర్కొన్నారు. ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి 13 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జె.సి గంధం చంద్రుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు భూకేటాయింపులకు, ఇతర మౌలికసదుపాయాల కల్పనకు ఆత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని స్పష్టం చేశారన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా మెరుగైన ఉపాధి ఆవకాశాలను గణనీయంగా పెంచుకోవడం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. భూకేటాయింపుల విధానంలో సమస్యల పరిష్కారానికి కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి తగిన ప్రతిపాదనలతో, ప్రణాళికలతో హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు మాట్లాడుతూ జిల్లాలో 4 ప్రాజెక్టులను పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. మల్లపల్లిలో ఒకటి, గుడిమెట్లలో రెండు, జి.కొండూరులో ఒక ప్రాజెక్టుకు సంబంధించి ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, వాటి కార్యాచరణ ప్రణాళికలను పూర్తిచేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టడంతో పాటు అవగాహనతో కూడిన కార్యాచరణను చేపడతామని ఆయన తెలిపారు. అంతకుముందు ఎ కొండూరు, మల్లపల్లి, చందర్లపాడు, జి.కొండూరు తహశీల్దారులతో సబ్‌కలెక్టర్ జి.సృజన, నూజివీడు సబ్‌కలెక్టర్ లక్ష్మీశాలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఆర్.వొ సి. హెచ్ రంగయ్య పాల్గొన్నారు.

## కౌన్సిలర్లను గౌరవించండి

**నగర పంచాయతీ సమావేశంలో కౌన్సిలర్ల ధ్వజం**

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం నగర పంచాయతీలోని కౌన్సిలర్లను అధికారులు గౌరవించాలని, కౌన్సిలర్ల అభిప్రాయాలు, సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని, కౌన్సిలర్ల ప్రమేయం లేకుండానే టెండర్లు ఎలా ప్రవేశపెడుతున్నారని పలువురు కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ సాధారణ సమావేశం పంచాయతీ కౌన్సిల్ హాలు నందు చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అధ్యక్షతన జరిగింది. జంగారెడ్డిగూడెం పట్టణంలో అధికారులు పారిశుధ్యంపై ప్రధానంగా దృష్టి సారించాలని కౌన్సిల్ డిమాండ్ చేసింది. సమావేశంలో కౌన్సిలర్లు చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, నంబూరి రామచంద్రరాజు, తూటికుంట దుర్గారావు, బబ్బర రాజ్‌పాల్‌కుమార్ తదితరులు పలు అంశాలపై ప్రసంగించారు. పట్టణంలో ఏ వార్డు చూసినా అపరిశుభ్రంగా ఉందని, డ్రెయిన్ల నుంచి మురుగునీరు పారకుండా రోడ్లపై ప్రవహిస్తోందని, పందులు, కోతులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయని ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించాలని, మూలపడిన ఫాగింగ్ యంత్రాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నగర పంచాయతీలో కాంట్రాక్టర్ల పరిపాలనగా ఉందని, కొందరు కాంట్రాక్టలర్లు ఈనాటికి వారి కనబడలేదని విమర్శించారు. బినామీ కాంట్రాక్టర్లు ఉన్నారేమో పరిశీలించాలని కోరారు. పలువురు కౌన్సిలర్లు ఎజెండాలోని పలు అంశాలపై తీవ్రంగా చర్చించారు. సమావేశంలో వైస్‌చైర్మన్ అట్లూరి రామ్మోహనరావుతో పాటు కౌన్సిలర్లు కొంచాడ పార్వతి, మందపల్లి శివమాధవి, బండారు లక్ష్మణరావు, సంగడాల సుధారాణి తదితరులు పాల్గన్నారు. కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం మెరుగుదలకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది.

## డ్రోన్‌ల వినియోగంపై అధికారులతో చంద్రబాబు సమీక్ష

**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** రియల్‌టైమ్ గవర్నెన్సెస్ కింద డ్రోన్‌లు, సర్వేలెన్స్ కెమెరాల పర్యవేక్షణ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌కు డ్రోన్ అప్లికేషన్‌ల వినియోగంపై ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఎపిస్టేట్ ఫైబర్ నెట్‌వర్కు అధికారులు ఇతర, ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా క్షెం మాట్లాడుతూ దేశంలోనే ప్రప్రథమంగా రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీని పెద్దఎత్తున వినియోగించుకుంటున్నందున ప్రాథమికంగా పర్యాటకరంగం, వ్యవసాయ అనుబంధరంగాలు, గనులు, అడవులు, వివిధ ప్రాజెక్టులు, శాంతి భద్రతలు, మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి, తుఫానులు, వరదలు వంటి విపత్తుల నిర్వహణ వంటి అంశాలల్లో డ్రోన్‌ల వినియోగం ద్వారా పర్యవేక్షించి రియల్‌టైమ్ గవర్నెన్సెస్ కింద సకాలంలో మెరుగైన సేవలు అందించేందుకు ఈ పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం రద్దీ, పారిశుధ్య నిర్వహణ, నేరాల అదుపు వంటి అంశాల్లో వినియోగించి ప్రజలకు మంచి సేవలందించగలిగామని చెప్పారు. రాబోవు రోజులో గృహనిర్మాణాలు, కాలువల నిర్వహణ వంటి అంశాల్లో వీటిని వినియోగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తదుపరి మిగతా అవసరమైన అన్ని రంగాల్లో ఈ డ్రోన్లలను వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డ్రోన్‌లు, సర్వేలెన్స్ కెమెరాల పరిజ్ఞానాన్ని రాష్ట్రమంతటా పూర్తిస్థాయిలో వినియోగించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికనుసిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అంతేగాక వీటి నిర్వహణను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయిలో ఒక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయడంతోపాటు ఈ విధానంపై పూర్తి అవగాహన కలిగించేందుకు ఒక శిక్షణా అకాడమీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. అదే విధంగా ఈ ప్రాజెక్టు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై విధివిధానాలు రూపకల్పనకు నలుగురైదుగురు అధికారులు, నిపుణలతో ఒక కమిటీని నియమించి ఆకమిటికీ పూర్తి అధికారాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో సింగిల్ విండో విధానం కింద ఈ ప్రాజెక్టు మొత్తం అమలుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకునేలా కమిటీ కృషి చేస్తుందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ డ్రోన్‌లను అభివృద్ధి చేసి వినియోగిస్తున్న సంస్థలను గుర్తించి వీటిని వినియోగించేందుకు వివిధ రంగాల్లో అవసరమైన సేవలు అందించేందుకు వీలుగా కార్యాచరణ ప్రణాళిక అవసరమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించేందుకు ఈ కమిటీ తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు.

ప్రతి జిల్లాలోను ఒక కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతోపాటు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం నగరాల్లో నగరస్థాయి కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటు వాటన్నిటినీ అమరావతి రాష్ట్ర స్థాయి కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రంతో అనుసంధానించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా సకాలంలో అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా కృషి చేయడం జరుగతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా వివిధ రంగాల్లో మెరుగైన పర్యవేక్షణ ద్వారా ప్రజలకు సకాలంలో మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేయాల్సి ఉందని సీఎం పేర్కొన్నారు.

అంతకు ముందు ఏపీ ఫైబర్ గ్రిడ్ ఎండి సాంబశివరావు రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో డ్రోన్ అప్లికేషన్ వినియోగంపై పవర్‌పాయిట్ ప్రజెంటేషన్ చేస్తూ గత 25 ఏళ్ల నుండి జపాన్ పంటలపై స్ప్రేయింగ్‌కు డ్రోన్‌లను వినియోగిస్తోందని తెలిపారు. అలాగే అమెరికా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్ దేశాలు వ్యవసాయం, పంటల అంచనాలో వీటిని వినియోగిస్తున్నాయని తెలిపారు. అక్రమ మైనింగ్ నియంత్రణకు, జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారుల నిర్వహణకు డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షణ ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. డ్రోన్ల ద్వారా ఏఏ సేవలు పొందవచ్చును వాటిని ఏవిధంగా వినియోగించుకోవచ్చనే అనేక అంశాలను ఆయన వివరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మున్సిపల్ శాఖమాత్యులు పి.నారాయణ, డిజిపి ఎన్.సాంబశివరావు, విజయవాడ పోలీస్ కమీషనర్ గౌతమ్ సవాంగ్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు సతీష్ చంద్ర, ప్రద్యుమ్న, సాయిప్రసాద్, రాష్ట్ర కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం పర్యవేక్షణాధికారి బి. రాజశేఖర్, ఇ-గవర్నెన్స్ కౌన్సిల్ సభ్యులు వి.హరిప్రసాద్, సమాచారశాఖ కమీషనర్ ఎస్.వెంకటేశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని పరిశీలించిన టాంజానియా బృందం



పెనములూరులో సిబ్బంది చెప్పిన వివరాలు రాసుకుంటున్న బృందం

**రాజధాని ప్రతినిధి , (విజయవాడ) :** ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన నేపథ్యంలో మెరుగైన సేవలందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ, సమగ్ర శిశు అభివృద్ధి సంస్థను కార్యాచరణ ప్రణాళికలను వివిధ దశాల్లో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని , వివిధ దశల్లో ఆధార్ ప్రామాణికాలు ఆచరిస్తున్నామని సబ్ కలెక్టర్ జి.సృజన తెలిపారు.

స్థానిక పెనములూరు గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను టాంజానియ దేశ జాతీయ అభివృద్ధి గుర్తింపు సంస్థ (నేషనల్ డెవలప్‌మెంట్ ఐడింటిఫికేషన్ ఆథారిటి), ప్రపంచబ్యాంకు ప్రతినిధులకు చూపించారు. ఈ సందర్భంగా ప్రజలకు మేలైన వైద్య చికిత్సలు అందించే నేపథ్యంలో ఆసుపత్రులలో , వైద్య శాఖలో పనిచేసే ఉద్యోగుల విధుల సమయపాలనా పరంగా ఆధార్ యనేబుల్ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వర్తించే ఉద్యోగులు ఉదయం 10 నుండి సా॥ 4 గంటలవరకు అదే విధంగా కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఉదయం 10.30 నుండి 5 గంటల వరకు వారి హాజరును పరిశీలించేందుకు , పర్యవేక్షించేందుకు ఎఐబియస్ సమర్థవంతంగా పనిచేయడం జరుగుతోందన్నారు. ఉద్యోగులలో జవాబుదారీతనం పెంచడానికి ఈ విధానం దోహదం చేసిందని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించగలుగుతున్నట్లు వైద్య అధికారులు బృందానికి వివరించారు. బయోమెట్రిక్ హాజరు విధానాన్ని వివరించారు. ఈ సందర్భంలో బృందం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అంతర్జాల వ్యవసతో ఆధార్ ఎఐబియస్ అనుసంధానం చేయడం జరిగిందని ఎప్పటికప్పుడు ఎంతమంది ఉద్యోగులకు గాను షిఫ్టుల వారిగా ఎంతమంది హాజరయ్యారో కోర్ డ్యాష్ బోర్డు ద్వారా పరిశీలించడం జరుగుతుందని ఉద్యోగుల వివరాల కోసం లాగిన్ సదుపాయం కూడా అందుబాటులోకి వుందన్నారు. 104 వాహనాలు ద్వారా ఆరోగ్యకేంద్రం విధానంలో గ్రామస్థాయి లో వైద్యసేవలను అందిస్తున్నారని ప్రతినిత్యం ఏదో ఒక గ్రామానికి ముందస్తు పర్యటన అనుసరించి వెల్లడం జరుగుతుందని జిల్లా పోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ వాసుదేవశాస్త్రి తెలిపారు. ఈ వాహనంలో డాక్టరు , ఫార్మసిస్టు, నర్సు అందుబాటులో వుంటారని సింగిల్ బెడ్ ఆసుపత్రిగా తక్షణ వైద్యసహాయాన్ని మందులను అందిస్తారాన్నారు. అవసరమయిన కేసులలో వైద్య ఆరోగ్య కేంద్రాలకు సిఫార్సు చేస్తారని ప్రతినెల వాహనం ఆ గ్రామానికి వచ్చే తేదిని ప్రజలకు తెలియపరచడం జరుగుతుందన్నారు. 104 వాహనాలను జియోట్యాగింగ్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర స్థాయిలో వాటి కదలికలను శాటిలైట్ ప్రాథమిక ,ఉప తదితర వైద్య కేంద్రాలలో ప్రజలకు అందించే వైద్యసేవలను అందించే మందుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా పొందుపరచడం జరుగుతుందన్నారు. తద్వారా వినియోగమయ్యే మందుల ఆధారంగా ఒక నిర్థిష్టమైన అవగాహనకు రాగలుగుతామని తెలిపారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణి స్త్రీలను ఆసుపత్రికి చేర్చడం , ప్రసవించిన అనంతరం తిరిగి ఇంటికి చేర్చడంలాంటి సేవలను అందిస్తున్నామని ఇందుకోసం గర్భందాల్చిన సమయం నుండి ప్రతి నిత్యం వారి ఆరోగ్యస్థితిగతులను పరిశీలించేందుకు ఆశా వర్కర్ సమగ్ర నివేదికలను రూపొందించుకుని అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారని డిపియం సుబ్రమణ్యం తెలిపారు. జిల్లాలోని అన్ని ఆరోగ్యకేంద్రాల పరిధిలో హాజరు శాతాన్ని క్రమబద్ధీకరించే విధానంలో కలెక్టరు బాబు.ఎ ఎఐబియస్ ను ఐరిస్ విధానం లో గ్రామస్థాయిలోని ఆరోగ్యకేంద్రం వరకు తీసుకువెళ్లడం జరిగిందని జిల్లా సమన్వయకర్త , జిల్లా అభివృద్ధి అధికారి ఆర్.కె అనంతకృష్ణ బృందానికి వివరించారు. ఇప్పటికే ప్రజలలో ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యల పట్ల ప్రజలలో అనుకూల స్పందన వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల పరిధిలోని ఆరోగ్యశాఖ ఉద్యోగులందరి హాజరును ఈ విధానంలో పరిశీలిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టాంజానియా బృందం, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ్ రాజు జన్మదిన వేడుకలు



మంత్రితో కలసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు

**రాజధాని వార్తలు – తాడేపల్లి గూడెం :** మాజీ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ్ రాజు పుట్టిన రోజు సందర్భంగా గెస్టుహౌస్‌లో రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రితో కలిసి శ్రీరంగనాథ్ రాజు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా పలువురు శ్రీరంగనాథ రాజును గజమాలలు వేసి అభినందనలు తెలిపారు. మంత్రితో కలసి రెవిన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ విద్యాసాగరరావు మాజీ ఎమ్మెల్యే శ్రీ రంగనాథ రాజు మళ్లీ రాజకీయ ప్రవేశం చేసి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో పి. మురళీకృష్ణం రాజు, ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరంగనాథరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..

**మంత్రి అయ్యన్నపాత్రుడు**

**రాజధాని వార్తలు – దేవరపల్లి :** రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్రపంచాయితీ రాజ్ శాఖా మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. స్థానిక మండల పరిధిలోని సుబ్బరాయపురం, దేవరపల్లి, రామన్నపాలెం గ్రామాలలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి పీతల సుజాత, జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు యమ్‌పిపి. కోనేతపు వెంకట నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గోపాలపురం శాసన సభ్యులు ముప్పిడి వెంకటే శ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని 13000 గ్రామ పంచాయితీలను అభివృద్ధి చేయలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరయిన నిధులకు 14వ ఆర్థిక సంఘం నిధులు జోడించి రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో సిమెంటు రోడ్లు మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. గత సంవత్సరం రాష్ట్రంలో 4500 కిలో మీటర్ల మేర సిమెంటు రోడ్లు వేయడం జరిగిందన్నారు. భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో 1800 కిలో మీటర్లు పొడవున సిమెంటు రోడ్లు వేయగా మనరాష్ట్రంలో 4500 కిలో మీటర్ల పొడవున రోడ్లు వేసిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 5000 కిలో మీటర్ల పొడవున సిమెంటు రోడ్లు గ్రామాలలో వేయడానికి లక్ష్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో 500 కిలో మీటర్ల రోడు (సిమెంటు) వేయాలని లక్ష్యంగా నిర్ణయించి నట్లు చెప్పారు. మంచి నీటికి ప్రాధాన్యత నిచ్చి మంచినీటి ట్యాంకులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గత సంవత్సరం 148 కోట్లు పశ్చిమ గోదావరి జిల్లాకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈసంవత్సరంలో త్రాగునీటి సరఫరా కొరకు 200 కోట్లు ఖర్చు చేయడానికి ప్రణాళిక రూ పొందించినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించు కోవాలని అన్నారు. ఒక్క మరుగుదొడ్డి నిర్మాణానికి 15000 రూపాయలు మంజూరు చేయడంజరుగుతుందన్నారు. గ్రామాలలో నూరు శాతం మరుగుదొడ్ల నిర్మించిన గ్రామానికి 5 లక్షల రూపాయలు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందజేస్తానన్నారు. ఈ సొమ్ముకు తోడుగా ఉపాది హామీ పథకం ద్వారా (నరేగా) మరో 5 లక్షలతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టు కోవచ్చున్నారు. గ్రామాల అభివృద్ధి పనుల కొరకు అన్ని గ్రామల సర్పంచ్‌లకు 646 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రతీ ఇంటికి గ్యాస్ కనెక్షన్‌లు మంజురు చేయడం జరిగిందన్నారు వారం రోజులకు జిల్లాలోని ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంతీసుకున్నారన్నారు. రానున్న వియేళ్లలో దేవరపల్లి గ్రామంలోని అన్ని ప్రాంతాలలో సిమెంటు రోడు నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## షార్ నుండి 26న పీఎస్ఎల్‌వీ సీ-35 రాకెట్ ప్రయోగం

**రాజధాని ప్రతినిధి–సూళ్లూరుపేట :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్‌దావన్ స్పేస్ సెంటర్ (షార్) నుండి ఈ నెల 26వ తేదీ ఉదయం 9.12 నిమిషాలకు మొదటి ప్రయోగ వేదిక నుండి సోలార్ శాటిలైట్ లాంచ్ వెయికల్ (పిఎస్ఎల్‌విసి–35) కాట్‌శాట్–1ను నింగిలోకి పంపునున్నారు. ఈ ప్రయోగం సముద్రం, వాతావరణంకు సంబంధించి అధ్యయనాలు, దృవ సూర్య సమస్థితి కక్షకు సంబంధించి 7గురు సహ ప్రయాణీకులు ఉపగ్రహాలతో 377 కిలోల క్యాట్‌శాట్–1ను ప్రారంభించనున్నాట్లు, కో ప్రయాణీకుల ఉపగ్రహాలు, అల్జీంరియా, కెనడా, యుబఎస్ఎ, ఇండియన్ యూనివర్సిటీస్ నుండి 2 ఉపగ్రహాలను అకాడమిక్ ఇనిస్టిట్యూట్ నుండి తయారు చేసిన ఉపగ్రహాలు, పంపనున్నారు. క్యాట్‌శాట్ 720కిలో మీటర్లు సోలార్ ఎస్ఎస్ఓ దగ్గర ఉంచబడుతాయి. క్యాట్‌శాట్–1 వాతావరణ అంచనా, తుఫాన్ గుర్తింపును మరియు వినియోగదారులకు ట్రాకింగ్ సేవలను పవన్, వక్టర్‌డేటా ఉత్పత్తులను అందించడమే ఆక్స్ంట్–2 కాడరోమీటరో కోసం కొనసాగింపు లక్ష్యం. పిఎస్ఎల్‌వి సి–35 ద్వారా 98.27 డిగ్రీల వంపు కలిగిన 720 కిలో మీటర్ల ఎత్తులో ఎస్‌పిసి కక్ష్యలో ఉపగ్రహాన్ని ఉంచనున్నారు. ఈ ఉపగ్రహం 5 సంవత్సరాల జీవిత కాలము. దీనికి సంబంధించి ఎమ్మార్వో మీటింగ్‌ను ఇస్రోశాస్త్రవేత్తలు, సైన్‌టిస్టల ఆధ్వర్యంలో నిర్వహించితదుపరి కౌంట్‌డాన్‌టైం తెలియపరచనున్నారు. ఇప్పటికికే పిఎస్ఎల్‌వి–35 వాహన నౌక క్షుణ్ణంగా అన్ని పరీక్షలు నిర్వహించి ఉన్నారు. ఇప్పటి వరకు 36 పిఎస్ఎల్‌వి రాకెట్‌లను ప్రయోగించిఉన్నారని, ఇది 37వ విమానం అని ఇస్రోశాస్త్రవేత్త తెలిపారు.

# డెంగీతో 900 మంది మృతి

**రాష్ట్రాన్ని జ్వరాలు** చుట్టుముట్టాయి. వేల సంఖ్యలో ప్రజలు ఆప్పత్రులకు బారులుదీరుతున్నారు. ఇప్పటికే డెంగీ జ్వరం బారిన పడి 900 మంది మరణించారని ఆరోగ్య శాఖ మంత్రి అంగీకరించారు. అయితే ప్రభుత్వం మాత్రం ఆలస్యంగా నిద్ర మేల్కొంది. డెంగీ, మలేరియా, వైరస్, జాండిస్, టైఫాయిడ్ వ్యాధులు విజృంభించిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీరిగ్గా ఇప్పుడు హడావిడి చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. అంటువ్యాధులపై అవగాహనా కార్యక్రమాలు కాన్ఫరెన్స్ చేపట్టండంటూ ఆదేశించారు. ఈ మేరకు కార్యాచరణను ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు వివరించారు. ఇప్పటికే ప్రభుత్వాస్పత్రుల్లో 1,206 డెంగీ కేసులు నిర్ధారణ అయినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు తెలిపారు.

- ప్రైవేటు ఆస్పత్రుల్లో 900 మంది మృతి
- సర్కారు గుండెల్లో దడ..
- ప్రముఖులకూ అవే జ్వరాలు
- 1,206 వందల కేసుల నిర్ధారణ
- 55 మంది రక్త నమునాల సేకరణ



**రాజధాని ప్రతినిధి–విజయవాడ:** డెంగీ వ్యాధితో ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య వూలల్లో ఉంది. వైద్య ఆరోగ్య శాఖ దృష్టికి రాని కేసులు కోకొల్లలు ఉంటాయి. డెంగీ గతంలో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాల్లోను, శారీరక పరిశుభ్రత లేకపోతే వస్తుందనే భావన ఉండేది. కాని ఇపుడు పరిస్థితి మారింది. కొందరు డీక్టర్లు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సైతం డెంగీ జ్వరాల బారిన పడి వైద్యం పొందుతున్నారు. అంటే దాని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా డెంగీ సూచనలున్న 55 వేల మంది రోగుల నుంచి రక్త నమూనాలు తీసి పరిక్షల కోసం పంపించినట్లు మంత్రి చెప్పారు. వాటిలో డెంగీ ఉందో, లేదో పరీక్షల నివేదికలు వచ్చిన తురువాత తేలుతుంది. దీనిపై ఓ ప్రభుత్వ వైద్యాధికారి మాట్లాడుతూ డెంగీకి సంబంధించిన పరీక్షలకు పంపిచిన ప్రతీ వంద మందిలో 30 మందికి పైగా డెంగీ సోకినట్లు రిపోర్టులు వస్తున్నాయని తెలిపారు. అంటే రాష్ట్రంలో సుమారుగా 16 వేల మందికి పైగా డెంగీ జ్వరాల బారిన పడినట్లు నిర్ధారణ అయ్యే అవకాశం ఉంది. డెంగీ బారిన పడిన ప్రముఖుల్లో కృష్ణాజిల్లా నందిగామ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య కూడా ఉన్నారు. అదే విధంగా కృష్ణా జిల్లాలో పౌర సంబంధాల శాఖలో పని చేసే ఓ అధికారి కూడా డెంగీ జ్వరంతో చికిత్స పొందుతున్నారు.

**బెంబేలెత్తిస్తున్న డెంగీ మృతుల సంఖ్య**

డెంగీ జ్వరాలతో రాష్ట్రంలో ప్రైవేటు వైద్యం పొందుతున్న వారు దాదాపు 900 మంది వరకు మృతి చెందారని మంత్రి కామినేని తెలపారు. రాష్ట్రంలోని ఏ జిల్లా కేంద్రంలో చూసినాచ ఏ పట్టణంలో చూసినా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. ప్రధానంగా డెంగీ వ్యాధి మిగిలిన జ్వరాల కంటే కొంత ప్రమాదకరమైందనే భావన ఉండడంతో ఆ జబ్బులు ప్రజల్లోనూ సహజంగానే భయం ఎక్కువగా ఉంది. ఈ భయం వల్లవారు ఆ లక్షణాలు ఉన్నాయనే అనుమానం వచ్చినా సరే వెంటనే ప్రైవేటు ఆస్పత్రులో చేరుతున్నారు. దాంతో కొందరు వైద్యులు కూడా డెంగీ పేరుతో రోగులను నిలువు దోపిడీ చేస్తున్నారు. డెంగీ సోకినట్లు నిర్ధారణ అయితే చాలు ఇక రోగి నుంచి లక్ష రూపాయలు వసూలు చేసినట్లే లెక్క ప్రైవేటు ఆస్పత్రుల్లో ఈ వైద్య దందా నడుస్తోంది. దీనిపై ప్రశ్నించే నాథుడే లేడు. డెంగీకి ప్లేట్‌లెట్ కౌంట్ పరీక్షలకు ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం లేక తాము పేదరికంలో ఉన్నప్పటికీ ఆస్తులు తాకట్టు పెట్టుకుని మరీ ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నారు. దాంతో ప్రైవేటు డాక్టర్లు డబ్బులు పిండేస్తున్నారు. డెంగీతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా మలేరియా విజృంభిస్తోంది. మలేరియా కేసులు కూడా వేల సంఖ్యలో నిర్ధారణ జరిగింది. అయితే ప్రభుత్వాస్పత్రుల్లో సరైన వైద్యం అందక రోగులు నానా అవస్థలు పడుతున్నారు. మలేరియాతోపాటు టైఫాయడ్ ప్రజలను భయభ్రాంతులకుగురి చేస్తున్నాయి.

**ఇవేం ప్రణాళికలు...**

రోగాలన్నీ చుట్టుముట్టాక ఇప్పుడు వేగంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇదేం ముందుస్తు ప్రణాళిక అంటూ రోగులు తిట్టి పోస్తున్నారు. టీవీల్లో, మైక్ పట్టకుని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేశారు. కాని వాస్తవంలో రాష్ట్రంలో ప్రజలు ఎంత అనారోగ్యంతో ఉన్నారో వాస్తవాలు చూసి ముఖ్యమంత్రి తెలుసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజారోగ్య రక్షణ కోసం నిధుల కేటాయింపుతోసహా సీజనల్ వ్యాధుల నివారణకు ఆరు నెలల ముందే ఆరోగ్య ప్రణాళికను ప్రభుత్వం రూపొందిస్తుంది. దానిపై గ్రామాల్లో తిరిగి ప్రజలను చైతన్య పరిచేందుకు వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తుంది. కాని ఇక్కడ సీన్ రివర్స్ అయింది. రోగాలు కార ముందు అవగాహన తదితర ప్రణాళికలకు కార్యాచరణను అమలు చేయాల్సిన పాలకులు ఇప్పుడు అంటు వ్యాధులు విలయం సృష్టించిన తరువాత ఉరుకులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వైద్యశాలల్లో సకల సౌకర్యాలు, పూర్తిస్థాయిలో ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. డెంగీ లాంటి జబ్బులు వచ్చినప్పుడు పేదలు ప్రైవేటు వైద్య ఖర్చును భరించే పరిస్థితి ఉండదు కాబట్టి ప్రభుత్వమే మెరుగైన వైద్యాన్ని అందించేందుకు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## సాగు నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాం

### కలెక్టర్ వెల్లడి



మాట్లాడుతున్న కలెక్టర్ భాస్కర్

**రాజధాని, ప్రతినిధి – నరసాపురం :** రైతులకు సాగు నీటి కొరత లేకుండా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ కాటంనేని భాస్కర్ చెప్పారు.రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో ఇటీవల జరిగిన ఏరువాక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాటిన వరి క్షేత్రాన్ని నరసాపురం శాసన సభ్యులు బండారు మాధవనాయుడు కలిసి కోత కోసి జిల్లా వరి మసూళ్ళను లాంచనంగా కలెక్టర్ కాటంనేని భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు నీటి కొరత లేకుండా ప్రతి ఎకరానికి సాగు నీరు అందించామని, నవంబర్ మొదటి వారానికి రైతులు తమ పంట కోతలను పూర్తి చేసుకుని వెను వెంటనే రబీ పంటను వేసుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా రైతులు మంచి దిగుబడులు సాధిస్తూ ఆశాజనకంగా ఉన్నారని, 3వ పంటగా మినుములు, పెసలు మొదలగు వాటిని పండించుట ద్వారా ప్రతి ఎకరానికి 10 నుండి 15 వేలు ఆదాయం వస్తుందని పొలములో భూసారం పెరుగుతుంనదని అన్నారు. నవంబర్ నెలలో వరదలు, తుఫాన్ వంటివి వచ్చే అవకాశం ఉందని రైతులు ముందుగానే తమ పంటలను జాగ్రత్త చేసుకోవాలని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాలుగా జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు వలన గతంతో పోలుస్తే ఖరిప్, రబీ పంటలకు సంబంధించి రైతులు 15 రోజులు ముందుగానే వరి నాటులు వేసారని ఇది శుభపరిణామము అని కలెక్టర్ అన్నారు. జిల్లాలో నూటికి నూరు శాతం సాగు నీటి కొరత లేకుండా చూశామని నరసాపురం కాలువకు సంబంధించి శివారు భూములకు కూడా సాగు నీరు అందించామని కలెక్టర్ అన్నారు వ్యవసాయ అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్ మొదలగు ప్రభుత్వ శాఖల సమన్వయముతో సాగు నీరు అందించగలిగామని, రైతులు, నీటి సంఘాల కమిటీలు కూడా తమ వంతు సహకారాన్ని అందించారని కలెక్టర్ అభినందించారు. ఏరువాక కార్యక్రమములో రాష్ట్ర ముఖ్యమంత్రి వరి నాట్లు వేసిన వరి ప్రదర్శన క్షేత్రం వరి బాగా పండినదని ఎకరానికి 30 బస్తాలు దిగుబడి వచ్చిందని జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ అన్నారు.

నరసాపురం శాసన సభ్యులు బండారు మాధవనాయుడు మాట్లాడుతూ ఏరువాక కార్యక్రమాన్ని నరసాపురంలోని చిట్టవరం గ్రామంలో ప్రారంభించడం నియోజక ప్రజల అదృష్టమని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించేలా రైతులకు సలహాలు,సూచనలు అందించామని, ఎక్కువ సబ్సిసీడీ పై రైతులకు అవసరం అయిన ఆదునిక యంత్రాలు ఉపకరణాలు అందించమని ఆయన చెప్పారు. పొలం రైతు మంగేన నారాయణ రావు తన పంట ద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర రాజధాని నిర్మాణానికి ఇస్తానని చెప్పడం అభినందనీయం అని అన్నారు. బల్ల కట్టు (ధాన్యం రాల కొట్టుట) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి సంఘం అధ్యక్షులు పొత్తూరి రామరాజు, .ఎ.ఎమ్. సి చైర్మన్ రాయుడు శ్రీరాములు, జె .డి. ఎ. వై సాయి లక్ష్మీశ్వరి, గ్రామ సర్పంచ్ పి.నాగ లీలా సత్తిబాబు, జిల్లా మత్స్యకార్ల సంఘం అధ్యక్షులు ఎ.చల్లారావు, రాష్ట్ర మహిళ కమిటి సభ్యురాలు డాక్టర్ ఎస్ రాజ్యలక్ష్మి, ఎమ్.పి.పి.వి కనకరాజు, మండల ఉపాధ్యక్షులు అందే రామకృష్ణ, అంద్రాజు రామన్న ఎ.డి.ఎ ఎ. మురళీకృష్ణ, ఎ.ఓ.అబ్దుల్ రహీమ్, అర్బన్ బ్యాంకు చైర్మన్ ఎ.వి. నరసయ్య, తాహసీల్దార్ జి. సూర్య నారాయణ రెడి, ఎం.డి.ఓ.కె.కన్నం నాయుడు పాల్గొన్నారు.

## రాజధానిలో పెరుగుతున్న నిర్భందం

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కేవీపీఎస్ నాయకుల మండిపాటు**



ఉద్దండరాయునిపాలెంలో సమావేశమైన అసైన్డ్ సాగు దారులు

**రాజధాని ప్రతినిధి–తుళ్ళూరు :** రాజధాని ప్రాంతం, తుళ్ళూరు మండల పరిధిలోని ఉద్దండ్రాయుని పాలెంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కేవీపీఎస్ అధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రాజధాని గ్రామాల పరిధిలో 5,524 ఎకరాల లంక, అసైన్డ్, దేవాదాయ భూములకు సంబందించి ప్రభుత్వం ఇప్పటి వరకు పరిహారం అందించలేదు. లంక, అసైన్డ్ భూములను సాగుచేసుకుంటున్నావారు అత్యధికులు దళితులే. పరిహారం అందని నేపథ్యంలో దళితులు ఉద్దండ్రాయుని పాలెంలోని దళితవాడలో సమావేశమయ్యారు. ఎటువంటి ఆందోళనా కార్యాక్రమం చేపట్టకుండా ప్రశాంతంగా సమావేశం నిర్వహిస్తున్న రైతు సంఘం, కేవీపీఎస్ నాయకులపై పోలీసులు విరుచుకుపడ్డారు. 144 సెక్షన్ అమలులో ఉందంటు అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా మహిళలు, రైతులు ఎదురుతిరిగారు. దీంతో వెనక్కితగ్గిన పోలీసులు సమావేశం అనంతరం తిరిగివెళుతున్న రైతు సంఘం, కేవీపీఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. రైతు సంఘం నాయకులు గద్దె చలమయ్య, జొన్నా శివశంకర్, కులవివక్ష పోరాట సమితి నేతలు మాల్యాద్రి, కృష్ణమోహన్, ఎం.రవి, నవీన్‌ప్రకాష్, వీర్లంకయ్య తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో 'మా గ్రామంలో కూర్చొని మాట్లాడుకోవడానికి మీ అనుమతి కావాలా..' అంటూ మహిళలు ఎదురు తిరిగారు. అదుపులోకి తీసుకున్న వారిని విడిచిపెట్టకపోతే పోలీసు వాహనాలు వెళ్లనీయబోమని మహిళలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకున్న నేతలను వదిలేసి వెళ్లిపోయారు. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గద్దె చలమయ్య మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో నిర్భందం నానాటికి పెరుగుతోందని, ప్రధానంగా దళితులు, బలహీనుల నోరు నొక్కుతున్నారని మండిపడ్డారు. అసైన్డ్ భూములకు సంబంధించి దళితులకు ప్రయోజనాలను చేకూర్చే చట్టాలను ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. రాజధానిలో ప్రభుత్వం ఇప్పటికీ లంక, అసైన్డ్ భూములకు ప్యాకేజి ప్రకటించకపోవడం అన్యాయం అన్నారు. అదేమని అడిగితే ప్రభుత్వం అరెస్ట్‌లకు దిగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు దళితవ్యతిరేకిఅని, అయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం జరిగేంతవరకు ప్రజపోరాటాలు నిర్వహిస్థామని, అవసరమైతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆరోగ్య సాధనకు వ్యాయామం

### మంత్రి మాణిక్యాలరావు

**రాజధాని వార్తలు – తాడేపల్లిగూడెం :** ఆరోగ్య సాధనకు వ్యాయామం దోహదం చేస్తుందని దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు చెప్పారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యాయామం, వాకింగ్ తప్పనిసరిగా చెయ్యాలని ఆయన అన్నారు. ఎయిర్‌ఫీల్డ్ సమీపంలో ఈనెల 15 నుండి 21 వరకు ఎయిర్‌స్లిఫ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ వ్యాయామ పోటీల్లో భాగంగా మంత్రి వాకింగ్, రన్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ 50 సం॥లు దాటిన ప్రతి ఒక్కరూ వ్యాయామం తప్పనిసరి అని వ్యాయామంలో నిష్ణాతులైన వారిని ఎంపిక చేసి బహుమతులు ఇవ్వటం ద్వారా ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవలన్నారు. వాకర్స్ అసోసియేషన్ తరపున బెంచీలు ఏర్పాటు చేసిన పసుపులేటి రామారావును మంత్రి అభినందించారు. వయసు, కుల మతాలకు సంబంధం లేకుండా ఆరోగ్యం కోసం ఉన్నతమైన వ్యక్తిత్వం కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామం చెయ్యాలని మంత్రి చెప్పారు. 20,21 తేదిలో ఎయిర్‌ఫీల్ట్‌లో వ్యాయామం, వాకింగ్ నిర్వహించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ స్టిప్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాగిరెడ్డి ప్రసాద్, బత్తుల ప్రసాద్, కె.వి.కృష్ణారావు, మాజీ శ్రీనివాస్, రామకృష్ణ మాష్టారు, గన్ని సత్యనారాయణ, ఎం.రాఘవరావు,సత్తిప్రసాద్ రెడ్డి వాకర్స్ అసోసియోషన్ సభ్యులు తదితరులు మంత్రితో కలిసి వాకింగ్ చేసారు.

# త్వరలో బీసీ కమీషన్..

- 119 నియోజకవర్గాలలో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు..
- నిరుపమోగంగా ఉన్న స్టడీసర్కిళ్లకు కార్యాచరణ : సీఎం కేసీఆర్



**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** బలహీనవర్గాల అభివృద్ధి కొసం రాష్ట్రంలో బీసీ కమీషన్ ఏర్పాటు చేయనునట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు.కమీషన్ ఏర్పాటుకు కావాల్సిన సంబంధించిన అధికార ప్రక్రియను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వచ్చే క్యాబినేట్ సమావేశంలో బీసీ కమీషన్ ,ఇతర అభివృద్ధి పథకాలపై చర్చిస్తామన్నారు.బీసీ కులాల్లో విద్యాభివృద్ధిని పెంపొందించేందుకు 119 నియోజకవర్గాలలో 119 నియోజకవర్గానికి ఒకటి చొప్పన బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో వెనుకపడ్డ కులాల అభివృద్ధి కి తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ వెనుకపడ్డ కులాలకు చెందిన వారి జీవన ప్రమాణాలలో సమూల మార్పులు తేవాల్సిన అవసరం ఉందన్నారు.అందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.దానికి అనుగుణంగా వచ్చే బడ్జెట్ లో బీసీ సంకేమానికి నిదులు కేటాయిస్తామని తెలిపారు. బీసీ కులాలకు చెందిన బావి తరాలకు మంచి భవిష్యత్తు అందిచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారికి మంచి చదువు అందించి గొప్ప పునాది వేస్తాం అన్నారు. మంచి విద్య ద్వారానే బీసీల పురోగతి సాధ్యం అవుతుందని, బీసీ విద్యార్థుల చదువు కోసం ఎంత ఖర్చుకైన వెనకాడబోమన్నారు. బీసీ పిల్లలకు మంచి విద్యను అందించడం కోసం అన్ని నియోజకవర్గాల్లో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తాం అన్నారు. ఇందులో సగం బాలికలకు, సగం బాలురకు కేటాయిస్తాం అని చెప్పారు. వచ్చే జూన్ నాటికి రెసిడెన్షియల్ పాఠశాలల బోధన, బోధనేతర సిబ్బంది నియామకం, విద్యార్థుల చేరిక, వసతి ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిలబస్ ఇతర విద్యా సంబంధ అంశాలపై అధ్యాయనం చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు తరహాలోనే బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, అందుకోసం నిబద్ధత కలిగిన అధికారిని నియమించాలని సీఎం అదేశించారు.

**నామ్‌కేవాస్తేగా స్టడి సర్కిళ్లు...**

రాష్ట్రంలో వివిధ స్టడీ సర్కిళ్లు ఉన్నప్పటికీ అవి నామమాత్రంగానే నడుస్తున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ స్టడీ సర్కిళ్లతో పాటు అన్ని స్టడీ సర్కిళ్లలో ఉన్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ అందించాలని తెలిపారు. స్టడీ సర్కిళ్లలో శిక్షణ పొందిన విద్యార్థులు ఖచ్చితంగా మంచి ఉద్యోగం సంపాదించే విధంగా అకాడమీ తరహాల్లో వాటిని నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.బీసీ గురుకుల పాఠశాలల నిర్వాహణ కోసం ఇప్పటి నుంచే స్థలాన్వేషణ చేపట్టాలని తెలిపారు.

**నిరుపేద బీసీలపై ప్రత్యేక శ్రద్ధ...**

రాష్ట్రంలోని నిరుపేద బీసీలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఇందుకుగానూ బీసీల సామాజిక, ఆర్థిక ప్రగతికి ఉపయోగపడే కార్యక్రమాలను రూపొంచాలని తెలిపారు. బీసీల సంక్షేమం పేరిట ప్రస్తుతం ప్రవేశపెట్టిన కార్యక్రమాలు హాస్యాస్పదంగా, నామమాత్రంగా ఉన్నాయి అన్నారు. నిజంగా బీసీలకు ఉపయోగపడేలా ప్రభుత్వ ఆర్థిక సహాయ కార్యక్రమాలు చేపట్టాలని ఇందుకోసం సమగ్ర సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్న, సీఎం ముఖ్యకార్యదర్శి సి. నర్సింగరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## విశ్వవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు..

- తెలంగాణలో 1100 కేంద్రాల్లో నిర్వహణ..
- వివిధ దేశాల్లోనూ ఉత్సవాలు..
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎంపీ కవిత
- పాటల పుస్తకం, గోడ పత్రిక విడుదల..

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసేందుకు రాష్ట్రంతోపాటు విదేశాల్లోనూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ తెరాసా ఎంపీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈనెల 30 నుంచి 9రోజుల పాటు తెలంగాణలోని 1100 కేంద్రాల్లో ఉత్సవాలు జరుపుతామని తెలిపారు. 10 ప్రపంచదేశాల్లో జరిగే ఉత్సవాలకు తాను హాజరవుతానని, రాష్ట్రంలో జరిగే ఉత్సవాల బాధ్యతను జాగృతి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ ప్రతినిధులకు అప్పగించామని వెల్లడించారు. ఉత్సవాల్లో మహిళలు విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కవి నందినిసిధారెడ్డి, గాయకుడు, కవి, దేశపతి శ్రీనివాస్‌లతో కలిసి తెలంగాణ భవన్‌లో బతుకమ్మ పాటల పుస్తకం, సీడీ, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలంగాణ సంస్కృతిని పరిరక్షించే ఉద్యమాన్ని జాగృతి చేపట్టినప్పుడు కొందరు విమర్శించారు. ఉద్యమంలో ప్రజల ఆకాంక్షను తెలిపేందుకు బతుకమ్మ ఆడిన మహిళలు తెలంగాణ ఏర్పడిన తర్వాత సంతోషాన్ని పంచుకుంటూ కుల, మతాలకు అతీతంగా పండగ చేసుకుంటున్నారు. బృందస్ఫూర్తికి ఇది ఉదాహరణ. ఇంట్లో బతుకమ్మలను పేర్చడం, ఆడడం, పాటల్లోని పదాల అర్థాలను తెలియజెప్పడం వల్ల పిల్లలకు ఆసక్తి పెరుగుతుంది. బతుకమ్మ ఉత్సవాలను జాగృతి మహిళా కన్వీనర్‌లు వివిధ స్థాయిల్లో బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలి. అన్ని రంగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఉండాలన్నదే మా ఆకాంక్ష. పార్టీ పదువులోనూ 33శాతం వాటా మహిళలకు దక్కుతుంది. భాజపా అధ్యక్షుడు అమిత్‌షాకు నిజంగా లెక్కలు వస్తే తెలంగాణకు ఆయన ఏం సాయం చేశారో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఇంకా సమావేశంలో దేశపతి శ్రీనివాస్, నందినీసిధారెడ్డి మాట్లాడారు. విదేశాల్లో బతుకమ్మ ఉత్సవాలు: అక్టోబర్1న లండన్, 2న అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో, 8న ఆస్ట్రేలియాలోని సిడ్నీ, 9న న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ 13న కువైట్, 14న బహరైన్, 15న డెన్‌మార్క్‌లోని కోపెన్‌హగన్‌లో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాల్లో ఎంపీ కవిత పాల్గొంటారు.

## వీక్లీ రౌండప్

### అంతర్జాతీయం

- వామపక్ష తీవ్రవాద సంస్థ కొలంబియా విప్లవ సాయుధ బలగాలతో ఆ దేశ ప్రభుత్వం శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకుంది.
- అమెరికాలో భారత రాయబారిగా నవతేజ్ సర్న నియమితులుకానున్నారు. అమెరికా రాయబారిగా ఉన్న అరుణ్‌సింగ్ పదవీవిరమణ పొందనుండంతో యు.కె హైకమిషనర్‌గా పనిచేస్తున్న సర్నను ఈ పదవిలో నియమించనున్నారు.
- జీ-20దేశాల 11వ సదస్సు చైనాలోని హాంగ్జౌలో సెప్టెంబర్4,5న జరిగింది.
- బ్రెజిల్ నూతన అధ్యక్షుడిగా సెప్టెంబర్ 1న డెమోక్రటిక్ మూవ్‌మెంట్ పార్టీ నేత మైకేల్ టెమెర్ బాధ్యతలు చేపట్టారు.
- ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య(అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆస్ట్ ఏషియన్ నేషన్స్-ఆసియాన్) సదస్సు ఈ నెల 6-8 తేదీల్లో లావోస్‌లోని వియంటైన్‌లో జరిగింది.
- ఆసియన్ సదస్సులో భాగంగా ఈ నెల 8న 14వ ఆసియాన్-భారత్ సదస్సు జరిగింది. ఇందులో ప్రధానిమోడీ పాల్గొన్నారు.
- తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశం సెప్టెంబర్ 8న లోవోస్‌లోని వియంంటైన్‌లో జంరిగింది.
- పారిస్ వాతావరణమార్పు ఒప్పందానికి అమెరికా,చైనలు ఆమోదం తెలిపాయి. ఈ నెల 3న చైనాలో ని హెూంగ్జోలో ఐరాస ప్రధానకార్యదర్శి బాన్ కీ మూన్‌కు అందించారు.
- మానవసహిత శాశ్వత అంతరిక్ష కేంద్రం నిర్మాణం దిశగా చైనా ముందడుగువేసింది. తిమాంగాంగ్-2ను రోదసిలోకి ప్రవేశపెట్టింది.
- లావోస్ రాజధాని వియంటియాన్‌లో 2016సెప్టెంబర్ 8న 14వ ఆసియాన్,తూర్పు ఆసియా సదస్సు జరిగింది.
- పొడవైన గడ్డం గల మహిళగా హర్నామ్ కౌర్ గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కింది. బ్రిటన్‌కు చెందిన పంజాబీ మహిళ ఆరుఅంగుళాల గడ్డంతో 24ఏళ్ల 282రోజుల వయసుతో రికార్డు నెలకొల్పింది.
- భారత సంతతికి చెందిన అమెరికా న్యాయవాది దయానా గజరాతీ(47) అమెరికా ఫెడరల్ జడ్జిగా నియమితులయ్యారు.

### జాతీయం

- దేశ వ్యాప్తంగా ఉన్న హైకోర్టుల్లో ఈ వారాంతంలోగా సుమారు 25మందిజడ్జిలను నియమించే అవకాశం ఉంది.
- ఢిల్లీలోన ఏపీ భవన్ విభజనకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.రాష్ట్ర విభజన చట&ంలోని సెక్షన్ 48(1) ప్రకారం జనాభా ప్రాతిపదికన ఏపీ,తెలంగాణ రాష్ట్రాలు 52:48నిష్పత్తిలో ఆస్తును పంచుకోవాలని కేంద్రం సూచించింది.



- 21వ శతాబ్దంలో అందరికీ విద్యనినాదంతో ఏటా సెప్టెంబర్ 8న నిర్వహిస్తున్న ప్రపంచ అక్షరాస్యతా దినానకి బుధవారంతో 50ఏళ్లు పూర్తవుతాయి.
- జీఎస్టీ బిల్లు అమలుకు సంబంధించి మరో ముందడుగుపడింది. ఆగస్టులో ఆమోదంపొందిన జీఎసీట బిల్లుకు రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఆమోదముద్రపడింది.
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 6న కర్నాటక ప్రభుత్వం తమిళనాడుకు కావేరి నీటిని విడుదల చేసింది.
- దేశంలో తొలి ద్వీప ప్రాంత జిల్లాఓ అసోంలోని మజులీ ఏర్పడింది. బ్రహ్మపుత్రనది మధ్యలో ఉన్న మజులీ ప్రాంతం ప్రపంచంలోనే అతి పెద్ద నదీ ద్వీపం. దీని విస్తీర్ణం 1250 చకి.మీ మజులీ అసోంలో 35వజిల్లా.
- జమ్ము కాశ్మీర్‌లోని కూరీ ఆర్మీ క్యాంప్‌పై ఉగ్రవాదుల దాడితో 20మంది భారత సైనికులు మరణించారు.

### ఒప్పందాలు

- భారత ప్రధాని మోడీ, వియత్నాం పర్యటనలో సెప్టెంబర్3న ఆ దేశ ప్రధాని గుయేన్‌పుక్‌తో సమావేశమయ్యారు. 12 ఒప్పందాలపై సంతకాలు చేశారు.రక్షణరంగాన్నిమెరుగుపరచుకునేందుకు వియత్నాంకు భారత్ రూ.3400కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.
- వాషింగ్టన్‌లో ఆగస్టు 30న భారత్-అమెరికాల మధ్య రక్షణ వ్యూహారచన ఒప్పందం కుదిరింది.
- చైనా నుంచి 8 జలాంతర్గాములు కొనుగోలు చేసేందుకు పాకిస్తాన్ ఒప్పందం కుదుర్చుకుంది.

### నియామకం

- అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలిగా రిలయెన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ ఎన్నికయ్యారు.
- సామాజిక సామరస్యం, శాంతి వ్యాప్తికి కృషి చేసినందుకు గాయని శుభ ముద్గల్‌కు 23వ రాజీవ్ జాతీయ సధ్భావన పురస్కారాన్ని ఆగస్టు 5న ప్రకటించారు.
- భారత సముద్రతీర రక్షణ దళం అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా తెలుగు వ్యక్తి వీఎస్ఆర్ మూర్తి ఆగస్టు 18న బాధ్యతలు స్వీకరించారు.
- మణిపూర్ గవర్నర్‌గా కేంద్రమాజీ మంత్రి నజ్మా హెప్తుల్లా పంజాబ్ గవర్నర్‌గా రాజ్యసభ మాజీ సభ్యుడు వీపీ సింగ్ బద్నోర్, అసోం గవర్నర్‌గా ది హితవాద దినపత్రిక ఎండీ బన్వారీలాల్ పురోహిత్‌ను నియమించారు. ఢిల్లీ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే,ప్రొఫెసర్ జగదీష్ ముఖి అండమాన్ నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎంపికయ్యారు.

### క్రీడలు

- 2012 లండన్‌ఒలింపిక్స్‌లో కాంస్యపతకం సాధించిన భారతరెజ్లర్ యోగేశ్వర్‌దత్‌కు కాంస్యం బదులు రజతం దక్కింది.
- మెర్సిడెస్ జట్టు డ్రైవర్ రోస్‌బర్గ్ ఫార్ములావన్ ఇటలీ గ్రాండ్ ప్రి టైటిల్‌గెలుచుకున్నారు.
- 159దేశాలకు చెందిన 4,342మంది అథ్లెట్లు పొల్గొన్న బ్రెజిల్ చారిత్రక మైదానం మరకానాలో పారాలింపిక్ గేమ్స్ గురువారం ప్రారంభమయ్యాయి.
- రియో పారాలింపిక్స్‌లో భారత్‌కు రెండు పతకాలు దక్కాయి.పురుషుల హైజంప్ టీ-42 విభాగంలో మరియప్పన్ తంగవేలు 1.89మీటర్లు జంప్ చేసి స్వర్ణపతకం, వరుణ్‌సింగ్ భాటి 1.86 మీటర్లు జంప్ చేసి కాంస్య పతకం సాధించారు.
- మహిళ షాట్‌పుట్(ఎఫ్-53)లో ఈ నెల 12న భారత క్రీడాకారిణి దీపా మాలిక్ రజతపతకం సాధించారు. పారాలింపిక్స్‌లో భారత్‌కు పతకం అందించిన తొలి క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది.
- భారత్‌కు చెందిన పంకజ్ అద్వానీ ప్రతిష్టాత్మక 6 రెడ్ స్నూకర్ రష్టుపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్నారు.
- 90వ ఆల్ ఇంఇయా ఎంసీసీ-మురుప్ప గోల్డ్ కప్ హాకీ టోర్నమెంట్ టైటిల్‌ను ఇండియన్ రైల్వేస్ గెలుచుకుంది.
- రియోలోని మరకానాలో పారా ఒలింపిక్స్ ప్రారంభమయ్యాయి.
- రియో ఒలింపిక్స్‌లో కాంస్యంతో మెరిసిన రెజ్లర్ సాక్షి మాలిక్ ప్రపంచర్యాంకింగ్స్‌లో టాప్-5లోకి దూసుకెళ్లారు.
- ఆనసియా కప్ ఆర్చరీలో తెలుగమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ సత్తాచాటింది.

### సైన్స్

- స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన జలాంతర్గామి విధ్వంసక నౌకా ప్రయోగ హెవీ వెయిట్ టార్పెడో 'వరుణాస్త్ర' ను రక్షణశాఖ మంత్రి మనోహర్ పారికర్ 2016 జూన్ 29న రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి భారత నావికాదళంలోకి ప్రవేశపెట్టారు.
- సుమారు 1.25 టన్ను బరువుండే 'వరుణాస్త్ర'కు తంటకు 40 నాటికల్ మైళ్ల వేగంతో, 250 కిలోల పేలుడు పదార్థాలు మోసుకువెళ్లే సామర్థ్యం ఉంది.
- భారత్,రష్యాలు సంయుక్తంగా తమిళనాడులోని కూడంకుళంలో నిర్మించిన ప్రతిష్టాత్మక కూడంకుళం అణువిద్యుత్ కేంద్రంలోని మోదటి యూనిట్‌ను ప్రధాని నరేంద్రమోడీ,రష్యాఅధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్,తమిళనాడు సిఎం జయలలిత సంయుక్తంగా ఆగస్టు 10న జాతికి అంకితం చేసారు.
- ఇస్రో స్క్రామ్‌జెట్ రాకెట్ ఇంజిన్ సామర్థ్యాన్ని ఆగస్టు 28న శ్రీహరికోట నుంచి విజయవంతంగా పరీక్షించింది.
- భారతదేశం ప్రపంచంలోనే తొలిసారిగా లెప్రసీని నిరోధించే వ్యాక్సిన్ తయారుచేసింది.
- ఇస్రో ఈ నెల 8న నెల్లూరు జిల్లా శ్రీహరికోట నుంచి చేపట్టిన ఇన్‌శాట్-3డీ ఆర్ ఉపగ్రహ ప్రయోగం విజయవంమైంది.వాతావరణ అధ్యయనానికి ఉపయోగించిన ఈ ఉపగ్రహం జిఎస్ఎల్వీ-ఎఫ్ 05 విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది
- ఉత్తరకొరియా అణు పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్టు ఆ దేశ ప్రభుత్వం సెప్టెంబర్ 8న వెల్లడించింది.

### అవార్డులు

- హైదరాబాద్‌కు చెందిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్(సిజిఆర్)కు ఫ్లోరోసిస్ విమోచన సమితి వ్యవస్థాపకులు డాక్టర్ రాయితి గోవర్ధన్ రెడ్డికి 2016 జస్టిస్ కుల్దీప్‌సింగ్‌జాతీయపురస్కారం లభించింది.
- సుప్రసిద్ధ కవయిత్రి,నవలాకారిణి పద్మా సచ్‌దేవ్‌కు 2015 ప్రతిష్టాత్మక సరస్వతీ సమ్మాన్ అవార్డు లభించింది.
- కవి,గాయకుడు గోరటి వెంకన్న 2016కుగాను ప్రజాకవి కాళోజీ నారాయణరావు పురస్కారానికి ఎంపికయ్యారు.
- ప్రముఖ నవలారచయిత, బాలసాహితీవేత్త, కవయిత్రి నివేదిత్ సేన్‌కు యువకళావా ఎమిని గోపీచంద్ జాతీయ సాహిత్య పురస్కారం దక్కింది.

### రాష్ట్రీయం

- పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అన్ని కేటగిరీల్లో కలిపి 4009 పోస్టులు భర్తీ చేయనున్నటఖ్లు ఏపీపీఎస్సీ చైర్మన్ ఆచార్య పి ఉదయభాస్కర్ వెల్లఇంచారు. అన్ని పోస్టుకు వయోపరిమితి 40సంవత్సరాలని తెలిపారు.
- పన్నెండురోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన కృష్ణాపుష్కరాలు ఆగస్టు 23నముగిశాయి.
- గోదావరిపై మేడిగడ్డ,ప్రాణహితపై తుమ్మిడిహెట్టి పెన్‌గంగపై చనాఖ-కొరాట బ్యారేజ్‌ల నిర్మాణానికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై తెలంగాణ సీఎం కేసీఆర్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లు ఆగస్టు 23న ముంబైలో సంతకాలు చేశారు.
- ప్రతిపాదిత 17కొత్త జిల్లాలతోపాటు మొత్తం 27జిల్లాలలో కూడిన తెలంగాణ పటాన్ని రెవెన్యూ శాఖ ఆగస్టు 26న అందుబాటులోకి తెచ్చింది.
- బయోమాస్ ఆధారిత ఆయిల్స్ నుంచి నాణ్యమైన డీజిల్‌ను తయారుచేసే నూతన పరిజ్ఞానాన్ని కనుగొన్నందుకు తెలుగువ్యక్తి బలివాడ రవికి జాతీయస్థాయి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.రవి సొంతూరు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా సోంపేట.
- ఈ నెల 14నుంచి 3రోజులపాటు విశాఖలో బ్రిక్స్ దేశాల సదస్సు జరగనుంది.

### ఆరోగ్యం

- అనైతిక అద్దె గర్భాలను (సరగసీని) కట్టడిచేసే ముసాయిదా బిల్లు 'సరగసీ (రెగ్యులేషన్) బిల్లు-2016కు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది.
- రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించేందకు ఇన్సులిన్‌ను ఇంజెక్షన్ రూపంలో మధుమేహులు తీసుకుంటారు. వీరికి ఉపశమనం కలిగించి ఇంసెక్షన్‌లకు చెక్ పెట్టేందుకు ఇన్సులిన్‌మాత్రలు అందుబాటులో ఉన్నాయి.
- స్మార్ట్‌ఫోన్ ద్వారానే గుండెపోటును గుర్తించే వినూత్న మొబైల్ యాప్‌ను ఫిన్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టర్కూ శాస్త్రవేత్తలు రూపొందించారు
- చిన్న పిల్లలకు సిటీస్కాన్ పరీక్షలు రాయవద్దని వైద్యులకు ప్రముఖరేడియాలజిస్ట్ కాకర్ల సుబ్బారావు సూచించారు.
- జీర్ణాశయ కేన్సర్‌ను ఇకపై మూత్రపరీక్ష ద్వారా ముందుగానే గుర్తించవచ్చునని షాంఘై రీసెర్చి పరిశోదకులు వెల్లడింఆచరు.
- మెలనోమా (చర్మకేన్సర్) కణాలను సమూలంగా నాశనంచేసే కొత్త ఔషధాన్ని అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ వర్జీనియా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. పివోనెడిస్టాట్ అనే ఈ మందుతో మెదడు,రొమ్ము,కాలేయ కేన్సర్‌లకు కూడా చికిత్స చేయవచ్చని భావిస్తున్నారు.
- ప్రయోగశాలలో అతిచిన్న 3డీ ఊపిరితిత్తులను భారత సంతతి శాస్త్రవేత్తలతో కూడిన బృందం ఉత్పత్తి చేసింది.
- తరచూ స్కానింగ్ పరీఓలు చేయించుకోవడం తగదని కేన్సర్‌ముప్పుపొంచి ఉందని కేర్ ఆస్పత్రి డాక్టర్ సోమరాజు వెల్లడించారు.

### ఆర్థిక రంగం

- ప్రభుత్వరంగ ఓఎన్‌జిసి లాభం జూన్ త్రైమాసికంలో 21శాతం క్షీణించింది. బీహెచ్‌ఈఎల్ పనితీరులో యూ టర్న్ తీసుకుంది. జైన్ త్రైమాసికంలో ఆశాజనక ఫలితాలను ప్రకటించింది.కంపెనీ లాభం రూ.77.77కోట్లు ప్రకటించింది.
- భారతీయ రిజర్వ్ బ్యాంక్ 24వ గవర్నర్‌గా కొత్త సారధి ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు.
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు ఖేల్ ప్రోత్సాహన్ 2016పురస్కారం లభించింది.
- ఎస్‌బీఐ,ఐసీఐసీఐ బ్యాంకులను ఆర్‌బీఐ ఆగస్టు 26న వైఫల్యం చెందకూడని అతి పెద్ద బ్యాంకులుగా ప్రకటించింది.
- ఆర్‌బీఐ ఆగస్టు 29న వార్షిక నివేదికను విడుదల చేసింది.
- వస్తు సేవల పన్ను రాజ్యాంగ సవరణ (122) బిల్లుక రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదం తెలిపారు.ఈ చట్టం 2017, ఏప్రిల్ 1నుంచి అమల్లోకి రానుంది.
- ఆగస్టులో ఎగుమతులు 0.3శాతం క్షీణించి 2151కోట్ల డాలర్లకు దిగజారాయి., బంగారం దిగుమతులు 77.54శాతం తగ్గి రూ.7.43లక్షలకోట్లకు చేరాయి.

### సాంకేతికత

- భూమినిపోలిన ఆవాసయోగ్య పరిస్థితులున్న 20 గ్రహాలను శాస్త్రవేత్తల గుర్తించారు. సౌర కుటుంబానికి వెలుపల అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)కు చెందిన కెప్లర్ వ్యోమనౌక కనుగొన్న దాదాపు 4వేల గ్రహాల్లో ఇవి ఉన్నాయి.
- తొలిసారిగా చంద్రుడిపైకి ప్రైవేటు వ్యోమనౌకను పంపుత్ను సంస్థ మూన్ ఎక్స్‌ప్రెస్ వెనుక ఓ భారతీయ అమెరికన్ కృషి దాగుంది. 2017లో ఈ చరిత్రాత్మక ప్రయోగం చేపట్టేందుకు అమెరికా ప్రభుత్వం పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే.
- తమిళనాడులోని కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం మొదటిదశను 2016 ఆగస్టు 10న భారత ప్రధాని మోడీ,రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ జాతికి అంకితం చేసారు.
- ప్రపంచంలోని తొలి క్వాంటమ్ ఉపగ్రహాన్ని చైనా 2016 ఆగస్టు 16న విజయవంతంగా ప్రయోగించింది. దీని ద్వారా అంతరిక్షంనుంచి భూమికి కాంతివేగం కన్నా వేగవంతమైన హ్యాకింగ్‌కు ఆస్కారంలేని కమ్యూనికేషన్లను సాగించడానికి వీలుకలుగుతుంది.
- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరోసారి సత్తాచాటింది. క్రయోజనిక్‌పరిజ్ఞానంలో తయారుచేసిన జియోసింక్రనస్ లాంచ్ వెహికల్ (జీఎస్ఎల్‌వీ-ఎఫ్05) రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది.
- శత్రువుల డాడార్‌లకు చిక్కకుండా తిరిగే స్టెల్త్ యుద్ధ విమానాల ఆచూకీ కనుగొనే తొలిక్వాంటమ్ రాడార్‌ను చైనా విజయవంతంగా పరీక్షించింది. 100కిమీ దూరంలో విహరిస్తున్న విమానాలను ఇది గుర్తించగలదు.
- ఇస్రో మరోసారి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన క్రయోజనిక్ ఇంజన్‌తో వరుసగా మూడో విజయం సాధించింది. దేశవాతావరణ సమగ్రసమాచారాన్ని తెలిపే 2,211కిలో ఇన్‌శాట్ 3డిఆర్‌ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

# మందడంలో సినిమా సందడి



క్లాప్ కొడుతున్న రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

**రాజధాని ప్రతినిధి - మందడం :** నూతన రాజధానిలో చలనచిత్రరంగం అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శ్రీసాయిఊహా క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న 'ఖయ్యూంభాయ్' చిత్రం ముహూర్తపు షాట్‌కు రాష్ట్ర మంత్రి పత్తిపాటి పుల్లారావు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్ కాంతిలాల్‌దండే మందడం శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పుల్లారావు మాట్లాడుతూ ఈ చిత్రం విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నటుడు, నిర్మాత కట్టా రాంబాబు, జడ్పీటీసీ సభ్యుడు బెజవాడ నరేంద్రబాబు,తహశీల్దార్ అన్నే సుధీర్‌బాబు,ఎంకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముప్పవరపు కృష్ణారావు, గ్రామస్థులు, నటీనటులు పాల్గొన్నారు. అనంతరం శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానుంచి ప్రముఖ హీరో నందమూరి తారక రత్న, అభిమానులు గణపతి విగ్రహాన్ని ఊరేగింపు జరిపి నిమజ్జనం చేశారు. అంగరంగ వైభవంగా నిర్వహించిన ఉత్సవంలో నిర్వాహకులు ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంలో లడ్డూ రూ.5.00,16 పలికింది దీన్ని గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం దక్కించుకొన్నారు.

# ప్రత్యేక ప్యాకేజీ సంతోషదాయకం..

## కేంద్ర మంత్రి సుజనా చౌదరి



మాట్లాడుతున్న సుజనా చౌదరి

**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటన పట్ల ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని కేంద్ర శాస్త్ర సాంకేతిక సహాయ మంత్రి సుజనా చౌదరి సోమవారం బందరు రోడ్డులోని ఒక హెూటల్ లో పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి ప్యాకేజ్ ఇవ్వటం పట్ల ప్రజలు అర్ధం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు అందరూ కూడా దీనిపట్ల సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అబివృద్ధి దిశగా పయనిస్తుందని చెప్పారు. ప్రత్యేక రైల్వే జోన్, డీలిమిటేషన్ ఇష్యూస్ తప్ప దాదాపు రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించే దిశగా నిధులు కేటాయింపులు చేసిందన్నారు. గతంలో నిధులకు సంబంధించి ప్రణాళికా సంఘం అమలులో ఉండేదని, దాని స్థానంలో ఇప్పుడు నీతి ఆయోగ్ వచ్చిందని చెప్పారు. అయినా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హెూదా కన్నా ఎక్కువగానే ప్యాకేజ్ ద్వారా ఎక్కువగా రాష్ట్రానికి నిధులు వస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే అనేక కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక సంస్థలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు.

రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించని కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భారతదేశంలో 65 శాతం మంది యువత ఉన్నారని, వీరు దేశ భవిష్యత్తుపైదిశా నిర్ధేశం చేసి ప్రపంచంలోనే దేశాన్ని అగ్రస్థానంలో నిలిపే శక్తి వారిక ఉందని అన్నారు. పరిశ్రమల స్థాపనలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఉచితంగా ఇచ్చే వసతులు మీద రారని, పోటీతత్వంతో కూడిన మార్కెట్ ను కూడా అంచానా వేసి పరిశ్రమలు రాష్ట్రంలో రావటానికి ఆసక్తి చూపిస్తారని చెప్పారు. రాష్ట్రంలో అసాంఘిక పద్ధతులలో విభజన జరిగందని దానిపట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటం కూడా జరిగిందన్నారు. రాష్ట్రానికి నూరు శాతం నిధులు కేటాయించటంలో కేంద్రం మంచి ధృక్పదం కలిగి ఉందని, అదేవిధంగా పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం కేటాయించాల్సిన 100 శాతం నిధులు అందించటం దేశంలోనే మొదటిదని చెప్పారు.

**జమ్మూ కాశ్మీర్ మృతులకు మంత్రి సంతాపం**

ఆదివారం జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడులో అశువులు బాసిన 20 మంది సైనికుల మృతి పట్ల కేంద్ర మంత్రి సుజనా చౌదరి వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఈ దాడి అత్యంత హేయమైన చర్యగా మంత్రి అభివర్ణిస్తూ దేశ భద్రతపై ప్రభావం చూపే విధంగా ప్రజలను భయాందోళనకు గురిచేసేందుకు ప్రయత్నించే ఏ ఒక్కరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. అందుకు అనుగుణంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## అకోబర్ 2లోగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి



ఎంపీడీవో జె.మోహనరావు

**రాజధాని ప్రతినిధి (తుళ్ళూరు) :** వచ్చే నెల 2లోగా వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో జె. మోహనరావు పంచాయతీ అధికారులకు ఆదేశాలిచ్చారు. మండలంలోని అనంతవరంలో ఆయన పర్యటించి నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 50 నుంచి 100 మరుగుదొడ్ల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి గ్రామానికీ కొత్తగా కూడా మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. 4-12 సైజులో నిర్మాణాలకు రూ.15 వేలు , 4-6 సైజు నిర్మాణాలకు రూ.12 వేలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు. అక్టోబర్ 2 లోగా నిర్మాణాలు పూర్తి చేసిన వారికి వెంటనే బిల్లులు ఇస్తామని ఎంపీడీవో చెప్పారు.ప్రజాసాధికార సర్వే గురించి వివరిస్తు మండల పరిధిలో 15 వేల 500 కుటుంబాలు వుండగా ఇప్పటికి 14 వేల 500 కుటుంబాల సర్వే పూర్తయిందన్నారు. మరో 1000 కుటుంబాల సర్వే చేయవలసి వుందన్నారు. ఇప్పటి వరకు చేసిన సర్వేలో పేర్లు నమోదుకాని వారు. తమ వివరాలను రీసర్వే చెసేటప్పుడు తెలియజేసుకోవచ్చన్నారు.

## యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బీవీఆర్



**రాజధాని ప్రతినిధి-తుళ్ళూరు:** బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆ పార్టీ తుళ్ళూరు మండల యువ నాయకుడు బిళ్లా వెంకటేశ్వరరావు (బీవీఆర్) ఎంపికయ్యారు. యువమోర్చా జిల్లా ఆధ్యక్షుడు నల్లమామిళ్ల అశోక్, జిల్లా అధ్యక్షుడు నల్లబోతు వెంకట్రావ్ చేతులమీదుగా గుంటూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో వెంకటేశ్వరరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బిళ్లా వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. తాను పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తుగా ఈ పదవి వరించిందని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పదవి రావడానికి సహకరించిన పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జమ్ముల శ్యాంకిషోర్, బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు సత్యన్నారాయణకు బీవీఆర్ కృతజ్ఞతలు చెప్పారు.

# గుంతల మయంగా రహదారి



కొయ్యలగూడెం చెక్‌పోస్టుకుదలిలో
జీలుగుపల్లి -కొవ్వురు జాతీయ రహదారిపై ఏర్పడిన పెద్ద నీటి గుంత

**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం ,అన్నంరెడ్డిసుబ్బారావు) :** ప్రయాణీకులకు ప్రయాణ భద్రతకల్పించ వలసిన రహదారులు ఆర్. అండ్.బి జాతీయ రహదారుల నిర్లక్ష్యం కారణంగా చిధ్రమై గోతులు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా దాపరించాయని ప్రజలు విమర్శిస్తున్నారు. కొయ్యలగూడెం నల్లజర్లరోడ్డు, చెక్‌పోస్ట్ కూడలి ప్రాంతాలలో జీలుగుపల్లి-కొవ్వురు జాతీయరహదారిపై నెలరోజుల క్రితం చిన్న గుంత ఏర్పడింది. అధికారులు దానిని అప్పుడు పట్టించుకోక పోవటంతో ఆ గుంతలు పెరిగి రోడ్డు ఈ చివరినుంచి అటుచివరివరకు జలాశయంగా విస్తరించింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ గుంత నీటితోనిండి ప్రయాణికులకు భయంకలిగిస్తోంది. నిత్యం 4వేలనుంచి 5వేల వరకు భారీ వాహనాలు తిరిగే ఈరహదారిపై ఏర్పడిన ఈ గుంతను గత నెలరోజులుగా పూడ్చకపోవటంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్రవాహనదారులు పడిపోతున్నారు. నెలలక్రితం ఇక్కడ రెండుమూడు గుంతలు ఏర్పడితే అప్పుడు అధికారులు పూడ్పించారు. ఆ తరువాత అధికారులు పట్టించు కోవటం లేదని విమర్శలు వినవిస్తున్నారు. స్థానిక బస్‌స్టేషన్ ప్రాంతంలో అంగన్‌వాడీకేంద్రల ఎదురుగా ఈ రహదారిఛిధ్రమై పది-పదిహేను గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నాయి. దాదాపు ఈ రహదారిని ఆర్.అండ్.బి. జాతీయరహదారుల అధికారులకు అప్పగించింది. ఇప్పుడు ఈ గుంతలను ఎవరుపుడ్చాలో, ఏ అధికారులు పూడుస్తారో తెలియకుండా ఉంది . ఆర్.అండ్.బి.రహదారిగా ఉన్నప్పుడు రెండేళ్లనాడు ఈ రహదారిని అభివృద్ధి చేసారు. ఇప్పుడు ఆర్.అండ్.బి.అధికారులు అప్పటి కాంట్రాక్టర్‌లతో ఈ గుంతలు పుడ్పించవలసి ఉంటుందని అంటున్నారు. ఎవరు పట్టించు కుంటారో మరి.. త్వరగా గోతులు పూడిస్తే ప్రమాదాలు తపుతాయి.

# 29న మండల పరిషత్ ఉపాధ్యక్షుని ఎన్నిక

**కొయ్యలగూడెం, అన్నంరెడ్డిసుబ్బారావు,రాజధానిప్రతినిధి :** గడచిన రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న కొయ్యలగూడెం మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి ఈ నెల 29 వ తేదిన ఎన్నిక నిర్వహించటానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్‌కు 23న జారీ చేసి, ఎన్నికల షెడ్యూలును ప్రకటించింది. ఎన్నికల షెడ్యూలు ప్రకారం ఈ నెల 29 వతేదిన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సభ్యులుగా ఉన్న ఎం.పి.టి.సి. సభ్యుల సమావేశం నిర్వహించి నిబంధన ప్రకారం ఉపాధ్యక్ష ఎన్నికను నిర్వహించటం జరుగుతుందని ఎం.పి.డి.ఓ. ఎం.రాజు తెలిపారు. ఉపాధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్‌ను షెడ్యూలును, ఎన్నిక నిర్వహణకు 29 న మండల పరిషత్ ఎం.పి.టి.సి. సభ్యుల సమావేశం నిర్వహణకు సంబంధించి మండలంలోని యం.పి.టి.సి. సభ్యులందరికి లిఖిత పూర్వక సమాచారం పంపిస్తూ, ఎం.పి.డి.ఓ. చెప్పారు. 2014 జులైలో మండల పరిషత్‌కు ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పొంగుటూరు ఎం.పి.టి.సి. సభ్యుడు పసుపులేటి రామచంద్రరావు అదే ఏడాది (2014) నవంబరులో చనిపోయారు. అప్పటి నుంచి ఆ ఎం.పి.టి.సి. స్థానానికి గాని, ఉపాధ్యక్ష పదవికి గాని ఉప ఎన్నికల జరగలేదు. ఇప్పుడు ఉపాధ్యక్ష పదవికి మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తున్నారు.2014 జులైలో ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఈ మండలానికి చెందిన అధికార పార్టీ పెద్దలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం మొదటి రెండున్నరసంవత్సరాలు బయ్యనగూడెం ఎం.పి.టి.సి. సభ్యుడు పారేపల్లి శ్రీనివాస్ రాములు మండల పరిషత్ ఉపాధ్యక్షుడుగా పదవిని నిర్వహించాలని నిర్ణయం జరిగింది. ఈ నెల 29న. జరిపే ఉప ఎన్నికలో నాటి ఒప్పందం ప్రకారం పారేపల్లి శ్రీనివాసరావునే ఉపాధ్యక్ష అభ్యర్థిగా తెలుగు దేశం పార్టీ నాయకత్వం, ఈ ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు ఎంపిక చేస్తారనే అంటున్నారు. అయితే ఉపాధ్యక్ష పదవిని పారేపల్లి శ్రీనివాసరావు కాకుండా మిగిలిన పార్టీ ఎం.పి.టి.సి.లలో వేరొకరికి ఇవ్వాలని కొందరు ఎం.పి.టి.సి. సభ్యులు కోరుతున్నారు. ఎం.పి.పి.గా ఎస్.సి. సామాజిక వర్గంవారు, ఎ.ఎం.సి. చైర్మన్‌గా కాపు సామాజిక వర్గంవారు ఉన్నందున ఉపాధ్యక్ష పదవిని బి.సి.లకు ఇవ్వాలనే వాదన బలంగా వినిపిస్తోంది. బయ్యన్‌గూడెంలో ఎ.ఎం.సి.చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నారు.గనుక ఉపాధ్యక్ష పదవిని కూడ బయ్యన గూడెం చెందిన ఎం.పి.టి.సి.శ్రీనివాసరావుకు కాకుండా మండలంలోని మరో ప్రాంతానికి చెందిన ఎం.పి.టి.సి. సభ్యునికి ఇవ్వాలన్న అభిప్రాయం కొదరు ఎం.పి.టి.సి.లలో వ్యక్తమవుతుంది. ఈ విషయమై పోలవరం ఎమ్మెల్యే శ్రీనివాసరావు పార్టీ మండల అధ్యక్షుడు ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావులను కలిసి వారికి వివరించాలని కొందరు ఎం.పి.టి.సి. సభ్యులు చర్చించుకొంటున్నారు.

# స్ఫూర్తి ప్రదాతలకు జే జేలు...

**చేతులుండి ఏం ప్రయోజనం...**

**చెయ్యవద్దన్న పని చేస్తాడు ... కాళు ్లన్నాయ్ కాని వద్దన్న చోటికి వెళతారు. కాళ్లు, చేతులు సవ్యంగా ఉన్న చాలా మంది విషయంలో జరుగుతుంది ఇదే...అయితే కాళ్లు, చేతులు లేదంటే మరికొన్ని అవయవాలు లోపంతో పుట్టినా, లేదంటే ఏదైనా ప్రమాదంలో వాటిని కోల్పోయినా మొక్కవోని పట్టుదలతో లక్ష్యాన్ని నిర్ధేశించుకొని, లక్ష్యసాధనలో అలుపెరుగకుండా కృషిచేసి, తన వారికి పేరు తెచ్చి, దేశ జాతీయపతాకాన్ని ప్రపంచదేశాల ముందు సగౌరవంగా ప్రదర్శించే ప్రతిభ ఉన్నవారు ఎప్పటికీ అవయవలోపం ఉన్నవారు కాదు. వారే స్ఫూర్తి ప్రదాతలు... పారాఒలంపిక్స్ విజేతల గురించి ఈ వారం**



భారతదేశం పారాఒలంపిక్స్ క్రీడాకారులపై కంటే చాలా ఎక్కువ ఒలంపిక్స్ క్రీడాకారులపై ఖర్చు పెట్టింది. అయితే అనుకున్న ఫలితాలు మాత్రం సాధించలేకపోయింది. మరియప్పన్ తంగవేలు, దేవేంద్ర జజారియాలు బంగారు పతకాలు సాధించి దేశాన్ని అబ్బురపరిచారు. తంగవేలు 1.89 మీటర్ల హైజంప్ చేసి పసిడిపతకాన్ని సాధించగా, దేవేంద్ర జావలిన్ త్రోలో తన ప్రతిభ చాటి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. దీపా మాలిక్ షార్టుపుట్‌లో వెండి పతకం సాధించి అందరి మనస్సుల్లో స్థానాన్ని సంపాదించగా, వరుణ్‌సింగ్ కాంస్యపతకాన్ని సాధించాడు. మొత్తానికి భారత్‌లో ఒలంపిక్ పతకాలకంటే పారా ఒలంపిక్ పతకాలే ఎక్కువ సాధించి విశ్వక్రీడల్లో భారత్ సత్తా చూపిన తంగవేలు, దేవేంద్ర, దీప, వరుణ్‌సింగ్‌లకు ఒలంపిక్ విజేతలంత పేరుప్రఖ్యాతలు, అవార్డులు, ఆహ్వానాలు, అభినందనలు రాకపోవడం విచారకర... అన్ని అవయవాలు ఉండీ ఏమీ చేయలేని కోట్లాదిమంది భారతీయులకంటే వీరు సర్వోన్నతులే...

తమిళనాడులోని సేలం జిల్లా వాడకంపట్టి గ్రామానికి చెందిన తంగవేలు కుటుంబాన్ని తండ్రి పదేళ్ల క్రిందటే వదిలిపెట్టాడు. ఒక కాలు మోకాలి పై వరకు పనిచేయదు. తల్లి రోజువారీ సంపాదన కేవలం రూ. 150 నుంచి 200 మాత్రమే.. అంగవైకల్యమే కాదు, ఆర్థిక పరిస్థితి కూడా అతన్ని బాధపెట్టింది. అయినా అతనెప్పుడూ అధైర్యపడలేదు. పాఠశాల, కళాశాలల్లో జరిగే క్రీడాసంబరాల్లో పాల్గొన్నాడు. ఈ ఏడాది బిజినెస్ అడ్మిన్‌స్ట్రేషన్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. మా అన్నకు మంచి ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. మేమంతా సంతోషంగా ఉంటామని తంగవేలు చిన్న తమ్ముడు ఆనందంగా చెబుతున్నాడు. 21ఏళ్ల తంగవేలుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) బెంగుళూరు శిక్షణ నిచ్చింది. అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్న అతడు తన ప్రతిభకు ఎదురులేదని నిరూపించాడు.

### దేవేంద్ర జజారియా

మనోస్థైర్యం ఉంటే ప్రపంచంలో ఓటమి ఉండదని చాటి చెప్పె దేవేంద్ర జజారియా 2004లోనే పారాఒలంపిక్స్‌లో పతకం సాధించాడు. రియో ఒలంపిక్స్‌లో 62.15 మీటర్ల రికార్డును ఈ ఏదాది రియోలో బద్దలుకొట్టి 63.97 మీటర్లలో రికార్డు స్థాపించారు.36 ఏళ్ల దేవేంద్రకు 8 ఏళ్ళ వయస్సులో చెట్టు ఎక్కుతుండగా కరెంటు షాక్‌తో ఎడమచేయిని కోల్పోయాడు. 2004లో అర్జున అవార్డు 2012 లో పద్మశ్రీ దేవేంద్రని భరత ప్రభుత్వం సత్కరించింది. 12 ఏళ్ళ క్రితం ఒలంపిక్‌లో పాల్గొన్న ఆయన మళ్లీ ఇప్పుడు తన సత్తా చాటాడు.

### దీపామాలిక్

పారా ఒలంపిక్స్‌లో పాల్గొన్న మొదటి మహిళ పారా ప్లెజిక్ (నడుము క్రింది భాగం పనిచేయుదు) అయిన దీపామాలిక్ ఇద్దరు పిల్లల తల్లి, ఒక మిలటరీ అధికారి భార్య. వెన్నెముకపై ఏర్పడ్డ కణితి మూలంగా 17 ఏళ్ల క్రితం ఆమె.నడక కోల్పోవలసి వచ్చింది.ఆమె నడుముకు కాళ్లకు మధ్య 31 శస్త్ర చికిత్సలు, 183 కుట్లు ఉన్నాయి. ఆరేళ్ల పాటు చక్రాల కూర్చీకి పరిమితమైన ఆమె క్రీడల్లోకి ప్రవేశించిన తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు.జావాలిన్‌తో, ఈతలో అనేక అంతరాజకీయ పతకాలను సాధించడమే కాకుండా ఎన్నో స్ఫూర్తి దాయక ప్రసంగాలు చేశారు. జావెలిన్ త్రోలో ఆసియా రికార్డును నెలకొల్పారు. పార్టపుట్‌లో , డిస్కస్‌త్రో లో వెండి పతకాలను సాధించారు. రియోపారాపిలంపిక్స్‌లో కాంస్యం సాధించిన ఆమె క్రీడాకారులందరిలో పెద్ద వయస్సు 2012 అర్జున అవార్డు నందుకు ఆమె, రెండుసార్లు లిమ్కా బుక్ లో 2 సార్లు నమోదయ్యారు. యమునానదిని ప్రవాహానికి ఎదురీదారు ప్రత్యేక మోటారు సైకిలుతో 58 కిమీ. ప్రయాణించి ఔరా అనిపించుకున్నారు.

**- వి.ఎస్.డి. ప్రసాద్. కె.**



## ప్రపంచంలోనే దారుణమైన ట్రాఫిక్ జాం

### 15 మంది మృతి

**జకర్తా/ ఇండోనేషియా :** నగరీకరణకు ప్రపంచదేశాలన్నీ అర్రులు చాస్తున్నప్పటికీ నగరజీవితం ఎంత భయంకరంగా ఉంటుందో చెబుతానికి ఒక్క ఉదాహరణ జకర్తా. ఇండోనేషియాలో రెండో పెద్ద నగరమైన జకర్తాలో ప్రపంచంలోనే దారుణమైన ట్రాఫిక్ జాం చోటు చేసుకుంది.. ముస్లిం దేశమైన ఇండోనేషియాలో ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా బ్రెక్సిట్ జంక్షన్‌లో కిలో మీటర్ల కొద్దీ ట్రాఫిక్ స్థంభించింది. మూడు రోజులపాటు కొనసాగిన ఈ ట్రాఫిక్ జాంలో నీరసం, డీహైడ్రేషన్‌లకు గురై 15 మంది మోటార్ సైక్లిస్టులు మృతిచెందారని ఆరోగ్య శాఖ మంత్రి అచమడ్ యురియన్ తెలిపారు. పిల్లలు, గుండెజబ్బులు ఉన్న వారిని బయటకు రావద్దని అక్కడి ప్రభుత్వం హెచ్చరించింది.చనిపోయిన వారిలో ఎక్కువమంది పిల్లలే ఉన్నారు. ఏసీ కారులు ఎక్కువసేపు ఆన్ చేసి ఉండటం వల్ల ఆక్సిజన్ స్థాయి తగ్గి, కార్బన్‌డయాక్సైడ్ పెరిగి కూడా మరణాలు సంభవించాయన్నారు. మరణాల సంఖ్య తగ్గించేందుకు ట్రాఫిక్ జాంలకు గురైన ప్రాంతాల్లో వైద్య సేవలు అందించామని మంత్రి తెలిపారు. పండుగ, సెలవు దినాల్లో వాహనాల తాకిడి తీవ్రంగా ఉంటుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడానికి జీపీఎస్ వ్యవస్థను ఉపయోగించుకుంటామన్నారు.

## సత్వర సహాయక చర్యలకు సీఎం ఆదేశం

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** భారీ వర్షాలతో అతలాకులమైన ప్రాంతాల్లో సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలపై కమాండ్ కంట్రోల్‌రూం నుంచి టెలీ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు సమీక్ష జరిపారు. పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలాశయాలకు భారీగా వరద నీరు దిగువకు విడుదల చేసే సమయంలో లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. హెలీకాప్టర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలన్నారు.

**మంత్రి హరీష్ రావుకు ఉమా ఫోన్**

భారీ వర్షాలు కురవడంతో పులిచింతల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతోంది. దీంతో ప్రకాశం బ్యారేజీకి 3 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి హరీష్‌రావుతో ఫోన్లో మాట్లాడారు. పులిచింతలలోకి వస్తున్న భారీ వరదను నిల్వ చేసుకునే విషయంలో ఇరు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సహకరించుకోవాలని కోరినట్లు తెలిసింది.

**ప్రకాశం బ్యారేజీ 40 గేట్లు ఎత్తివేత**

పులిచింతల ప్రాజెక్టునుంచి మధ్యాహ్నం 3 లక్షల క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజీలోకి విడుదల చేశారు. అయితే ఆ నీరు అర్ధరాత్రి వరకు ప్రకాశం బ్యారేజీకి చేరుకునే అవకాశం ఉందని నీటి పారుదల శాఖ అధికారి తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీవద్ద నీటి మట్టం 12 అడుగులు ఉందన్నారు. ఆ మేరకు నీటి మట్టం ఉండేలా చూస్తూ అదనంగా వచ్చే నీటిని సముద్రంలోకి విడుదల చేస్తామన్నారు.

**నీటమునిగిన బందరు బస్టాండ్**

జిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలో భారీ వర్షాల వల్ల పట్టణంలోని పలులోతట్టు ప్రాంతాలు, ఆర్టీసీ బస్టాండు పూర్తిగా మునిపోయాయి. బస్టాండులో వర్షనీరు అలాగే నిలిచిపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. కేంద్రీయ విద్యాలయం ఆవరణలో వర్షం నీరు నిండిపోవడంతో విద్యార్థులు అవస్థలు ఎదుర్కొన్నారు.

## ప్రపంచ హృదయ దినోత్సవం

**రాజధాని, ప్రతినిధి -విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ కార్డియాలజీ సోసైటీ చాప్టర్, డాక్టర్ రమేష్ ఎడ్యుకేషన్ పౌండేషన్‌లు సంయుక్తంగా సెప్టెంబరు 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ఇందిరాగాంధీ స్టేడియంలో జరపనున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఎన్ చంద్రబాబునాయుడు పాల్గొంటారు. రాష్ట్ర విభజన తర్వాత ఈ ఉత్సవాన్ని మొదటిసారిగా జరుపుతున్నామని ఏపీసీఎస్ఐ అధ్యక్షుడు పి.భాస్కర్ నాయుడు తెలిపారు. 1924లో ప్రారంభమైన కార్డియాలజీ సొసైటీ లాభాపేక్షలేని, ప్రభుత్వేతర సంస్థన్నారు. హృదయ సంబంధ వ్యాధులు గురించి ప్రజల్లో అవగాహనకల్పించి చైతన్య వంతులుగా చేయటమే ఈ సంస్థ ధ్యేయమని, బైపాస్ సర్జరీ చేయుంచుకోవటం వల్ల ప్రముఖ చిత్ర నాయకుడు ఆక్కినేని నాగేశ్వరరావు 30 సంవత్సరాలు ఎక్కువ జీవించి తన 89 వ ఏట చనిపోయారన్నారు. ముందుగానే హృదయ సంబంధ వ్యాధులను తెలుసుకుంటే ప్రమాదాలను అరికట్టి, జీవితకాలం పెంచవచ్చున్నారు. అత్యవసర పరిస్థితిల్లో చేయవలసిన ప్రాథమిక జీవన నైపుణ్యాలను ఈ కార్యక్రమంలో నేర్పుతామని డాక్టర్ రమేష్ తెలిపారు.

## అంగన్‌వాడీలకు రవాణా భత్యం విడుదల

**బిల్లులు పెట్టుకోవాలని కార్యకర్తలకు సూచన**

**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** అంగన్‌వాడీ కేంద్రాలను సరఫరా చేస్తున్న సరకుల రవాణాకు భత్యం చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జనవరి, ఫిబ్రవరి నెలల నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం, పప్పు,నూనె వంటి సరకులను నేరుగా రేషన్ దుకాణాలకు చేపుస్తున్నారు. అక్కడ నుంచి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు కార్యకర్తలు రిక్షా, ఆటో వంటి వాహనాల్లో తీసుకెళుతున్నారు. రవాణా ఛార్జీలను ప్రభుత్వం చెల్లించకపోవటంతో కార్యకర్తలే సొంతంగా డబ్బులు చెల్లిస్తున్నారు. జాప్యం చేసినప్పటికీ ప్రభుత్వం ఎట్టకేలకు సానుకూలంగా నిర్ణయం తీసుకుంది.

## తాజ్ గేట్‌వేలో చైనా రుచులు



**రాజధానిప్రతినిధి,విజయవాడ:** విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులోని హోటల్ తాజ్ గేట్‌వేలో సెప్టెంబరు 23 నుంచి పది రోజుల పాటు వసంతకాల ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు గేట్‌వే హోటల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ మేనేజర్ షాబుల్ హాసన్ చెప్పారు. భోజన ప్రియులకు నోరూరించే వివిధ వంటకాలను ప్రదర్శించారు. హోటల్‌లోని బేలీఫ్ రెస్టారెంట్‌లో ఈ నెల 23 నుంచి 10 రోజుల పాటు చైనా శాఖాహార, మాంసాహార రుచులను నగరవాసులకు ప్రతిరోజూ డిన్నర్‌లో వడ్డిస్తామన్నారు. ఇక్కడ సంక్రాంతి తరహాలో చైనాలో ఆటం మూన్ (వసంతకాలం) పేరిట అన్ని రుచులతో కూడిన ఫెస్టివల్‌ను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. చైనాకు చెందిన అన్ని వెజ్, నాన్‌వెజ్, సలాడ్స్, సూప్స్, మూన్ కేక్స్ వంటి చైనా రుచులు డిన్నర్‌లో అందుబాటులో ఉంచామన్నారు. వీటిలో చైనీస్ పిజ్జా, స్పైసీ కార్న్ కెర్నల్స్, మష్రూమ్ మూమ్స్ ప్రతేకమన్నారు. హొటల్‌లోని చీఫ్ చెఫ్ అర్జున్ యాదవ్ ఆధ్వర్యంలో చైనా వంటకాలు తయారవుతాయని విలేకరుల షాబుల్ మావేశంలో తెలిపారు. కార్యక్రమంలో హోటల్ జనరల్ మేనేజర్ సుమన్ జీ, తివారీలు పాల్గొన్నారు.

హోటల్ ఆశీర్వాద్
క్వాలిటి
పలావు సెంటర్
అడ్రస్: మ్యూజియం ఎదుట,అమరావతి.
ఫోన్ : 7386184747

ప్రొ॥ వి.రాజా
సెల్: 8142211395
9966993089
సాయిదుర్గ భోజన హోటల్
కొత్తూరు మెయిన్ రోడ్,
తుళ్ళూరు.
వివాహాది శుభకార్యాలు మీరు కోరిన రీతిలో ఇంటిని మైమరిచే భోజనం, కాటరింగ్ చేయబడును. కర్రీస్ అమ్మబడును

ఉంగరాల హుస్సేన్ టెంట్ హౌస్
వివాహాది శుభకార్యాలకు
కావలసిన అన్నీ రకముల సామానులు సప్లై చేయబడును క్యాటరింగ్ మాప్రత్యేకత
ప్రొ: ఉంగరాల బడేమియా,
ఖాజ
మా వద్ద షామియాన తీసుకున్నవారికి ఉచితంగా మినరల్ వాటర్ ఇవ్వబడును
చిరునామా: ఎంపిపి స్కూల్, వాటర్ టాంక్ వద్ద, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా.
ఫోన్: 9441275466,8897017411

సెల్: 9989529945
9177069886
9490299981
(08645) 244737
25 సంవత్సరాల అనుభవం కలిగిన
ప్రొ: జొన్నలగడ్డ శివాజి
శివాజి కార్ ట్రావెల్స్
రియల్ ఎస్టేట్ మాప్రత్యేకత
అన్నివేళల A/c నాన్ A/c కార్లు, ఇండికా, క్వాలీస్, స్కార్పియో,ఇన్నోవ,సఫారీలు సప్లయి చేయబడును
అడ్రస్ :లైబ్రరీ సెంటర్, తుళ్ళూరు, గుంటూరు జిల్లా

విలేకర్లు , అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు
కావలెను
నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలోని రాయపూడి నుంచి వెలువడుతున్న 'రాజధాని వార్తలు' తొలి తెలుగు మల్టీకలర్ వారపత్రికకు విలేకర్లు, అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. వివరములకు సంప్రదించగలరు.
రాజధాని వార్తలు
E- mail : info@rajadhanivartalu.com
www.rajadhanivartalu.com
FB: facebook.com/rajadhaniv
cell
94406 62699,
96768 44442

ఎం.బేగ్
ఫోన్ : 8143307812
కల్కి అందరివాడు
విశ్వశాంతి ధర్మ స్థాపకులు,
దైవ సత్యస్వరూపి, లోక రక్షకులు
జగద్గురువులు శ్రీ కల్కి
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హా హా 1 లా ఇలాహ
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
ఎవరూ నరకాని పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ..

పాఠకులకు సదవకాశం
"రాజధాని వార్తలు"
వార్షిక చందా చెల్లించే వారికి
9/5 సెం.మీ ఉచిత ప్రకటన
అర్ధసంవత్సర చందా చెల్లించే
వారికి 5/3 సెం.మీ ఉచిత ప్రకటన
ఫోన్: 9440662699
షరతులు వర్తిస్తాయి

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.